LUGU

Volume Five

# THE Voice of Truth

# సత్యవాణి

# INTERNATIONAL


యిదిగో ఈ మనుష్యుడు
పేజీ - 6

వెలుగు ఎక్కడ?
పేజీ - 15

కృపయేనా?
పేజీ - 56

రెండంచుల సిలువ
పేజీ - 75

లోన కొద్దిపాటి తీపి
పేజీ - 87

పేద విధవరాలి కాసులు
పేజీ - 103





వాయిస్ ఆఫ్ ట్రూత్ (సత్యవాణి) ఇంటర్నేషనల్

పోస్టు బాక్సు నెం. - 80, కాకినాడ, ఆం.ప. - 533 001.

# THE VOICE OF TRUTH INTERNATIONAL

## A WORD ...

"...CHRIST...LOVED THE CHURCH AND GAVE HIMSELF FOR IT, THAT HE MIGHT SANCTIFY AND CLEANSE IT..." (Ephesians 5:25).

People minimize the importance of the church, saying that our focal point should be Christ alone, and what He did.

But in actuality, God's focal point is the church! In the stream of history, His goal was not the death of Christ, but what that death accomplished - the restoration to Himself of the souls of men. This is the definition of the church: *a body of humans restored to God!* In this sense, Christ Himself served the church, and His death was the means to the end God sought.

No, we must not minimize the One who died to make life possible, but neither should we be guilty of minimizing the prize so precious to God that He made the supreme sacrifice in order to obtain it for Himself.

**THE VOICE OF THE TRUTH INTERNATIONAL** is published by churches of Christ, under the non-profit World Evangellsm Foundation.

Sister magazines for which THE VOICE OF TRUTH INTERNATIONAL Serves as a feeder :

**The Bible Teacher,** English, New Delhi, India.
**The Word of Truth,** Telugu, Kakinada, India.
**The Way of Truth,** Tamil, Bangalore, India.
**The Voice of Truth,** Tamil, Erode, India.
**The Bible Truth,** Malayalam, Trivendrum, India.
**The Voice of Truth,** Angami Naga, Nagaland, India.
**The Voice of Truth,** English, Colombo, Srilanka.
**The Voice of Truth,** B. Indonesia, Jakarta, Indonesia.
**The Evangelist,** English, Singapore for Sarwak.
Copies printed in bulk for the Philippines and Russia.

STAFF :

***Editor-In-Chief:*** J.C. Choate
***Managing Editor :*** Byron Nichols
***Layout Editors :*** Betty Burton Choate
Barbara A. Oilver
***Art Consultant :*** Steven B. Choate
***Computer Consultant:*** Bradley S.Choate
***Promotion :*** Colin Mckee, Bobby Tillman, Sudhir Mendiratta

WRITERS:

George Akpabli
W.T. Allison
O.P. Baird
Leon Barnes
Wayne Barrier
Roy Beasley
V.P.Black
Maxie B.Boren
T. Pierce Brown
Ron Bryant
Jack W. Carter
David Chadwell
Frank Chesser
Betty Burton Choate
Jeril Cline
Glenn Colley
Willard Collins
Owen Cosgrove
Sunny David
Hans Dederscheck
David Deffenbaugh
Clarence DeLoach, Jr.
Bobby G. Dockery
Earl Edwards
Demar Elam
Reuben Emperado
Garell L. Forehand
E. Claude Gardner
R. Gnanasundaram
Mark Hall
Gary C. Hampton
W. Douglass Harris
Ray Hawk
Gordon Hogan
Tom Holland
Wayen Jackson
Ancil Jenkins
Jerry Jenkins
Jimmy Jividen
Dayton Keesee
Tom Kelton
Dalton Key
Mack Lyon
Avon Malone
Cecil May, Jr.
Bill FcFarland
Don McWhorter
Jane McWhorter
Holl's Miller
Tim Nichols
Bill Nicks
Fenter Northern
Don L.Norwood
Basil Overton
Frances Parr
Max Patterson
David Pharr
Harvey Porter
G.F. Raines
Eulene Ramsey
John Stacy
Betty Tucker
Ken Tyler
Don W. Walker
Tex Williams
William Woodson

The Voice of Truth International is published by Churches of Christ, under the non-profit World Evangelism Foundation. U.S.A.

వోయిస్ ఆఫ్ ట్రూత్ (సత్యవాణి) ఇంటర్నేషనల్

*Telugu Edition*

***Managing Editor : Joshua Gootam***

P.O. Box-80, Kakinada.
A.P. - 533 001, India.

Reader's requests for articles on particular subjects will be considered. Comments and suggestions regarding the content and appearance of the magazine will be appreciated. Our goal is to strive for excellence.

## విషయసూచిక


**దేవుడు**

ఇదిగో ఈ మనుష్యుడు ---------------- 6
దేవుడు తనను తాను ప్రత్యక్షపరచు కొనెను. ---------------- 8
"పునరుత్థానమును నేనే" -------------- 10
జీవాధిపతి -------------- 13

**ఋజువులు**

వెలుగు ఎక్కడ? -------------- 15
మనకు ఎంత ఆధారం? -------------- 17

**దేవుని వాక్యము**

కీర్తనల గ్రంథమునుండి.... -------------- 46
పరిశుద్ధ గ్రంథము -------------- 48
బైబిలు గ్రంధం దేవుని నుండి కలిగినది -------------- 50
సిలువను గూర్చిన బోధ -------------- 53

**జీవించుటకవసరమైన సిద్ధాంతము**

కృపయేనా? -------------- 56
ఆయన పునరుత్థాన బలము -------------- 58
విశ్వాస పరిమాణములు -------------- 60
మూల్యము చెల్లించుట. -------------- 62
బాప్తిస్మము -------------- 64
అననీయ : ఒక భక్తి పరుడు. -------------- 65
పరలోకము : దానిని గూర్చి ఏమిటి? -------------- 68

**రక్షణ**

విధేయులు మాత్రమే -------------- 72
యేసు ఏమి చేయమన్నారు? -------------- 73
రెండంచుల సిలువ -------------- 75
మూడు విషయాలు -------------- 76

**సంఘము**

శరీర సహవాసము. -------------- 19
నా తల్లి సహోదరులు ఎవరు? -------------- 23
పౌలు దృక్పథంలో సంఘము -------------- 21

**అనుదిన క్రైస్తవ జీవితము**

నిత్యత్వమును నీవు ఎచట గడుపుదువు? -------------- 29
కుమారత్వము యొక్క అర్థము. -------------- 78
సర్వాంగ కవచము -------------- 81

నిమ్మళించి దేవుని మాట విను -------------- 83
సిలువనెత్తుకొని -------------- 85
లోనకొద్దిపాటి పంచదార -------------- 87
ప్రభువా! సహాయం చేయి. -------------- 89
మన రాజుకు తగిన ఒక రెక్వేమ్ -------------- 90

**క్రైస్తవ గృహము**

గృహంలో ఆమె అధికారము -------------- 31
క్రైస్తవ గృహము -------------- 92
క్రైస్తవురాలైన భార్య -------------- 94
వైవాహిక జీవితము -------------- 97

**క్రియలో క్రైస్తవ్యము**

యేసు ప్రభును గూర్చి గ్రంథ పఠనము. -------------- 36
మన ప్రధాన పని. -------------- 44
యేసు ప్రభువు ఆయన బోధలు -------------- 38

**పుస్తక పఠనాలు**

తెరువబడిన లూదియ హృదయం. -------------- 42
మన హృదయములను కఠిన పరచుకొనకుందుముగాక. -------------- 99
యేసు క్రీస్తు మన విజ్ఞాపన కర్త. ------------- 101
పౌలు యొక్క.... సూత్రాలు -------------- 40
విధవరాలి విశ్వాసము -------------- 34

***Charts and Outlines***

పేద విధవరాలి కాసులు ------------- 103
మన ప్రధాన యాజకుని సమీపించుట ------------- 105

**బైబిలు ప్రశ్నలు**

జీవితము యొక్క అర్థము ఏమిటి? -------------- 24
నీవు నమ్మేది ప్రయోజకరమా? -------------- 54
బాప్తిస్మమును గూర్చి ప్రధాన ప్రశ్నలు ------------- 109

**Poems & Features**

Seven Free Gifts -------------- 20
We are just Pilgrims -------------- 30
10 ways to find time -------------- 39
To day -------------- 47
Who Created Evil? -------------- 55
A Daily Prayer ------------- 100
Step by Step ------------- 107
Grandma's Glasses ------------- 107
Broken Dreams ------------- 108



# WHY BLAME THE PREACHER?

J.C. CHOATE
EDITOR-IN-CHIEF

*The preacher's God given responsibility is to proclaim the word (1 Timothy 2:7). In the chosen role he is called, sent, and commanded to preach the gospel (Mark 16:15). "Preach the word; be instant in season, out of season; reprove, rebuke, exhort with all long suffering and doctrine" (2 Timothy 4:2). The message he proclaims does not originate with himself but with God. If, therefore, the preacher declares the word of God, and you are not happy with what you hear, don't blame the preacher.*

*As a young man, before marriage and a family, I remember that whenever I spoke on the subject of children, and on the duties of parents in rearing them, various ones in the congregation would remark, "Just wait until you have children of your own!" It was as though I would change my preaching at that point, because of discovering as a parent that I was unable to practice what I was telling others. Well, I have children, even grandchildren, but I Still have not changed what I preach about rearing children. Even if I had, that would not have changed the truth. God's Word remains the truth on that subject – or any other subject – whether I practice it or not.*

*When the work of women is being taught in Bible classes, often there will be a discussion concerning whether or not Paul was "down on women." Evidently even Christians don't stop to think that Paul was being guided by the Holy Spirit in his writing. What he said was not his own opinion or idea, but the Word of the Lord. No, Paul was not "down on women." Hearers might not like what Paul said, but they*

*shouldn't blame Paul. He was only saying what the Lord told him to say.*

*Today when a preacher speaks about baptism ".... Repent, and be baptized every one of you in the name of Jesus Christ for the remission of sins, and ye shall receive the gift of the Holy Ghost" (Acts 2:38; Romans6:3,4), or about the one church "... upon this rock I will build my church and the gates of hell shall not prevail against it" (Matthew 16:18; Ephesians 4:5), or that the Christian must give as God has prospered him. "Upon the first day of the week let every one of you lay by him in store, as God hath prospered him, that there be no gatherings when I come" (I Corinthians 16:2), there are those who will get angry at him.*

*If he preaches that one should marry only a Christian "Be not unequally yoked together with unbelievers ... and ... if her husband be dead, she is at liberty to be married to whom she will only in the Lord" (2 Corinthians 6:14; 1 Corinthians 7:39), and that the Christian should dress modestly (1 Timothy 3:15; 2:9), or that if one is unfaithful to his or her companion, he or she cannot marry again with out committing adultery (Matthew 19:9; Romans 7:3), then those guilty of such things generally blame the preacher and have bad things to say about him. They may even move to another congregation, looking for a preacher who is more sympathetic to their lifestyle.*

*My question in all of this is, "why blame the preacher?" If he is not teaching the truth, one should not pay any attention to him anyway. On the other hand, if he is preaching the Word, then that truth should be accepted as coming from God and not from man. So, don't blame the preacher. If you're going to blame anyone, blame God. In dealing with the truth– God's will – You have a choice: you can either believe it and obey it, or you can reject it and refuse to comply with it. In this life you can make the choice and you can live with it. But remember, when you stand before the Lord at the judgment, you will not be answering to a preacher but to God. You will then be judged by what the Word says, not by what some man says or by what your personal preference "re-wrote" it to say (John 12:48).*



# DISCIPLESHIP

**Byron Nichols**
Managing Editor

Because of the fact that the church is made up of human beings, the church has its imperfections. This does not mean at all that God intended for the church to be imperfect. If we succeeded in being exactly like God and Christ wants us to be, the church would not have any weaknesses, any imperfections. From almost the very birth of the Church in the first century, of which we read in Acts chapter two, problems have arisen. The human element has always been very apparent. For example, in the church there has always been a problem of apathy, indifference, lethargy, laziness – but actually these terms do not designate the problem – they are the result of the problem. The real problem is a lack of understanding of what is involved in discipleship and the failure to be truly committed to that.

The word "disciple" means literally "a learner." It comes from another word meaning "to learn," indicating the involvement of thought accompanied by endeavor. Thus, it denotes one who follows someone's teachings. A disciple was not only a pupil, he was an adherent. Disciples are thus spoken of in the New Testament as imitators of their teacher.

I like F.W. Farrar's definition of a disciple. He described the disciple of Christ as "one who believes His doctrines, rests upon His sacrifice, imbibes His spirit, and imitates His example".

With this brief background regarding the word "disciple" before us, let's now look at the terms of discipleship which were laid down by Jesus Himself. (1) In Matthew 16:24 Jesus said that it is necessary that His disciples deny themselves, take up their own crosses, and follow Him. Surely self-denial must be the most difficult aspect of being a disciple of Jesus. The follower of Jesus is also told that he/she must also be willing to follow the example of Jesus in bearing his/her own cross of burdens and trials. (2) In addition, in Luke 14:26 Jesus states that one who would be His disciple must hate his own family. The Lord certainly did not intend for us to think that we must hate in the way that the word is usually used. "Hate" here has reference to the

relative preference for one thing over another. Our love for Him is to be so great that, by comparison, our love for our family is as if it were hatred. (3) Then in Luke 14:33 Jesus declares that the disciple must forsake or renounce all. Christ accepts only those who are willing to place serving Him above everything else in this life. These terms of disciple-ship are certainly demanding. Apparently discipleship is not something which is to be taken lightly.

Becoming a disciple (or Christian) is one thing; being a disciple is another. In Luke 14:27 we learn that Jesus requires His disciples to follow Him. What is involved in following Jesus?

**A. Counting the cost** (Luke 14:28-35; 2 Peter 2:20-22).

**B. Sacrifice.** Jesus demands first place. In Luke 5:11 they left all. In Matthew 6:33 Jesus says to seek Him first.


**C. Continuing in Christ's word.** In John 8:31, 32 Jesus said, "If you continue in My word, then you are My disciples indeed. And you shall know the truth, and the truth shall make you free." It should be obvious to all that in order to **continue** in Christ's word we must first of all **know** His word. It should be no wonder then that the Holy Spirit led Paul to instruct Timothy and us, "Be diligent to present yourself approved to God, a worker who does not need to be ashamed, rightly dividing the word of truth" (2 Timothy 2:15).

**D. Following in Christ's footsteps.** Being a disciple of Jesus necessitates our following in His footsteps as they lead us to:

1. The wilderness of temptation.
2. The house of worship.
3. Fields of service.
4. The mountain of prayer.
5. The garden of despair
6. The cross of suffering.
7. The valley of death.
8. The throne of God.

All who would be disciples of Jesus need to be assured that the steps of Jesus do not end in the dark valley of suffering and death, but rather they proceed into Heaven and to the very throne of God (Revelation 3:21).

There are many different kinds of disciples in our world. Some are disciples of Christ, but many are disciples of false gods and of mere men. It is hoped that each one who calls himself/herself a disciple of Jesus will take more care to follow in His footsteps. True disciple of Jesus will take more care to follow in His footsteps. True discipleship will change the world.



# వోయిస్ ఆఫ్ ట్రూత్ (సత్యవాణి) ఇంటర్నేషనల్

## జాషువా గూటం

## అసోసియేట్ ఎడిటోరియల్

దేవుడు "మనుష్యులందరు రక్షణ పొంది సత్యమును గూర్చిన అనుభవ జ్ఞానము గలవారై యుండవలెనని యిచ్ఛయించు చున్నాడు" (I తిమో 2:4). యిది మానవుల యెడల ఆయనకున్న నిత్య సంకల్పం. ఆ సంకల్పాన్ని నెరవేర్చుటకుగాను దేవుడు తన కుమారుని ఈ లోకమునకు పంపెను. ఆయన వచ్చి "అద్వితీయ సత్య దేవుడవైన నిన్నును, నీవు పంపిన యేసుక్రీస్తును ఎరుగుటయే నిత్య జీవమని" పలికారు (యోహాను 17:3).

మనం నిత్య జీవంలో ప్రవేశించాలంటే యేసుక్రీస్తును ఎరగాలి. ఆయన ఎవరో తెలిసికోవాలి. ఆయనయందు విశ్వాసముంచి ఆయన పలుకులకు విధేయత చూపాలి. ఆయన దేవుడై యుండియు మానవతారిగ ఈ లోకమందు ఉద్భవించిన రక్షకుడు. "ఆయన దేవుని స్వరూపము కలిగిన వాడై యుండి, దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని ఎంచుకొనలేదుగాని మనుష్యుల పోలికగా పుట్టి దాసుని స్వరూపమును ధరించుకొని తన్నుతానే రిక్తునిగా చేసుకొనెను. మరియు ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనబడి మరణము పొందునంతగా, అనగా సిలువ మరణము పొందునంతగా విధేయత చూపిన వాడై తన్ను తాను తగ్గించుకొనెను" (ఫిలిప్పీ 2:5-8). ఇప్పుడు ఆయన యందు విశ్వాసముంచి ఆయనకు విధేయులైన వారి నిత్య రక్షణకు ఆయన కారకుడాయెను.

మానవులందరు రక్షణపొందాలనే దేవుని కాంక్ష. యేసు ప్రభువునందు విశ్వాసముంచి ఆయనకు విధేయులైతే అందరు రక్షింపబడగలరు. గాని అందరు ఆయనకు విధేయులు కారు. నిజానికి అనేకులు అపవాది మార్గమును ఎంచుకొని నాశనము నొందుదురు.

వోయిస్ ఆఫ్ ట్రూత్ ఇంటర్నేషనల్, 5వ సంచికను మీ చేతిలో యుంచుటకు ఆనందించుచున్నాను. దీనిలోని వ్యాసములన్నిటిని తెలుగుననువదించిన **సోదరి హెప్సీ కాంతి కుమారి** గారికి హృదయపూర్వక వందనములు !!

# ఇదిగో ఈ మనుష్యుడు
## (Behold the Man)

*- Ron Bryant*



పిలాతుకు అధికారం అప్పగింప బడింది. ఆ సమయానికి ఆ స్థలంలో ఉన్నాడు. అతడు యూదుల వల్ల పదేపదే ఒత్తిడి చేయబడ్డాడు. ఇపుడు తిరుగుబాటు దారుడు, హంతకుడునైన బరబ్బాను విడుదల చేసి ఎవనియందు ఏ దోషము కానరాలేదో ఆవ్యక్తిని చంపుటకు ఒత్తిడి చేస్తున్నారు. అతని సంశయం? శాంతిని కాపాడడం తన కర్తవ్యం. న్యాయము తెలుపుటకు నియమింపబడ్డాడు. నిర్దోషియైన వ్యక్తిని ఉరికి పంపడమంటే హత్యా నేరంలో తానుకూడా భాగస్థుడే గాని శాంతి ఏర్పడకపోతే రోమ్ యొక్క ఆగ్రహాన్ని ఎదుర్కోనాలనే వయసు అతనికి లేదు. ప్రస్తుత స్థితిలో యేసు ప్రభువు నేరస్థుడవుటే సరియైన రాజకీయ చర్యగా ఆతడు గ్రహించాడు. గాని మరణమునకు తగిన హేతువేమి ఈ మనుష్యునిలో లేదని ప్రకటించుటకు పరిస్థితులతనిని బలవంత పెట్టాయి. అవి పరిస్థితులను చక్కబెట్టవలసిందిగాని అలా జరగలేదు. పిలాతు యేసు ప్రభు ని గూర్చి "ఆతడు దోషికాడు" అన్నాడు. గాని సంశయించాడు.

యేసు ప్రభువును చంపడం కోసం కేకలు వేస్తున్న వారి మనసులు పిలాతు మార్చలేదు. తన మూఢ నమ్మకాన్ని బట్టి వారి ఒత్తిడికి తలవొగ్గకుండానే యేసు ప్రభువును కొరడాలతో కొట్టుటకు అప్పగించాడు. కొరడాలతో కొట్టడం క్రూరమైన, ప్రాణాంతకమైన కఠిన శిక్ష. నిందితుని బాధకు గురిచేసే ప్రధాన చర్య. పిలాతు ఆజ్ఞాపించగా సైనికులు ఇట్టి చట్టపరమైన హింస ప్రారంభించారు. తరువాత వారు ఒక ముండ్ల కిరీటమును అల్లి యేసు ప్రభువు తలపై పెట్టారు. అదనంగా వారు ఆయనకు ఊదారంగు వస్త్రం ధరింపచేసారు. (యోహాను 19 : 2).

గ్రంధాలను బట్టి చూస్తే యేసు ప్రభువు సైనికుల చేతిలో కొట్టబడటం ఇది రెండవ పర్యాయం- మొదటిసారి హేరోదు యొక్క ఆజ్ఞప్రకారం జరిగింది. తరువాత పిలాతు యేసు ప్రభుని వెలుపలికి తీసికొని వచ్చాడు. యేసు ప్రభువును నిందించు చున్నవారు, పిలాతుకు ఆయనయందు ఏ దోషము కనబడలేదని తెలిసికొనునట్లు అలా చేసాడు (యోహాను 19:3).

తరువాత పిలాతునుండి ఒక గంభీరమైన అసాధారణమైన వివరణ వచ్చింది. ఈ వివరణలో అనేక విషయాలు కనుగొనవచ్చు. ఉదాహరణకు -పిలాతు, ఎవరిని నిర్దోషి అని ఎంచాడో ఆయేసు ప్రభువు జాలికి నిదర్శనం. స్వభావంలో ఆయన నిర్దోషి గాని ఆయన స్థానం విషాదం, విచారం. అయినప్పటికి యేసు ప్రభువుపై ఆతనికున్న జాలిలో తిరస్కారం కూడా ఉంది. తనను రాజుగా చెప్పుకొనుచున్న, సత్యమును గూర్చి సాక్ష్యమిచ్చుచున్నానంటున్న ఈ మనుష్యుడు కొట్టబడి, గొలుసులతో కట్టబడి నిలువబడి ఉన్నాడుగాని లొంగుట లేదు. పిలాతు బయట పడడానికి యేసు ప్రభువు అవకాశం ఈయులేదు. యూదులు ఇయ్యలేదు. గనుక యేసు ప్రభువు ఇచ్చిన సమాధానాలకు ఆందోళన చెందడం మాత్రమేగాకుండా, పిలాతు వివరణలో నిర్దోషియైన ఈ వ్యక్తిని నిందించుచున్నవారికి తన విసుగుతో కూడిన సలహా ఉంది. పిలాతువారి ఉద్దేశ్యాలు చదవగలడు, యేసు ప్రభువు యెడల వారికున్న ద్వేషాన్ని తృణీకరించాడు. "ఈ మనుష్యుని వైపు చూడుడి" ....... కొంత మానవత్వముతో సానుభూతితో ఆతనివైపు చూడమంటున్నాడు. గాని నిందించేవారు యేసు ప్రభువు యొక్క బాధవల్లగాని శ్రమ వల్లగాని స్పందించలేదు. వారికి ఈ వ్యక్తి పట్ల జాలికలుగలేదు, లేదా ఆతని దమనీయ స్థితిని లక్ష్యం చేయలేదు. నిర్దోషత్వం, సద్గుణం మంచితనం వ్యక్తిలోని హుందాతనం అనే ఆలోచనలనే వారు రానియ్యలేదు. వారి విద్వేషపు, అక్రమ చర్యల పర్యవసానం గురించిన తలంపులను రానీయలేదు. వారు తృణీకరించేబాధితుని పట్ల వారికి ఎట్టి కనికరము లేదు.

షుమారు 2000 సంవత్సరముల పూర్వం పిలాతు ఎదుట, యెరూషలేము ప్రజల యెదుట ప్రదర్శనలా నిలువబడిన అదే యేసు ప్రభువు సువార్తను వినే వారందరి యెదుట నిలుస్తున్నారు. పిలాతు మాటలు వాక్యము బోధింప బడుతున్న వారి కందరికి శక్తివంతమైన ఆహ్వానంలా ఇలా ప్రతిధ్వనిస్తున్నాయి. ''ఇదిగో ఈ మనుష్యుడు".

-రాన్ బ్రాయన్ట్

# దేవుడు తనను తాను మానవునికి ప్రత్యక్షపరచుకొనెను

## (God Has revealed Himself to Mankind

***- Don L. Norwood***




జగతిలో సృష్టింపబడిన వస్తువుల ద్వారా, (రోమా 1:20; కీర్తనలు 19:1 -4) పరలోకపు యెహోవా దూతలద్వారా (న్యాయాధిపతులు 13: 2-4, గలతి 3:19) ఆయన దూతల ద్వారా దేవుడు తనను తాను మానవునికి బయలు పరచుకొనెను. ఈ కడవరి కాలంలో ఆయన యేసు క్రీస్తు ద్వారా బయలు పరచుకొనెను. యేసు ప్రభువు మానవ శరీరము ధరించి షుమారు 33 సం॥లు మానవుల మధ్య జీవించారు. ఆయన బోధలు, చేసిన అద్భుతాలు, ఆయన మరణ పునరుత్థానాలు ఆయనను దేవుని కుమారునిగా ఋజువు చేసాయి (రోమా 1:4; హెబ్రీ 2:1-4). ఆయన శరీరధారియైన వాక్యము అని (యోహాను 1:14) ఆయనను గూర్చి లేఖనములు చెబుతున్నవి. క్రీస్తు ప్రభుని చూచినట్లయితే తండ్రిని చూచినట్లే (యోహాను 14 : 9). క్రొత్త నిబంధన లేఖనముల ద్వారా తండ్రి యొక్క చిత్తమును సర్వలోకమునకు క్రీస్తు బయలు పరిచారు.

(యోహాను 14 : 26, 16 : 13; హెబ్రీ 1:1,2; II పేతురు 1:3; 20, 21).

క్రొత్త నిబంధన గ్రంథం తనపుటలలో కేవలం జీవము, భక్తికి సంబంధించిన విషయములనేగాక (II పేతురు 1:3) ఈ లేఖనములు దేవుని స్వభావమును, ఈదినాలలో మానవులందరియెడల ఆయన పవిత్ర ఉద్దేశ్యమును తెలియజేయుచున్నవి. (కొలస్స 1:15, II కొరింధి 4:4; హెబ్రీ 1:1-15; II కొరింధి 5:19).

ప్రభువును గురించి, ఆయన కృపను గురించి, మరియు ఆయనను ప్రేమించుచు ఎట్టి అనుమానము, సందిగ్ధము లేకుండా ఆయన యెడల విశ్వాసము కలిగియున్న మానవులందరి యెడల ఆయన తీసికొను శ్రద్ధాసక్తులను గురించి రాయుటకు పరిశుద్ధాత్మదేవుడు కీర్తనాకారుడిని ఉత్తేజ పరిచాడు (కీర్తన 33:4-22, 34:1-10). క్రైస్తవులు, క్రీస్తు ప్రభు బోధలకు నమ్మకంగా విధేయులైతే వారిలో తాను, తండ్రీ కూడా ఆత్మీయంగా నివసిస్తామని క్రీస్తు ప్రభు మానవజాతికి వాగ్దానం చేసారు. యోహాను 14:21, 23). ఒకడు దేవుని దృష్టిలో నీతిమంతుడుగా ఉండాలి అంటే ఆ వ్యక్తి దేవుని వాక్యమునకు తప్పక విధేయత చూపాలి అనేది గుర్తుంచుకోవాలి (II కొరింధి 5:19-21; రోమా 1:16,17;8:1, 14, గలతీ 3 : 26, 27). నీతిమంతునికి దేవునితో సంబంధమును గూర్చి కీర్తన కారుడు ఏమి చెబుతున్నాడో చూడు (కీర్తన 37:25).

మానవులమైన మనము దేవుని వలన అంగీకరింపబడునట్లు లేఖనములు చదవాలి. (II తిమోతీ 2:15).

ఆయనకు విధేయులైన వారినే క్రీస్తు రక్షించును. (హెబ్రీ 5:8,9).

-డాన్ నార్వుడ్

**"దుర్నీతిచేత సత్యమును అడ్డగించు మనుష్యుల యొక్క సమస్త భక్తిహీనత మీదను, దుర్నీతిమీదను దేవుని కోపము పరలోకమునుండి బయలుపరచ బడుచున్నది. ఎందు కనగా దేవుని గూర్చి తెలియ శక్యమైన దేదో అది వారి మధ్య విశదమై యున్నది; దేవుడు అది వారికి విశద పరచెను. ఆయన అదృశ్య లక్షణములు, అనగా ఆయన నిత్య శక్తియు దేవత్వమును, జగదుత్పత్తి మొదలుకొని సృష్టింప బడిన వస్తువులను ఆలోచించుట వలన తేటపడుచున్నవి గనుక వారు నిరుత్తరులై యున్నారు. మరియు వారు దేవుని నెరిగియు ఆయనను దేవునిగా మహిమపరచ లేదు, కృతజ్ఞతాస్తుతులు చెల్లింపనులేదు గాని తమ వాదముల యందు వ్యర్థులైరి". (రోమా 1:18-21)**

# "నేనే పునరుత్థానమును"
# (I am the Resurrection)

**- *John Dobbs***



దుఃఖా క్రాంతురాలై గుండెపగిలి రోదిస్తున్న స్నేహితురాలికి ఒక అద్భుతమైన వార్తను లోకమంతటి కొరకై యేసు ప్రభువు తెలిపారు. మార్త సోదరుడైన లాజరు మృతి చెందాడు. ఆమె చేస్తున్న ఒకే ఒక వాదము ఏమంటే, ఆయన అక్కడ ఉండి ఉంటే తన సోదరుడు మృతి చెంది ఉండేవాడు కాదు. "నీ సహోదరుడు తిరిగి లేస్తాడు" అని యేసుప్రభువు ఆమెకు అభయ మిచ్చారు. దేవుని యందు గొప్ప విశ్వాసమున్న స్త్రీ మార్త. 'అంత్య దినమున పునరుత్థాన మందు లేచునని నేనెరుగుదును' అని ఆమె సమాధానం. అతడును,అతనితోపాటు మృతులందరు తప్పని సరిగా పునరుత్థానమందు తిరిగి లేస్తారు. సమస్తమును చేయగల సమర్థుడైన దేవుని యెడల గల విశ్వాసాన్ని వ్యక్తపరచిన ఆ వ్యధా మధురమైన క్షణంలో దైవ పుత్రుని పెదవుల నుండి "పునరుత్థానమును జీవమును నేనే, నాయందు విశ్వాసముంచువాడు చనిపోయినను బ్రతుకును, బ్రతికి నాయందు విశ్వాసముంచు ప్రతివాడును ఎన్నటికిని చనిపోడు, ఈ మాట నమ్ముచున్నావా?" అని మెరుపులా వచ్చింది. ఆమె ఎలా నమ్మగలదు? ఇట్టి గంభీరమైన ఆధారము యొక్క ప్రకటనను మనలో ఎవరు మాత్రం గ్రహించగలం? యేసు ప్రభువే జీవమునకు ఆధారం. అదేవిధంగా ఆయనే పునరుత్థానము. ఆయనే పునరుత్థానము యొక్క అధికారం, శక్తి, ఆచరణ. ఆయన చిత్తము యొక్క జోక్యము లేకుండా ఏ ప్రాణియు కొనసాగదు.

అవును ప్రభువా! "నీవు ఈ లోకమునకు రానైయున్న దేవుని కుమారుడువైన క్రీస్తువని నేను నమ్ముచున్నాను అని" ఆమె అన్నది. ఒక సుడిగాలిలా ఈ క్రింది సంఘటనలు జరిగిపోయినవి. మరియ వచ్చింది. యేసు కన్నీళ్ళు విడిచారు; యూదులు ఆయన ప్రేమ పట్ల ఆశ్చర్య పడ్డారు. యేసు ప్రభువు ప్రార్థించారు. వారు ఱాతిని తొలగించారు.

అపుడు సమస్త విశ్వమూ కదిలిపోయేలా ఒక బిగ్గర కేకవేయబడింది : "లాజరూబయటికి రా"! వాక్యము చాల స్థిరంగా ఖచ్చితంగా రాయబడింది- "చనిపోయినవాడు..... వెలుపలికి వచ్చెను". చివరికి మన అందరి ప్రశ్న పునరుత్థానము; ఈ జీవితం అయిపోయిన తరువాత ఏమైనా ఉందా? ఏమీ లేకపోతే జీవితానికి ఇంత ప్రాముఖ్యం అక్కరలేదు.

జీవితం తరువాత ఏమీ లేకపోతే పరలోకము లేదు, పునరుత్థానము లేదు; మనం ఉండటం అర్థం లేనిది, మన ప్రవర్తనకు, మననీతికి, దేవుడున్నాడనుటకు అర్థమే లేదు గాని, యేసు తానే పునరుత్థానమునని ప్రకటించెను.

**మూడు చీకటి దినాలు :**

అసంపూర్ణమైన విశ్వాసంతో యేసు ప్రభువు శిష్యులు మూడు చీకటిదినాలు దానినంతటిని మననం చేసికొన్నారు. బోధకుడు తమతో చెప్పిన మాటలను గురించి వారు ఆలోచించారు. కొందరు అది అయిపోయింది అనుకొన్నారు. కొందరు రానైయున్న మూడవ దినం గురించి ఆశ్చర్య పడ్డారు.

తమ స్నేహితుని యొక్క ఘోరమైన, క్రూరమైన మరణం గురించి వారంతా కూడా వ్యథ చెందారు. రక్షకునికి మేకులు కొడుతున్న సుత్తుల ధ్వని వారి చెవులలో ప్రతిధ్వనిస్తూనే ఉంది. నిస్సహాయత, భయం, కన్నీరు, కిరీటం, అవమానం, చీకటి, రక్తం అయినా, వీటన్నీటికీ పైన వారి దుఃఖమంతటికి మించి ఒక చిన్న వెలుగు కిరణంలా ఒకచిన్న ఆశాకిరణం.

**రాయి దొర్లింపబడెను :**

అపుడు జరిగింది- మేరి మగ్ధలేని సమాధి యొద్దకు వెళ్ళి ఱాయి కదిలింపబడి ఉండుట చూచింది అని యోహాను గ్రంథస్తం చేసాడు. పేతురు యోహానుల యొద్దకు ఆమె పరిగెత్తింది. ఆమె చెప్పిన విషయాలు వాస్తవాలే గాని ఆమె ముగించిన విధం సరియైనది కాదు. "ప్రభువును ఎవరో సమాధి నుండి ఎత్తుకొని పోయారు, ఆయనను ఎక్కడ ఉంచిరో మాకు తెలియదు'' అన్నది. వారంతా సమాధి వద్దకు పరిగెత్తి అక్కడ ప్రేత వస్త్రాలు మాత్రం చూసారు. యోహాను లోనికి

వెళ్లాడు. వారు ఈ విషయాలను గురించి చర్చించుటకు ఇంటికి వెళ్లారు గాని మరియ వెళ్లలేదు. ఆమె సమాధి వద్ద ఏడుస్తూ ఒక అపరిచిత వ్యక్తికి చెబుతూ ఉంది; "నా ప్రభువును ఎవరో ఎత్తుకొని పోయారు, ఆయనను ఎక్కడ ఉంచారో నాకు తెలియలేదు." (యోహాను 20:13). అంతట ఆ అపరిచిత వ్యక్తి మాట్లాడాడు. ఆయన ఆమెతో మాట్లాడిన విధం నేను వినాలని ఎంతో ఆశపడుతున్నాను. "మరియా!" అప్పుడు తెలిసికొంది ఆమె, ఆతడు అపరిచితుడు, తోటమాలి, భూమిని సాగుచేసేవాడుకాదని ఒక అద్భుతమైన, శక్తి వంతమైన నిజ స్థితిలో తాను పునరుత్థానముతో మాట్లాడుతున్నట్లు తెలిసికొంది. విశ్వాసవంతురాలైన ఈ స్త్రీ ఉత్కంఠ కలిగించే వార్తతో శిష్యుల యొద్దకు వెళ్లింది. ఒక నమ్మలేని సాక్ష్యం, మొట్టమొదటి సువార్త పలుకులు " నేను ప్రభువును చూచాను".

### యేసే పునరుత్థానం :

మహిమగల ఆ ఉదయం యేసు సమాధినుండి లేచుట ద్వారా మరణాన్ని, పాపాన్ని, సాతానును జయించారు. అన్ని కాలములకు తానే పునరుత్థానము అని ఋజువు చేసారు. ఇట్టి భయంకరమైన శక్తికి మనహృదయాలలో ఇయ్యవలసినది సామాన్య స్థానం కాదు.

ఆయన దైవత్వమునకు ఇది చిట్టచివరి ఋజువు. క్రైస్తవ నిరీక్షణ యొక్క అద్భుతమైన శక్తి, ఆయనకు కలిగిన విమోచన శక్తికి ఇది ఒక విజయవంతమైన ప్రదర్శన. మెస్సీయాను గూర్చిన ప్రవచన నెరవేర్పు ఇది. శిలువ యొక్క విలువ. క్రీస్తు అనుచరుడుగా మారవలెననే నిర్ణయమే సంఘటనను సజీవమైనదిగా చేయుచున్న ముఖ్య అంశము.

యేసు క్రీస్తు ప్రభువు యొక్క మరణ, సమాధి, పునరుత్థానములు పాపముకై మన మరణం, నీటిలో సమాధి, నూతనంగా జీవించుటకై తిరిగి లేపబడడం అనునవి స్పష్టంగా చూపబడినవి.

ఆయనే పునరుత్థానము అని యేసు ప్రభువు చేసిన ప్రకటనే విమోచన యొక్క సారం. ప్రభువును కలనికొనుటకు మనందరము తిరిగి లేస్తాము. శరీరంలో మరణించిన ప్రతిఒక్కరు ఆత్మీయ శరీరముతో తిరిగి లేస్తారు. ఇది మన నిరీక్షణ. ఈ నిరీక్షణపైనే మనం నిలబడతాం, జీవిస్తాం, ప్రకటిస్తాం. ఆయన వస్తున్నారు. మనం లేస్తాం.

హల్లేలూయ, మరనాతా, ఆమెన్

-జాన్ డాబ్స్

# జీవాధిపతి
## (The Prince of Life)

- Don W. Walker



తల్లి గర్భమునుండి కుంటివాడుగా నున్న ఒక మనుష్యుడు పేతురు, యోహాను లను బిక్షమడుగుట అపొస్తుల కార్యములు 3వ అధ్యాయంలో చూస్తాం. నజరేయుడైన యేసు నామములో ఆ మనుష్యుడు స్వస్థపడ్డాడు. "వాడు దిగ్గున లేచి నిలిచి నడిచెను; నడుచుచు గంతులు వేయుచు దేవుని స్తుతించుచు వారితోకూడ దేవాలయములోనికి వెళ్ళెను". (అపొ॥కా 3:8). ఆ అద్భుతము వల్ల ప్రజలు విస్మయముతో పేతురు యోహానుల యొద్దకు పరుగెత్తి వచ్చారు. యేసు ప్రభువుని గూర్చి ప్రకటించుటకు పేతురు ఈ ఆయవకాశాన్ని తీసికొన్నాడు.

తన బోధలో పేతురు చాల ఆసక్తి కరమైన విషయాన్ని తెలిపాడు. అపొ॥ కార్యములు 3:15లో, "మీరు జీవాధిపతిని చంపితిరిగాని దేవుడు ఆయనను మృతులలో నుండి లేపెను; అందుకు మేము సాక్షులము", అని చెప్పాడు. పేతురు చెప్పిన సంగతులలో ఆసక్తి కరమైన వైరుధ్యాన్ని గమనించండి; "మీరు జీవాధిపతిని

చంపితిరి".

మత్తయి 16:18లో యేసు ప్రభువు ఇలా అన్నారు: " ఈ బండమీద నా సంఘమును కట్టుదును, పాతాళ లోక ద్వారములు (మరణ పాశములు) దానియెదుట నిలువనేరవు". ఆయన సంఘముపై మరణమునకు ఎట్టి అధికారము ఉండదని యేసు ప్రభువు చెప్పారు. మరణముపై యేసు ప్రభువునకున్న శక్తి ఆయన మార్తతో చెప్పిన ఈ మాటలలో చూడవచ్చు. "పునరుత్థానమును జీవమును నేనే, నాయందు విశ్వాసముంచువాడు చనిపోయినను బ్రతుకును; బ్రతికి నాయందు విశ్వాసముంచు ప్రతివాడును ఎన్నటికిని చనిపోడు." (యోహాను 11:24-26). యోహాను 10:10 లో "వారికి జీవము కలుగుటకును అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితిని" అని యేసుప్రభువు చెప్పారు. యేసు ప్రభువు చెప్పిన ప్రతిమాట ఆత్మయు జీవమునై యున్నవి (యోహాను 6:63).

ఆదికాండము 3:15లో నీకును స్త్రీకిని "నీ సంతానమునకును ఆమె సంతానమునకును వైరము కలుగ జేసెదను, అది నిన్ను తలమీద కొట్టును నీవు దానిని మడిమె మీద కొట్టుదువు" అని చదవగలం. ఇచ్చట మరణముపై విజయము ప్రకటించబడింది. రోమా 1:7లో "యేసుక్రీస్తు మృతులలోనుండి పునరుత్థానుడైనందున పరిశుద్ధమైన ఆత్మను బట్టి దేవుని కుమారుడుగాను ప్రభావముతో నిరూపింపబడెను" అని మొదట మనం తెలిసికుంటాము. "నేను జీవించువాడను, మృతుడనైతినిగాని ఇదిగోయుగ యుగములు సజీవుడనై యున్నాను; మరణము యొక్కయు పాతాళ లోకము యొక్కయు తాళపు చెవులు నా స్వాధీనంలో ఉన్నవి" (ప్రకటన 1:18) అని యేసు ప్రభువు చెప్పుటలో ఆశ్చర్యం లేదు. ఎంతటి వైరుధ్యం- జీవాధిపతిని చంపుట!

విజయము మనదై యుండవచ్చు. పౌలు ధైర్యముగా ప్రకటిస్తున్నాడు: "ఓ మరణమా! నీముల్లెక్కడ? నీ సమాధీ! నీ విజయమేది?... ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా మనకు విజయమను గ్రహించిన దేవునికి కృతజ్ఞతలు" అని.


ఆయనకు సజీవయాగముగా మనలను మనము అర్పించుకుంటూ క్రీస్తు అనుగ్రహించు జీవము కొరకు ప్రయాస పడుదామా? (రోమా 6:6; 12:1,2).

- డాన్ వాకర్



# వెలుగు ఎక్కడ?
# (Where is the light?)

*Frances Parr*



ఒక శెలవు దినం అనంతరం వచ్చిన ఆహ్లాదకరమైన మంగళవారం ఉదయం అది. నా అనుదిన కార్యక్రమాలతోపాటు మొన్నటి విషయాలను నేను పరిశీలిస్తుండగా దుకాణం నుండి ఏదో నాకు కావాలి అని గుర్తువచ్చింది. పట్టణంలోకి ఆరుమైళ్ళ దూరం నేను కారు నడుపుతూ ఉండగా నా ఆలోచనలు దొర్లాయి. షుమారు 20 సం॥లుగా రోజుకు రెండు నుండి ఐదుసార్లు ప్రతిరోజు అలా ప్రయాణం చేస్తున్నందు వల్ల నా ప్రయాణం గురించి పెద్దగా ఆలోచించ నవసరం లేదు.

నేను కారు నుండి వెలుపలికి వచ్చినపుడు సూర్యునికాంతిలో ఒకవిధమైన మబ్బు ఉన్నట్లు నేను గమనించాను. ఆకాశంవైపు చూసాను గాని ఏమి మబ్బులు కన్పించలేదుగాని దానిని గూర్చి కొంచెం ఆలోచించాను. బహుశః నా చలువ కళ్ళద్దాలు మసకబారి ఉండవచ్చు అని తలంచాను.

దుకాణంలోపల మనుష్యులు చెప్పుకోవడం నేను విన్నాను. "ఇది కేవలం ప్రారంభం మాత్రమే, నీవు చూడాలనుకుంటే, దానిని నిదానించి చూడవచ్చు; గుర్తించుకో" అని.

అకస్మాత్తుగా నాకు గుర్తుకు వచ్చింది. అది 1994 మే 10 వ తేది. అమెరికాలోని మధ్యభాగాలలో సూర్యగ్రహణం ఏర్పడుతుంది. ఆ క్షణంలో చంద్రుడు సూర్యుని ముందునుండి వెళ్తున్నాడు.

నేను ఇంటికి త్వరగా వెళ్లి రెండు తెల్లకాగితాలు తీసికొని ఒకదాని మధ్యనుండి సూదిని గుచ్చాను. నా శాస్త్రీయమైన ఈ ప్రయోగం సూర్యకాంతి నేను గుచ్చిన సూది రంధ్రంద్వారా పైన జరుగుతున్న మార్పులన్నింటిని ఎక్కడ చూపగలదో ఆ బయటకు తీసుకువెళ్లాను. దానిని నేను పరిశీలించాను. సూర్యుని ముందునుండి

చంద్రుడు వెళ్తూ పశ్చిమదిశగా తన ప్రయాణం కొనసాగించిన దృశ్యం చూచి పరవశించాను. అపుడు సూర్యుడు తిరిగి కాంతివంతంగా ప్రకాశించడం జరిగింది. సూర్యుని తేజస్సును మానవుని నేత్రములు నేరుగా చూడలేవు. 93,000,000 మైళ్ల దూరము నుండి దానివేడి మానవుని శరీరంపై కొన్ని గంటలలో బొబ్బలు పుట్టించగలదు. బ్రంహ్మాండమైన ఈ అగ్నిగోళం కేవలం దేవుని తలంపుద్వారా తేలికగా సృజింపబడి ఆయన గొప్ప శక్తిలో కొంత మాత్రమే కలిగి ఉంది. అతి పెద్దదయిన సూర్యకుటుంబంలోని ఒక చిన్న భాగము మాత్రమే సూర్యుడు, బహుశః అట్టిచాల వాటిలో అదొకటి.

గ్రహణ సమయంలో చంద్రుడు తన తేజస్సులో కొంతభాగం అడ్డుకోవడం ద్వారా సూర్యుడు ఎలామారిపోయాడో! అని నేను సూర్యకాంతిని గురించి ఆలోచించాను. దేవుడు తన శక్తిలోని కొంచెంభాగం బిగపట్టినా నా జీవితం మారిపోతుందా?

నా అనుదిన జీవితంలో నా ఊపిరితిత్తులు పీల్చుకొనే విధం, నా గుండె కొట్టుకోవడం, లేదా నా శరీరంలో వివిధ భాగాలు ఖచ్చితంగా పనిచేస్తున్న విధం గురించి అసలు నేను ఆలోచించనే ఆలోచించను. ఏదైనా పొరపాటు జరిగితే తప్ప దానిని గురించి ఆలోచించనే ఆలోచించను. తరచుగా నా చుట్టూ ఉన్న లోకం, దాని సౌందర్యం గురించి ఆయన నా విషయమై తీసికొనే జాగ్రత్తను గురించి దేవునికి వందనాలు చెల్లిస్తాను గాని నేను పీల్చేగాలిని గురించి, రాత్రి పగలు ఏర్పడుట, వాటి వాటి కాలంలో ఋతువులు ఏర్పడుట గురించి అవి యథాతథం అనుకుంటాను.

ఆయన గనుక తాను సృజించి మానవునికిచ్చిన వాటిని అకస్మాత్‌గా తీసివేసికుంటే నేను ఏ విధంగా నష్టపోతాను? అంతరిక్షం ద్వారా ప్రభావితమై పొంతనలేని విధంగా తిరుగుతూ ఉంటే భూమి మొత్తం అంధకారమైపోతుంది. గాలిలేనందువల్ల నా ఊపిరితిత్తులు పగిలిపోతాయా? నాగుండెకు కొట్టుకోమని చెప్పుటకు నా మెదడు మరచిపోతుందా? దేవుని యొక్క నిత్యమైన జాగ్రత్తే లేకపోతే నా జీవితం తక్షణమే అంతమైపోతుంది.


సూర్యుడు, నక్షత్రాలు, గ్రహాలు, భూమి, దాని మహాసముద్రాలు, ఎత్తైన పర్వతాలు, లోతైన లోయలు వీటినన్నిటిని ఉనికి లోనికి తేవడం దేవునికి కష్టమైనదేమి కాదు. అదే శక్తి నీకు నాకు మన అనుదిన జీవితంలో లభిస్తుంది. ఎలాంటి పరిస్థితులనైన దేవుడు సరిదిద్దుతాడు. మనం చేయవలసిందల్లా ఆయనను చేయనీయడమే.

- ఫ్రాన్సెస్ ఫార్

ఆధారాలు

# మనకు ఎంత ఆధారము అవుసరం?
## (How Much Evidence do we need?)

- *Ancil Jenkins*



ఆకాశములు దేవుని మహిమను వివరించుచున్నవి; అంతరిక్షము ఆయన చేతిపనిని ప్రచుర పరచుచున్నది (కీర్తనలు 19:1).

ప్రపంచము సృజింపబడినప్పటినుండి దేవుని అదృశ్య లక్షణాలు - ఆయన నిత్యశక్తి, దేవత్వము - జగదుత్పత్తి మొదలుకొని సృష్టింపబడిన వస్తువులను ఆలోచించుట వలన తేటపడుచున్నవి గనుక వారు నిరుత్తరులైయున్నారు (రోమా 1:20). ఎవడైనను ఆయన చిత్తము చొప్పున చేయనిశ్చయించు కొనిన యెడల ఆ బోధ దేవుని వలన కలిగినదో లేక నాయంతట నేను బోధించుచున్నానో వాడు తెలిసి కొనును (యోహాను 7 : 17).

ప్రముఖ హేతువాది అయిన బెర్ట్రాండ్ రసెల్‌ను ఒకరు ఒకనాడు ఇలా అడిగారు: “దేవుడు ఉన్నాడు, బహుశః నీవు తప్పయి ఉండవచ్చు, తీర్పుసమయమందు ఆయనకు నీవేమి చెప్పబోతున్నావు?'' అతని సమాధానము - “చాలినంత ఆధారం లేదు దేవుడా! చాలినంత ఆధారం లేదు”. సరిపడా ఆధారము లేదు అనేది వాస్తవానికి దేవుడు ఉన్నాడా లేడా అని తెలిసికొనే వారి కేకయేగాని హేతువాదులదికాదు. దేవునిలో నమ్మకం కలిగి ఉండుటకు ఒకసరియైన కారణం ఉంది అని నమ్మనివాడు అగ్నోస్టిక్. అనేక విధాల ఇతనికి హేతువాది కంటే నైతిక స్థైర్యం తక్కువ. దేవునిలో నమ్మకముంచుటకు సరియైన ఆధారం లేకపోతే దేవుడు అట్టి ఆధారం చూపుటకు విముఖుడుగానైనా ఉండాలి లేదా దానిని చూపలేకనూ పోవచ్చు. ఈ రెండు విషయాలు యదార్థమైతే

అట్టిదేవుడు నమ్మడానికి అర్హుడుకాడు. హేతువాది కనీసం ఒక నిర్ణయం తీసికొని దానిపై నిలబడతాడు. అగ్నోస్టిక్ అలాకాదు.

సరియైన ఆధారమున్నదా? దేవుని ఉనికిని చూపుటకు దేవుని గ్రంథమును చూపిస్తే కొందరికి అది ఒక చక్రికలా కనిపించవచ్చు. అయినప్పటికీ కాలమునకు అతీతమైన ఈ పుస్తకం ఏమంటుందంటే ఆయన ఉనికిని తెలుపుటకు ప్రకృతియే మొదటి ప్రాముఖ్యమైన వాదన చేసింది. ప్రకృతి వాదన శక్తివంతమైనది. దేవుని ఉనికిని నిరాకరించుటకు శాస్త్రము ఆరంభం నుండి ఏమి కనుగొనలేకపోవడమనే దానిలోనే ఒక పాఠం ఉందిగదా! పైగా కాలం తరువాత కాలంలో దేవునిలో మానవుని నమ్మకానికి అదిప్రాధాన్యత నిచ్చింది.

శతాబ్దాలుగా భూమి నిర్మాణం మానవుని సంశయాలలో పెట్టింది. మానవులు దేవుని సృష్టియొక్క సత్యమును తిరస్కరించునపుడే మనిషి నిస్పృహకు గురయ్యాడు. పరిశోధనలు మానవుని అబద్ధ వాదనలు తప్పు అని పదేపదే తెలిపాయి. భూమి ఆవిర్భావమును గురించిన "బిగ్ బ్యాంగ్" సిద్ధాంతమును ఆదికాండములో చెప్పబడిన విషయాలతో పూర్తిగా ఏకీభవించకపోయినప్పటికి భూమికి ఒక ఆది అంటు ఉంది అని అంగీకరించిన ఒక పరిశోధన. ఆది యందు ఒక శక్తి దీనిని చేసింది అనేదానిని సూచిస్తుంది. నమ్ముటలో సమస్య అనేది మానవుని హృదయంతోనే. సృష్టికర్తలో ఒక వ్యక్తి నమ్మకముంచుటకు ఇష్టపడితే దానిలో ఒక యదార్థమైన ఋజువు కనబడుతుంది. నమ్ముటకు ఇచ్ఛయించువాడు ఇట్టి నమ్మకమునకు ఋజువు కనుగొనును (యోహాను 7 : 17). సృష్టి నిర్మాణము కొనసాగింపు అనుదానికి లోకస్తుల భౌతిక సంబంధమైన తీరులో ఆత్మీయ తీరుకు చోటులేదు. మరొకవైపు ఆత్మీయమైనది అమలులో లేదు, అసలు లేదు అని ఋజువు చేయలేదు.

ఒకడు దేవుడు ఉన్నాడు అని ఆయన ఉనికిని అంగీకరించునపుడే సమస్య. మానవుడు తప్పని సరిగా పశ్చాత్తాపపడి దేవునికి అప్పగించుకోవాలి. దేవుని యెడల నమ్మకము తగ్గింపును కోరుతుంది. తనకంటే గొప్పదేదో ఉన్నదని మానవుడు ఒప్పుకోవాలి. తన జీవితాన్ని అర్థం చేసుకోవడానికి, దానిని స్వాధీనంలో ఉంచుకోడానికి తాను అసమర్థుడనని మానవుడు అంగీకరించాలి. ఆధారం లేకపోవడం సమస్యకాదు. గాని దేవునికి లోబడుటకు మానవుని యొక్క అయిష్టతే విశ్వాసానికి పెద్ద అడ్డుబండయై ఉండవచ్చు.

ఏన్సిల్ జెన్‌కిన్స్

# శరీరము యొక్క సహవాసము
## (Fellowship of the Body)

**- Tom Kelton**



శరీరము యొక్క సహవాసము అంటే దాని సభ్యులు సమైక్యంగా ఒకరి యెడల ఒకరు కలిగిఉండు బాధ్యత, తీసికొను జాగ్రత్త. అట్టి జాగ్రత్త, శ్రద్ధ క్రొత్త నిబంధనలో 'ఒకరితో నొకరు' అనుపదములలో తెలుపబడినవి. మన మనపాపములు ఒకనితోనొకడు ఒప్పుకోవాలి (యాకోబు 5:16). ఒకనినొకడు ఆదరించాలి (I థెస్సలోని 5:11). ఒకని భారములనొకరు భరించాలి. ఒకని కొరకు ఒకడు ప్రార్థించాలి. (యాకోబు 5:16). ఒకనియెడల ఒకడు దయకలిగి ఉండాలి (ఎఫెసి 4:32).

ఒకనికొకడు ఆతిధ్యము చేయుడి

(I పేతురు 5:21)

ఒకనికొకడు దాసులై యుండుండి

(గలతీ 5:13)

ఒకనినొకడు ఆదరించుకొనుడి

(I థెస్సలోని 4:18)

ఒకనినొకడు మంచిదారికి తీసికొని రావలెను.

(గలతీ 6:1)

ఒకనినొకడు క్షమించుడి.

(కొలస్స 3:13)

ఒకరినొకరు బుద్ధి చెప్పుకొనుడి

(రోమా 15:14)

ఒకనికొకడు బోధించుడి

(కొలస్స 3:16)

ఒకనినొకడు పురికొల్పుకొనుడి

(హెబ్రీ 3:13)

వాటన్నిటికంటే పైగానున్నది ఒకనినొకడు ప్రేమించుడి

(I పేతురు 1:22, I యోహాను 4:7, 11).

సహవాసశాలలో కాఫీ సేవిస్తూ, శాండ్విచెస్ తింటూ చేసే సహవాసము కంటే బైబిలులోని సహవాసము ఎంతో అధికమైంది. క్రైస్తవులు ఒకరికొకరు పరిచర్య

చేసికొనుటకు కూడినపుడు నిజమైన సహవాసం ఏర్పడుతుంది. ఒక మామూలు, ఆరోగ్యవంతమైన మానవ శరీరములో అన్ని అవయవాలు కలిసి పనిచేస్తాయి. అట్లు పనిచేయని యెడల ఆ శరీరము శక్తిహీనమౌతుంది. మామూలుగా పనిచేయలేకపోతుంది. మిగిలిన భాగముతో సంబంధం లేకుండా ఒక్క అవయవము కూడా పనిచేయలేదు. అదేవిధంగా క్రీస్తు శరీరము కూడా. శరీరము యదావిధిగా పనిచేయాలి అంటే అందరు సభ్యులు కలసి పనిచేయాలి. మిగిలిన శరీరభాగములనుండి వేరై ఒంటరిగా పనిచేయుటకు ఏ సభ్యుడును ఉద్దేశించబడలేదు. స్థానిక సంఘములో సభ్యులు కాకుండా ఉన్న క్రైస్తవులెవరిని క్రొత్త నిబంధన ఎరిగి యుండలేదు. ఆదివారము ఒంటరిగా ప్రజలు వచ్చి, సమూహంలో ఒంటరిగా కూర్చొని, వెళ్ళిపోవడం ఇంకా ఒంటరితనం, బాధతో ఉండడం కోసం దేవుడు ఎపుడు సంఘాన్ని ఉద్దేశించలేదు. గాని సంఘంలో ప్రేమ, సన్నిహిత సహవాసము కలిగి ఉండాలి.

ఒక్కొక్క సభ్యుడు సక్రమంగా పనిచేస్తున్నపుడు శరీరము బలంగా ఆరోగ్య వంతంగా ఉంటుంది. అది ఒక శక్తివంతమైన మాదిరి. దానిని ప్రపంచము గ్రహింపజాలదు.

- టామ్ కెల్టన్

## SEVEN FREE GIFTS

**1. The Gift of Praise :** Critics destory. Encouragers build up. Make it a point to give several compliments daily.

**2. The Gift of Understanding :** Down deep, this is really what most of us wish, to be understood.

**3. The Gift of Concession :** You don't have to win all the time.

**4. The Gift of Gratitude :** Look for someone to thank. Gratitude is the same root word for grace. We receive grace with gratis.

**5. The Gift of Attention :** Wives, Children, employees seek human dignity. To give someone your time, respect, and attention is one of the greatest gifts.


**6. The Gift of Inspiration :** "Enthusiasm" literally means "God within us."

**7. The Gift of Personal Presence:** Eighty percent of success comes with merely "showing up." Broken hearts come when you don't. Your greatest power is you, your presence. Give it.

**- Adapted, G. Max Tarbet**

# పౌలుదృక్పథంలో సంఘము
# (Paul's View of the Church)

**- Jerry Jenkins**



ఈ వ్యాసము సొంతంకాదను దానితో ప్రారంభమౌతుంది. సంఘం విషయంలో పౌలు దృక్పథముగురించి ఈ రచయిత తన దృక్పథము యేసు ప్రభువు దృక్పథంకి లేదా మరే ఇతర అపోస్తులుల దృక్పథంకి భిన్నమైనది అని అభిప్రాయ పడునట్లు చేయుట ఉద్దేశ్యం కాదు.

ఏమైనప్పటికి సంఘమును గురించి ఏ ఇతర వ్యక్తికంటే పౌలునుండే మనకు ఎక్కువ బోధలు ఉన్నవి అనేది మనం గ్రహించాలి. ఈ ఉద్ధేశ్యంతోనే సంఘమును గురించిన అతని తలంపులకు ప్రాధాన్యత ఈయబడింది.


మొదటిగా పౌలు సంఘమును క్రీస్తు శరీరము అనే దృష్టితో చూస్తున్నాడు. అనేక సందర్భాలలో సంఘమును క్రీస్తుశరీరము అని పౌలు సూచించాడు. "అనగా ఒక్క శరీరములో మనకు అనేక అవయవము లుండినను ఈ అవయవములన్నింటికిని ఒక్కటే పని యేలాగు ఉండదో, అలాగే అనేకులమైన మనము క్రీస్తులో ఒక్కశరీరముగా ఉండి ఒకనికొకరము ప్రత్యేకముగా అవయవములై యున్నాము". (రోమా 12:4,5).

"ఏలాగు శరీరము ఏకమైయున్నను అనేకమైన అవయవములు కలిగి యున్నదో యేలాగు శరీరముయొక్క అవయవము లన్నియు అనేకములై యున్నను ఒక్క శరీరమై యున్నదో అలాగే క్రీస్తు ఉన్నాడు" (I కొరింధి 12:11,12).

"మరియు సమస్తమును ఆయన పాదముల క్రిందయుంచి, సమస్తము పైనను ఆయనను సంఘమునకు శిరస్సుగా నియమించెను. ఆ సంఘము ఆయన శరీరము, సమస్తమును పూర్తిగా నింపుచున్న వాని సంపూర్ణత యైయున్నది" (ఎఫెసి 1:22,23).

ఈ వచనాలలో పౌలు సంఘమును

ఒక సముదాయముగా కాక



అవయవములు గల జీవిగా చూపించుచున్నాడు. ఒక సముదాయము యాంత్రికంగా ఒకదాని కొకటి సంబంధం ఉండే భాగాలను కలిగి ఉంటుంది. గాని అవయవములు గల జీవి జీవనావశ్యకమైన భాగాలను కలిగి ఉంటుంది. ఒక సముదాయములో జీవానికి, వృద్ధికి ఒకరికొకరు ఆధారపడనవసరం లేదు. గాని అవయవాలుగల జీవిలో సభ్యులు ఏకత్వభావముతో కట్టబడతారు.

క్రైస్తవ జీవితంలో ఒకపాఠశాలగా సంఘాన్ని పౌలు చిత్రీకరించాడు. ధర్మశాస్త్రము తమబోధకుడని పౌలు గలతీ సంఘానికి సూచించాడు. తాము "నేర్చుకొనిన బోధకు వ్యతిరేకముగా భేదములను, ఆటంకములను కలుగుజేయ వారిని కనిపెట్టమని" రోమాలోని క్రైస్తవులను బ్రతిమలాడాడు (రోమా 16:17). సంఘములో ప్రేమ, ప్రయోజనము, ఆరాధన, ప్రార్థన, సహవానము, దీనత్వము, ఇతరులకు బోధించుట మున్నగు పాఠములను మనము నేర్చుకుంటాము. చివరగా కనీసం ఈ చిన్న వ్యాసం కోసం, పౌలు సంఘమును దేవుని కుటుంబముగా గుర్తించాడు. తిమోతితో ఇలా అంటున్నాడు - "నేను ఆలస్యము చేసిన యెడల దేవుని మందిరములో, అనగా జీవముగల దేవుని సంఘములో" - అంటున్నాడు (I తిమోతి 3:15).

ఫిలిప్పీయుల పత్రికలో పౌలు సంఘము దేవుని కుటుంబము అనే ఈ చిత్రాన్ని అతి సుందరంగా ఆవిష్కరించాడు. ఈ కుటుంబం ఈ క్రింది గుణలక్షణాలను వ్యక్తీకరించాలి: ఐక్యత, దీనత్వము, విధేయత, పరిచర్య, మాదిరికరమైన జీవనము, ఆనందముతో కూడిన సహకారము, త్యాగముతో కూడిన పంచుకోలు **(Sharing).**

- జెర్రి జెంకిన్స్



# నా తల్లియు నా సహోదరులును ఎవరు?
## (Who is my Mother and my Brethren?)

***Basil Overton***

"జనులు గుంపుగా ఆయన చుట్టూ కూర్చుండిరి. వారు – ఇదిగో నీ తల్లియు నీ సహోదరులును వెలుపల ఉండి నీ కోసరము వెదుకు చున్నారని ఆయనతో చెప్పగా, ఆయన – నా తల్లి నా సహోదరులు ఎవరని, తన చుట్టూకూర్చున్న వారిని కలియచూచి – ఇదిగో నా తల్లియు నా సహోదరులును, దేవుని చిత్తము చొప్పున జరిగించువాడే నా సహోదరుడును సహోదరియు తల్లియునని చెప్పెను" (మార్కు 3:32-35).

దేవుని చిత్తమును జరిగించువారికి ఆయనకు గల సంబంధము ఆయనకు మరియకు తల్లి తనయులుగా గల సంబంధము కంటే ఎక్కువ విలువైనదని యేసు ప్రభువు స్పష్టంగా బోధించారు. ఇది దేవుని చిత్తమును జరిగించుట అనుదానికి ఉన్న ప్రాముఖ్యతను వక్కాణించుచున్నది. "ప్రభువా ప్రభువా అని నన్ను పిలుచుప్రతి వాడును పరలోకరాజ్యములో ప్రవేశింపడు గాని పరలోకమందున్న నా తండ్రి చిత్తప్రకారము చేయువాడే ప్రవేశించును" (మత్తయి 7:21). ఎట్టకేలకు పరలోకములో ప్రవేశించుటకు మనము దేవుని ఆజ్ఞలను అనుసరించవలెను (ప్రకటన 22:14). వాటిని చేయులాగున దేవుని ఆజ్ఞలను జ్ఞాపక ముంచుకొనువారికి దేవుని కృపవిస్తరించును (కీర్తన 103:18).

యేసు ప్రభునకు తల్లియు, సహోదరి, సహోదరులున్నారు. "ఇతడు మరియ కుమారుడు కాడా? ఇతడు యాకోబు, యోసే, యూదా, సీమోను అనువారి సహోదరుడగు వడ్లవాడు కాడా? ఇతని అక్క చెల్లెండ్రందరు మనతో నున్నారుకారా?" (మార్కు 6:3).

చాలమంది సంతానంలో యేసు మొదటి సంతానం. లూకా 2:7లో ఆయన మరియ యొక్క 'తొలిచూలి కుమారుడు' అని పిలువబడ్డాడు. తన కుటుంబంలోని ప్రియమైన సభ్యులు దేవుని చిత్తమును ఎవరు నెరవేరుస్తారో వారు తన "తల్లియు సహోదరులను" అని తన రక్త సంబంధులకంటే తండ్రి చిత్తమును నెరవేర్చువారే ప్రియులు అని యేసు ప్రభువు బోధించారు. దేవుని చిత్తమును ఎవరు జరిగిస్తారో వారు దేవుని కుటుంబ సభ్యులవుతారు. అదే సంఘము. దానిని గూర్చియే మనము బైబిలులో చదువు తాము. ఆకుటుంబములో ఉండుట అనేది ప్రపంచములోని మరిదేనికంటెను ప్రాముఖ్యమైంది. దేవుని కుటుంబంలోని వారు పరలోకమునకు వెళ్ళు వాగ్దానము పొందులాగున దేవుని చిత్తమును జరిగించవలెను (I పేతురు 1:5-11).


-బేసిల్ ఓవర్టన్

బైబిలు ప్రశ్నలు

# జీవితము యొక్క అర్థమేమిటి?

# (What is the Meaning of Life?)

*- Garrell L. Forehand*



తన ఉనికికి ఒక అర్థవంతమైన ఉద్దేశ్యమును కనుగొనవలెనని మానవుడు సహజ అవసరత కలిగి ఉన్నాడు. ఈ యదార్థతను తెలిసికొనుటకు దానికోసం జరిగిన పరిశోధనలు చూడు. ప్రజలు "అర్థం" కోసం అంతరంగిక బాధ కలిగి ఉన్నారు. అది లేకుండా నిజంగా వారు అసంతృప్తిని అనుభవిస్తున్నారు. పరిణామమును గురించి మరచిపో – మనము కేవలం అవకాశం వల్ల ఉద్భవించామని నమ్మనవసరంలేదు; మనము కేవలం ఆకస్మికంగా ఏర్పడిన వారమనే విషయాన్ని అభినందించలేము. ఏదో ఒక కారణంవల్ల మనము ఇక్కడ ఉన్నాము.

అర్థము కొరకైన ఈ ఆరాటము మానవజాతికి క్రొత్త ఉద్ధేశ్యమేమికాదు. విలువలు చదువుటకు అరుదైన అవకాశం ఇచ్చింది. రాజైన సొలొమోను కంటే ఎక్కు అర్హత కలిగి అట్టి స్థిరమైన పరిశోధనను చేయగల వ్యక్తి ఒక్కరును లేరు. అధికారంలో, ఠీవిలో ఇశ్రాయేలు సింహాసనం ఉచ్ఛదశలో ఉన్నపుడు అతను దానిని పొందాడు. ప్రభువుతో ప్రారంభించబడి జయవంతమైన ముగింపు కథగల గ్లామర్ పిల్లవాడతను. అతడు తెలివైన ఐశ్వర్య వంతమైన, పేరున్న వివాహితుడు.

అర్థమునకు సొలొమోను అన్వేషణ ప్రసంగి గ్రంథంలో పొందుపరచబడింది. "వ్యర్థము, వ్యర్థము సమస్తము వ్యర్థమే. సూర్యుని క్రింద నరులు పడుచుండు పాటు అంతటివలన వారికి కలుగుచున్న లాభమేమి? తరము వెంబడి తరము గతించి పోవుచున్నది, భూమి యొక్కటే ఎల్లపుడును నిలుచునది" (ప్రసంగి 1:2-4). నేను వెడలిపోయిన తరువాత ఇక్కడ ఉండుటవలన లాభమేమి? నేను ఏమి తేడా చేయగలను? మానవ ఆత్మను శతాబ్దాలుగా పీడిస్తున్న ప్రశ్నలివి. ఏమైనప్పటికి వాటి జవాబులు కోసం పరిశోధించుటకు సొలొమోను పూర్తిగా సన్నద్ధుడయ్యాడు. ప్రతివిధమైన లోకసంబంధమైన భోగములో, అనుభవములో ఆతడు నెరవేర్పు వెతికాడు. ప్రసంగి గ్రంథం ఆ అన్వేషణల సంపుటే. అతని పరిశోధనలు అందరకీ ఒకేరకంగా ప్రాముఖ్యమైనవి ఎందుకనగా సొలొమోను ఒక్కడే మానవ సామర్థ్యమునకు అతీతంగా పనిచేయగలిగాడు. తాను పరీక్షించిన విషయాలలో తిరుగులాడడమే కాకుండా ప్రతీదానిలో అతి శ్రేష్టమైనది కలిగిఉన్నాడు.

గనుక అతని ఫలితాలు మనకు చివరి మాటలను మానవదృక్పథం నుండి ఇస్తవి. ప్రారంభంలో అతడు అనుసరించిన మార్గంలో మనం కూడా వెళ్ళి మనము జవాబులు పొందలేము. ఎందుకంటే మనము చాల కొద్దిపాటి సామర్థ్యం మాత్రమే ఈ జీవితంలో కలిగి ఉన్నాము. మనలో ఎవరూ దానిని పూర్తిగా కలిగిలేము. గాని సొలొమోను కలిగి ఉన్నాడు. స్త్రీలు, పురుషులు ఏది సంతోషము యొక్క నిజమైన నెరవేర్పును ఇవ్వగలదో ఏది ఇవ్వలేదో తెలిసి కొనగలుగునట్లు అతని ముగింపులు రికార్డ్ చేయబడినవి. అతని ప్రత్యేకమైన పరిస్థితులు తన నిర్ణయాలను ఒకేసారి నిర్ణయాలుగా అగునట్లు చేసాయి. ఒకడు జవాబులు గనుగొనుటకు ప్రారంభంలో దేవుని మార్గం తప్ప ప్రతిమార్గంలోను చేసిన ప్రయత్నాల దృష్టిలో ప్రసంగి గ్రంథం రాయబడిందని మనసునుంచుకో.

**అర్థము కొరకు సొలొమోను జ్ఞానములో వెతికాడు :**

I రాజులు 3 అధ్యాయంలో అతడు తన జ్ఞానము కొరకు ఏ మాత్రము ప్రయాసపడలేదని కనుగొనగలం. దేవుడిచ్చిన జ్ఞానమైనప్పటికి, దేవుని సేవించుటకు పయోగించకపోయినప్పటికి అది జవాబు కాదని సొలొమోను స్పష్టం చేసాడు. విద్యవలన అవసరతలు తీరవు (ప్రసంగి 1:13-18). అతని పరిశోధనలో ఇలాచెబతున్నాడు. "విస్తారమైన జ్ఞానాభ్యాసము చేత విస్తారమైన దుఃఖము

కలుగును, అధిక విద్య సంపాదించిన వానికి అధిక శోకము కలుగును" (ప్రసంగి 1:18).

**అర్థం కోసం సొలొమోను ఐశ్వర్యంలో వెతికాడు:**

అతడు ధనికుడు. నమ్మశక్యముకాని అతని గృహమును గురించి చదువు. I రాజులు 7వ అధ్యాయం. అతని వ్యక్తిగతమైన దూబరా I రాజులు 10:14లో చదువు. "రాజైన సొలొమోను ధనముచేతను జ్ఞానము చేతను భూ పతులందరిలో అధికుడైయుండెను" (I రాజులు 10:23). గాని మార్గానికి దిగువగా జవాబుల కోసం వెతుకులాటలో అతని ఆఖరి నిర్ణయం చూడు. ప్రసంగి 2:4-11; 5:10-12 భూ సంబంధమైనవి జవాబు కాదు.

**అర్థంకోసం సొలొమోను లోకభోగా లలో వెతికాడు :**

భోగము ఏమితెస్తుంది అనేదానిని గురించి ప్రతిఒక్కరు అతని అభిప్రాయం కలిగిఉన్నారు. అయితే నీవు రాజైన సొలొమోను జీవితం పరీక్షించినట్లయితే అతడు అన్నీ ప్రయత్నించాడు (ఆ దినాలలో తనకు లభించే ప్రతిది). ఎవరూ కూడా ఎప్పుడు కూడఆ సొలొమోను వల్లే ఆనందించలేరు (పసంగి 2:1-3). గాని అతని పరిశోధనలు అదే ఆకస్మిక అంతంను బహిర్గతం చేస్తున్నవి. ప్రసంగి 1:8-11 చదువు. "చూచుట చేత కన్ను తృప్తిపొందకున్నది, వినుటచేత చెవికి తృప్తి కలుగుట లేదు... సూర్యుని క్రింద నూతనమైన దేదీయులేదు." అది అంతా నీవూ ప్రయత్నించగలిగితే నీవుకూడా అదే అవగాహనకు వస్తావు. భోగాలు లేదా సంతోషాలు నిలువవు. కాలానుగుణంగా ప్రతీది క్రమపద్ధతి (Routine) అయిపోయింది. నీవుగనుక భోగదేవతకు ఇయ్యాడితే, రానురాను నీవుకూడా నిరుత్సాహంలో పడిపోతావు. ఎందుకంటే చివరకు క్రొత్త ఉత్సాహాలనుండి, క్రొత్త శిఖరాలనుండి పారిపోతావు. ఎక్కుటకు పర్వతాలనుండి పారిపోతావు!

**అధికారము, కీర్తిలో సొలొమోను అర్థంకోసం వెతికాడు :**

కొంతమంది తమపేర్లు వెలుగులో ఉంటే చాలు తమ జీవితం పరిపూర్ణం అనుకుంటారు. వారికి సంతోషంగా ఉండుటకు ఇంకేమి అవుసరంలేదు. సొలొమోనుకు ఆ రకమైన శక్తి ఉంది. దాని అధికారంలో అత్యున్నత స్థానంలో ఉన్న ప్రపంచంలో గొప్ప రాజ్యానికి అతడు పాలకుడు. ఆతనికి సైన్యానికయ్యేఖర్చు విపరీతం. అతని వద్ద 1,400 రథాలు (మన యుద్ధటాంకులకు సమానం) రథ అశ్వాలకు 40,000 శాలలు. 12,000 రౌతులు, సముద్రము మీద అతిపెద్ద నౌకాదళయం

అతనికి (Iరాజులు 4:26) ఉండెను. సమస్య ఏమంటే ఆతడు పోరాడడానికి ఎవరూలేరు. అన్ని రాజ్యాలు అతనిని గౌరవించి కప్పంతీసుకువచ్చేవి. షేబదేశపు రాణి యొక్క సందర్శనము గురించి Iరాజులు 10:1-9 లో చదవ వచ్చును. ప్రపంచంలో అతి శక్తివంతమైన రాజుల బహుఅందమైన కుమార్తెలను భార్యలుగా పొందాడు. అయినప్పటికి అది అతనిని శూన్యంలోనే మిగిల్చగా వెతుకుతూనే ఉన్నాడు. కీర్తి, అధికారము అతనికి ఇచ్చిన వాటితో ఇంకా అసంతృప్తిగానే ఉన్నాడు.

**సృజనాత్మక విడుదల Creative Release ద్వారా సొలొమోను అర్థంకోసం వెతికాడు :**

చాలామంది తమకు అవుసరమైన ప్రతీ దానిని గూర్చి తరుచు తమ అంతరంగక స్వభావాన్ని బహిర్గతంచేస్తారు.

కొందరు తరుచు తమ ఆంతరంగిక స్వభావాన్ని సృజనాత్మక రచనలద్వారా వ్యక్తీకరిస్తారు. (పాటలు, పుస్తకాలు, నాటకాలు, పద్యాలు మొదలైనవి)

Iరాజులు 4:32ను బట్టి సొలొమోను 3,000 సామెతలు, 1,000 పాటలు (వాటిలో చాల మనకులేవు) రచించాడు. అయినప్పటికి సాహిత్యంలో, సంగీతంలో ఇలాతప్పించు కోడం జవాబుగా మారలేదు. ''ఇదియు గాక నా కుమారుడా, హితోపదేశములు వినుము, పుస్తకములు అధికముగా రచింపబడును, దానికి అంతము లేదు. విస్తారముగా విద్యాభ్యాసము చేయుట దేహమునకు ఆయాసకరము'' (ప్రసంగి 12:12) అని ఆతడు చెబుతున్నాడు.

అది నీకు సమాధానం ఇవ్వలేదు. పైగా అది ఆయాసం కలిగిస్తుంది. జీవితమును గురించిన జవాబులు కనుగొనుటకు చేసిన ప్రయత్నాలలో సొలొమోను తీసికొనిన మార్గాలను చూస్తే కాలము, స్థలము మనకు విఫలం అవుతాయి.

అర్థమును కనుగొనుటలో అతని గంభీరమైన ప్రయత్నాలు ఫలితాల అవలోకనంలో సొలొమోను జీవితంయొక్క నిస్పృహ స్థితికి వచ్చాడు. అతని వెతుకులాట అతనిని అదే ఉద్రేకమైన వ్యధకు చివరకు నడిపింది. దానినే మానవతత్వవేత్తలు వ్యక్తపరచారు.

ప్రసంగి 2:15-23 లో సొలొమోను యొక్క దుఃఖకరమైన మాటలు చదువు. "సూర్యుని క్రింద నేను ప్రయాసపడి చేసిన పనులన్నిటిని నా తరువాత వచ్చువానికి నేను విడిచి పెట్టవలెనని తెలిసికొని నేను వాటియందు అసహన పడితిని. వాడు జ్ఞానము గలవాడై యుండునో బుద్ధిహీనుడై యుండునో ఎవనికి తెలియును? అయితే

నేను సూర్యుని క్రింద ప్రయాసపడి జ్ఞానము చేత సంపాదించుకొన్న నా కష్ట ఫలమంతటి మీదను వాడు అధికారియై యుండును;




ఇదియును వ్యర్థమే. కావున సూర్యుని క్రింద నేను పడిన ప్రయాసమంతటి విషయమై నేను ఆశ విడచిన వాడనైతిని. ఒకడు జ్ఞానము తోను, తెలివితోను, యుక్తితోను ప్రయాసపడి ఏదో ఒక పనిచేయును; అయితే దానికొరకు ప్రయాసపడని వానికి దానిని స్వాస్థ్యముగా ఇచ్చివేయవలసి వచ్చును; ఇదియు వ్యర్థమును గొప్పచెడుగునై యున్నది. సూర్యుని క్రింద నరునికి తటస్థించు ప్రయాసమంతటి చేతను వానికేమి దొరుకుచున్నది? వాని దినములన్నియు శ్రమ కరములు, వాని పాట్లు వ్యసనకరములు. రాత్రియందైనను వాని మనస్సునకు నెమ్మది దొరకదు. ఇదియు "వ్యర్థమే" (ప్రసంగి 2:18-23).

ఆ తరువాత జవాబు తెలిసింది!

వెతుకులాటకు అంతము చేరింది. మనము సొలొమోను కనుగొనినది వినాలి. ఎందుకనగా అతను అక్కడ ఉన్నాడు - అతను అక్కడ మనం మార్పుచేయలేని మార్గంలో ఉన్నాడు. "ఇదంతయు వినిన తరువాత తేలిన ఫలితార్థమిదే; దేవుని యందు భయభక్తులు కలిగియుండి ఆయన కట్టడలననుసరించి నడుచుచుండవలెను, మానవకోటికి ఇదియే విధి. గూఢమైన ప్రతి అంశమును గూర్చి దేవుడు విమర్శచేయునప్పుడు ఆయన ప్రతిక్రియను అది మంచిదేగాని చెడ్డదేగాని తీర్పులోనికి తెచ్చును" (ప్రసంగి 12:13-14).

మనము చీకటిలో లేము. తుది జవాబు మనచేతుల్లోనే ఉంది.

**- గేరల్ ఫోర్‌హేండ్**



# నిత్యత్వమును నీవు ఎక్కడ గడుపుతావు?
## (Where will you spend Eternity?)

*- J.A. Mc Nutt*



అన్ని లౌకిక సంపదలు, ప్రతి బంధుత్వము, ప్రతీభోగము, చివరకు మన జీవితాలు, భూమి మీదనున్న ప్రతీది ఒక హద్దు కలిగినవే. భౌతికమైన ప్రతీదానికి కూడా ఒక ఆరంభం ఉండి ఒక హద్దులోనే ఉనికి కలిగి ఉంటాయని అనుభవం మనకు నేర్పింది. అంతంలేని వ్యవధి, నిలిచేది నిత్యము, మరణం తరువాత మనస్థితిలో సంబంధం ఉన్న "నిత్యత్వమును" మనం ఎలా గ్రహించగలం?

**జీవితం ఒక ప్రయాణం :**

మనుష్యులందరు ప్రయాణికులు, యాత్రికులు, పరదేశులవలె ఈ భూమిపై నున్నారు (**I** పేతురు 2:11). ఈ భూమి మన గ్రహం కాదు. మనం పరలోక సంబంధమైన దేశం ఆనిత్య పట్టణం కోసం వెదుకుతున్నాము. (హెబ్రీ 11:13-16). మనము కాలముగుండా త్వరితంగా పోతూ మన నిత్యగమ్యం వైపు పయనిస్తున్నాము. నీవు తలంచిన దానికంటే తరువాత అయి ఉండవచ్చు. ఎపుడయిన నీవు ఆగి నిన్నునీవు, ''నేను ఎపుడువచ్చాను'' ''ఎక్కడికి వెళ్లుచున్నాను" "నేను ఎక్కడ ఉంటాను" అని ప్రశ్నించుకున్నావా? భౌతిక వాదులకు **(Agnostics)** ఏ రకమైన ఆదరణగాని, సానుభూతిగాని ఉండవు. ఎందుకంటే దేవుడున్నాడని గాని మనుష్యులు మరల

జీవిస్తారని గాని మాకు తెలియదు అంటారు. నాస్తికుడు అంటాడుదేవుడు లేడు, మనిషి మట్టయిపోడానికి, నాశనమైపోవడానికే నిర్ణయింపబడ్డాడు అని. మరణమే అంతం, అంతే అని. అయితే బైబిలు ఏమి చెబుతుంది అంటే "ఆత్మ దాని దయచేసిన దేవుని యొద్దకు మరల పోవును" (ప్రసంగి 12:7) అని. మరణము నిత్యజీవములో ప్రవేశించుటకు ద్వారము వంటిది. నమ్మకముగా నున్నవారు జీవకిరీటమును ధరించుకొందురు (ప్రకటన 2:10).

ఏ మనుష్యుడును నిన్ను మోసగించకుండా చూసుకో. పరలోకము, నరకము రెండు ఖచ్చితమైన నిజాలు. యేసు ప్రభువు దుష్టులను గురించి స్పష్టముగా చెబుతున్నారు. "వీరు నిత్య శిక్షకు, నీతిమంతులు నిత్యజీవమునకు పోవుదురు (మత్తయి 24:46). నీ గమ్యం ఇపుడే పరిశీలించుకో. రక్షణకు మార్గము, రాజ్యములోనికి ప్రవేశము, అనంతరము పరలోకములోనికి ప్రవేశము నీటిద్వారా, ఆత్మద్వారా జన్మించుటవల్ల ప్రారంభము కావలెను (యోహాను 3:5).

మార్కు 16:16; అపొ॥కా॥ 2:38 చదువుట వల్ల తిరిగి జన్మించుట అనేది బాగా అవగాహనవుతుంది.

- జె.ఎ.మెక్‌నట్

## WE ARE JUST PILGRIMS


Earth is not our habitation
For our home is in the sky
Heaven is our destination
We're just pilgrims passing by.

All our thoughts to God are given
As our journey we pursue
Going to our home in heaven
We're just pilgrims passing thru.

All our hopes, and our desires
Upward are to Heaven drawn
By the light His word inspires
We're just pilgrims passing on.

This is just a visitation
We on earth as strangers roam
To a waiting celebration
We're just pilgrims going home.

**- Harry Presley**



ఒక స్త్రీ యొక్క విలువ

# ఇంటిలో ఆమె అధికారం
# (Her Power in the Home)

*- Betty Burton Choate*

"తన తరువాత తన పిల్లలును, తన యింటివారును నీతి నియమములు జరిగించుచు యెహోవా మార్గమును గైకొనుటకు అతడు వారి కాజ్ఞాపించును." దేవుడు అబ్రహాముకు చెప్పినది జరిగించునట్లు అనగా నేను నిన్ను గొప్పజనాంగముగా చేతును... భూమి యొక్క సమస్త వంశములు నీయందు ఆశీర్వదించబడును" (ఆదికాండము 18:19, 12:2,3) అని దేవుడు అబ్రహామును గూర్చి చెప్పారు.



అబ్రహాము కుమారుడైన ఇస్సాకు దేవునికి నమ్మకస్తుడుగా ఉన్నాడు. అతనికి యాకోబు, ఏశావు అను ఇద్దరు కుమారులున్నారు. 'ఏశావు దేవుని యెడల విశ్వాసంలేని స్త్రీలను వివాహమాడుటకు ఎన్నుకొన్నాడు. గనుక అతని సంతతి వారు బహుదేవతారాధనకు గురైపోయారు. ఆదికాండము 26:35 "ఏశావు యొక్క భార్యలు విగ్రహారాధన వలన ఇస్సాకు రిబ్కాలకు మనోవేదన కలుగజేసిరి". ఆదికాం 27:46లో రిబ్కా ఇస్సాకుకు ఇట్లు చెబుతుంది: "హేతుకుమార్తెల వలన నా ప్రాణము విసిగినది, ఈ దేశస్తురాండ్రయిన హేతుకుమార్తెలలో వీరి వంటి ఒకదానిని యాకోబు పెండ్లిచేసికొనిన యెడల నా బ్రతుకు వలన నాకేమి ప్రయోజనము?" (హేతు కుమార్తెలు విగ్రహారాధన కోడళ్ళు).

రిబ్కా వివాహము యొక్క అవసరతను, భార్య భర్తల హృదయాలలో దేవుని యెడల విశ్వాసంపై గృహం కట్టబడాలి అని గుర్తించింది. చరిత్ర అంతటిలో ఇది ఎంత ప్రాముఖ్యమైన అంశమోగదా! ఈ రోజుల్లో

తల్లిదండ్రులు ఒకే విశ్వాసమునకు చెందిన సహచరిని ఎన్నుకోమని తమ బిడ్డలకు బోధిస్తే ఎంత తెలివిగా ఉంటాదో!

రిబ్కా చేసిన ఒత్తిడి వల్ల యాకోబు తన మామ ఇంటికి హారాను పంపబడ్డాడు. అక్కడ అతడు తన మామకుమార్తె నిజదేవుని ఆరాధించే రాహేలును చూసాడు. ఆతడు ఆమెను వెంటనే ప్రేమించాడు. ఆమె కొరకు 7 సం॥లు పని చేయుటకు అంగీకరించునంత గాఢంగా ప్రేమించాడు... "అయినను అతడు ఆమెను ప్రేమించుట వలన అవి అతనికి కొద్ది దినములుగా తోచెను." (ఆదికాం 29:20). చివరి ఘడియలో లాబాను యాకోబును మోసగించి రాహేలునకు బదులు తన పెద్ద కుమార్తెను అతనికి వివాహమునకిచ్చాడు.

సృష్టి ఆరంభంనుండి వివాహం విషయంలో దేవుని సంకల్పం "ఒక పురుషునికి ఒక స్త్రీ" అని . ఆదాము, హవ్వ, వివాహం విషయంలో దేవుడు ఇలా అన్నాడు– "కాబట్టి పురుషుడు తన తండ్రిని తల్లిని విడిచి తనభార్యను హత్తుకొనును, వారు ఏక శరీరమై యుందురు" (ఆదికాం 2:24).

దేవుని చిత్తమునకు విరుద్ధంగా ఆ దినాలలో ఒకరి కంటే ఎక్కువ మంది భార్యలను కలిగి ఉండడం ఒక సహజ వాడుకగా అయిపోయింది. దేవుడు దీనిని అంగీకరించినట్లు ఎప్పుడు చెప్పక పోయినాగాని సహించుకున్నాడు. యాకోబు విషయంలో చూస్తే అతడు రాహేలును ప్రేమించి ఆమెను కోరుకున్నాడు. అందువల్ల ఆమెనే వివాహం చేసికొనవలసింది. ఏడు సం॥లు ఆమెను గూర్చిన తన ఒప్పందమునకు అతడు కట్టుబడి యున్నాడు. తన పెండ్లి కుమార్తె రాహేలే అనే మంచి నమ్మకంతో వివాహ తంతు అంతటి గుండా వెళ్ళాడు. గాని "ఉదయమందు ఆమెను లేయా అని యెరిగి అతడు లాబానుతో నీవు నాకుచేసిన పనియేమిటి? రాహేలు కోసరమే గదా నీకు కొలువు చేసితిని. ఎందుకు నన్ను మోసపుచ్చితి వనెను" (ఆది 29:25).

పెద్దదానికంటే చిన్నదానిని ముందు వివాహం చేయుట తమ దేశ మర్యాదకాదు అని లాబాను వివరించాడు. రాహేలు కోసం మరొక ఏడు సం॥లు కొలువు చేస్తే ఆమెను కూడా యాకోబునకు ఇస్తానని అతడు సలహాఇచ్చాడు. యాకోబునకు ఆమెయెడల ఎంత గొప్పప్రేమంటే అతడు వెంటనే లాబాను సలహాను అంగీకరించాడు.

ఇట్టి బహుభార్యాత్వ అలవాటు వల్ల ఏమి జరిగింది? వారు ఒక పెద్ద సంతోషకరమైన కుటుంబమా? కాదు.

యాకోబు లేయా కంటే రాహేలును ఎక్కువగా ప్రేమించెను అని (ఆది 29:30) చదువుతాము. సహజంగా అది అంతే. ఎందుకంటే రాహేలునే ఆతడు ఎన్నుకున్నాడు గనుక. గాని ఇది అసూయకు కారణమైంది. ప్రేమింపబడని లేయా ఒక కుమారునికి జన్మనిచ్చింది. "యెహోవా నా శ్రమ చూచియున్నాడు. గనుక నా పెనిమిటి నన్ను ప్రేమించునుగదా" అనుకొని అతనికి రూబేను అని పెరుపెట్టెను. ఆమె ప్రేమింపబడకపోవడంలో ఉన్న వ్యధను ఆమెమాటలు చూపిస్తున్నాయి. లేయా రెండవ కుమారునికి జన్మనిచ్చి ఆమె అంటుంది : "నేను ద్వేషింపబడితినన్న సంగతి యెహోవా విన్నాడు గనుక ఇతనిని కూడా నాకు దయచేసెను" (ఆది 29:33).

రాహేలు తన అక్కయందు అసూయ పడి, యాకోబుతో – "నాకు గర్భఫలమిమ్ము, లేని యెడల నేను చచ్చెదను" అంటుంది (ఆది 30:1). ఈ అక్కచెల్లెండ్ర విషయంలో అట్టి బాధ, ఆవేశపూరితమైన వేదన వారి మాటల్లో మనం చదువుతాము.



యేండ్లు గడుస్తుండగా ఇద్దరు స్త్రీలు తమ తమ దాసీలకు పుట్టిన సంతానం తమదే అనే ఉద్దేశ్యంతో తమ దాసీలను యాకోబున కిచ్చారు. ఇది కూడా ఆనాటి వాడుక. చివరకు రాహేలునకు యోసేపు పుట్టాడు. అతడు యాకోబునకు ఇష్టుడైన కుమారుడైనాడు. యాకోబునకు ఆఖరి కుమారుడగు బెన్యామీనును కంటూ రాహేలు మరణించింది.

బహుభార్యత్వము, అన్యాయం, అయిష్టత, పోటీ అనువాటి కలయిక యాకోబు, లేయా, రాహేలు, వారిపదముగ్గురు బిడ్డల జీవితాలలో ఏమి చేసింది? అది సంతోషం తెచ్చిందా? లేక బాధనా? ఈ భార్యలు వారి భర్త జీవితంలో ఎట్టి ప్రభావం చూపారు? వారి బిడ్డలను ఎలా ప్రభావితం చేసారు?

ఈ విషయాలన్నీ వేరే కాలంలో సంభవించినవైనా గాని ఆదికాండ గ్రంథంలోని తరువాత అధ్యాయాలలోని బైబిలు సంఘటనలను చదువుతూఉంటే చాల గాఢమైన ఉద్రేకాలను మనం గమనిస్తాము. వారి కన్నీరును కూడా చివరకు మనం చూస్తాము. వారి పొరపాట్ల నుండి దేవుని మార్గమే ఉత్తమము అని నేర్చుకుంటాము.

-బెట్టీ బర్టన్ ఛోట్

పుస్తక పఠనము

# విధవరాలి విశ్వాసం
# (A Widow's Faith)

- *Frank Chesser*



ఎలీషా ఆమెతో "నీయింటిలో ఏమి ఉన్నదో అది నాకు తెలియ చెప్పు మనెను. అందుకామె - నీ దాసురాలైన నా యింటిలో నూనెకుండ యెకటి యున్నది. అది తప్ప మరేదియు లేదనెను. అతడు - నీవు బయటికి పోయి, నీ యిరుగు పొరుగు వారందరి యొద్ద దొరకగలిగిన వట్టి పాత్రలన్నిటిని ఎరువు పుచ్చుకొనుము, అపుడు నీవు నీ యింటిలోనికి వచ్చి నీవును నీ కుమారులును లోపలనుండి తలుపుమూసి ఆ పాత్రలన్నిటిలో నూనె పోసి, నిండినవి ఒక తట్టున ఉంచుమని ఆమెతో సెలవియ్యగా, ఆమె అతని యొద్దనుండి పోయి తానును కుమారులును లోపలనుండి తలుపుమూసి, కుమారులు తెచ్చిన పాత్రలలో నూనె పోసెను, పాత్రలన్నియు నిండిన తరువాత ఇంక పాత్రలు తెమ్మని ఆమె తన కుమారునితో చెప్పగా వాడు - మరేమియు లేవని చెప్పెను. అంతలో నూనె నిలిచిపోయెను. ఆమె దైవజనుడైన అతని యొద్దకు వచ్చి సంగతి తెలియజెప్పగా అతడు - నీవు పోయి ఆ నూనెను అమ్మి నీ అప్పు తీర్చి మిగిలినదానితో నీవు నీ పిల్లలును బ్రతుకుడని ఆమెతో చెప్పెను." **II** రాజులు 4:1-7.

ఆమె ఒక విధవరాలు. ఒకప్పుడు ఆమెను పట్టుకొనిన బలమైన చేతులు ఇపుడు అచేతనంగా మరణం వల్ల చల్లబడిపోయాయి. ప్రేమ, అనురాగంతో కూడిన అతని స్వరం ఇపుడు మరణం వల్ల మూగబడిపోయింది. బల్లవద్ద ఒక ఖాళీకుర్చీ, పడకలో ఖాళీ, హృదయంలో లోతైన శూన్యం.

రోజులు సాగిపోయాయి. రాత్రుళ్ళు కన్నీళ్ళతో నిండాయి. శేషజీవితంలో ఇద్దరు కలిసి అనేది యిక ఉండదు. సాయంత్రాలు నెమ్మదయిన నడకలు లేవు, యౌవనం నాటి పాత జ్ఞాపకాలు లేవు; బాధను, గాయాన్ని, సహచరిని పోగొట్టుకొనుటలోని ఒంటరితనాన్ని ఎవరు కొలవగలరు?

ఆమె అప్పులతో ఉన్న విధవరాలు. ఫించనలేదు, సాంఘిక భద్రత లేదు, పదవీ విరమణజమలేదు. ప్రస్తుతానికి ఏ ఆధారము లేదు. భవిష్యత్‌కు ఆదాలేదు, లోభి అయిన ఆమె ఋణదాత దాహం తీర్చగలిగే మార్గం లేదు. ఆమె ఒక కొడుకును అతడు తన వద్ద ఉంచుకొనుటలో అతడు తృప్తి పడుటలేదు. ఇద్దరు కుమారులను ఋణం చెల్లించువరకు దాసులుగా కొనిపోవుటకు ఆమెను భయపెడుతున్నాడు.

ఆమె ఇంటివద్ద ఇంకా బిడ్డలు గల విధవరాలు. పిల్లలను సాకడం అనేది కష్టమైన శ్రమతోకూడిన అనుభవం. తల్లిదండ్రులిద్దరూ ఉన్న గృహంలో కూడా అనుదినం పిల్లల పెంపకమనేది అంత తేలికైన పని కాదు. ఇపుడు ఆమె ఒంటరిది. ఇద్దరి పాత్రను నిర్వర్తించుటకు శ్రమ పడుతున్న ఒంటరి తల్లి. తన కుమారులకు ఎంతో అవుసరమైన, బలమైన, శక్తియైన తండ్రి ప్రభావం పోయింది. తమ పిల్లలు పెరిగి పెద్దవారై తమ తమ జీవితాలు జీవించడం చూస్తున్న తల్లి దండ్రులు ధన్యులు.

ఆమె గొప్పవిశ్వాసం ఉన్న విధవరాలు. ప్రవక్తతో వాగ్వాదంలోకి దిగి ఉండేదే. ఎందుకంటే అతడు సూచించిన పరిష్కార మార్గం మానవ జ్ఞానమునకు విరుద్ధమైంది. అయినాగాని అతని మాట చొప్పున చేయుటకు ఆమె వెంటనే బయలుదేరింది. విశ్వాసమంటే అదే. దేవుని మాటను మాటగా తీసికొని ఆయన చెప్పినది చేయడమే. వాదనలేదు, వాగ్వాదం లేదు. 'ఆలోచిస్తాను, చూస్తాను, చేస్తాను"లు లేవు. అతి చిన్న విషయం. దేవుడు చెప్పిన దానిని చిన్నపిల్లలా విధేయత చూపడమే.

జీవితంలోని సెలయేరు ఎప్పుడూ మానవుని నిర్ణయాన్ని బట్టి పారదు. కొన్ని భయపడినట్టే ఊహించని, సిద్ధపడనవి జరుగుతాయి. అయినప్పటికి జీవితంలోని శ్రమలు విధవరాలి యొక్క స్థిరవిశ్వాసానికి జత కానేకాదు. "మన తండ్రియైన అబ్రహాముకు కలిగిన విశ్వాసము యొక్క అడుగు జాడలను బట్టి నడుచుచు" (రోమా 4:12) అనినట్లు ఈ విధవరాలు నడిచింది. ఆ విధంగా నడిచినట్లయితే పరలోక దీవెన అనే నూనె కొఱత లేనిదిగా కొనసాగిపోతుంది.

- ఫ్రేంక్ ఛెస్సర్

# యేసు ప్రభును గురించి బైబిలు పఠనం
## (A Bible Study about Jesus)

*Kerry Holton*

తప్పిపోయిన మన స్నేహితులను గూర్చి జాగ్రత్త తీసుకుంటాము. వారు నిత్యనాశనం అనుభవించాలని మనం కోరము. వారితో ఒక బైబిలు పఠనమును ప్రారంభించాలని కోరుతున్నాము. గాని మనం ఎక్కడ ప్రారంభించాలి? యేసు ప్రభుని గూర్చిన కథ చెబితే ఎలా ఉంటుంది? వాక్యమును కలిసిచదివి నీవు ముందుకు వెళ్తూండగా ప్రశ్నలు అడుగు.

యేసు ప్రభువు ఒక కన్యకకు జన్మించారు (మత్తయి 1:18-25).

ఆయన దేవుని కుమారుడు (మత్తయి 3:1825).

ఆయన అద్భుతాలు చేసారు (మత్తయి 1:2-6) యోహాను 20:30, 31.

ఆయన నీళ్లను ద్రాక్షరసముగా మార్చారు (యోహాను 2:1-11)

ఆయనకు సృష్టిపై అధికారము కలదు.

ఆయన ఒక అధిపతికుమారుని స్వస్థపరచెను (యోహాను 4:46-54).

ఆయనకు అంతరిక్షముపైన కాలముల పైన అధికారము కలదు (యోహాను 5:2-18)

ఆయనకు వ్యాధులపై అధికారం ఉంది.

అయిదు వేలమందికి ఆహారంపెట్టారు



(యోహాను 6:1-15)

మానవుని అవసరములు తీర్చుటకు ఆయనకు శక్తి ఉంది. గలిలయ సముద్రముపైన నడిచారు (యోహాను 6:16-21)

ఆయనకు సృష్టిపై అధికారం ఉంది.

ఆయన పుట్టు గ్రుడ్డి వానిని స్వస్థపరిచారు (యోహాను 9)

భౌతిక ఇంద్రియాలన్నిటి పై ఆయనకు శక్తి ఉంది.

ఆయన లాజరును మరణమునుండి లేపారు. (యోహాను 11:1-53)

ఆయనకు మరణముపై అధికారముంది.

ఆయన పాపరహిత జీవితం జీవించారు (హెబ్రీ 4:14-16).

ఆయన శిలువవేయబడ్డారు (మత్తయి 27:27-54).

ఆయన మృతులలోనుండి లేపబడ్డారు (మత్తయి 28:1-10)

ఆయన పరమునకు తీసికొని పోబడినారు (అపొ।।కా 1:6-11).


ఆయన తన అనుచరుల కొరకై మరల తిరిగి రానైయున్నారు (అపొ।।కా 1:11 యోహాను 14:1-3).

మనము యేసు ప్రభుని మనస్నేహితులకు పరిచయము చేసిన తరువాత, మిగిలిన విషయములను మాట్లాడే సమయం వచ్చింది. మత విషయంలో బైబిలు గ్రంథమొక్కటే మన అధికారము, మన మార్గదర్శకుడు ఎలా అయిందో మనం వారికి వివరించాల్సిఉంది. మన పాప సమస్య, రానున్న తీర్పులు, పాపమునకు తగిన శిక్షకు శిలువపై ఆయన చెల్లించిన రసుము ద్వారా యేసు ప్రభువు మనకు బదులు ఎలా అయ్యారో వీటిని మనం చర్చించాల్సిఉంది. మనము విధేయత, విశ్వాసము, పశ్చాత్తాపము, ఒప్పుకోలు, బాప్తిస్మములను గురించి తప్పని సరిగా మాట్లాడవలెను. ఆయన అందించిన రక్షణను మనము ఎలా అంగీకరించాలో దానిని ఈ విధంగా సూచించారు. మనము సంఘమును గురించి, ఆరాధన గురించి, క్రైస్తవ జీవితము గురించి చదువువలెను. అయితే ఈ అవసరతలన్నిటిని గురించి మనం మాట్లాడే ముందు, యేసు ప్రభుని గురించి మాట్లాడుదాం. "ప్రతిదినము దేవాలయం లోను ఇంటింటను మానక బోధించుచు, యేసే క్రీస్తని ప్రకటించుచుండిరి" (అపొ।।కా 5:42).

- కెర్రీ హాల్డన్

# యేసు ప్రభువు - ఆయన బోధ
## (Jesus and His Preaching)

*- Clarence Deloach. Jr.*



యేసు ప్రభువు ఆయన పరిచర్య ప్రారంభించినపుడు "ఆయన బోధిస్తూవచ్చారు". ఆయన మనకు మాదిరికరముగా నుండునట్లు మనం జాగ్రత్తగా ఆయన బోధను చదవాలి.

యేసు ప్రభువు బోధ కేవలం సత్యమును ఆవిష్కరించేది మాత్రమేకాదు. మానవుడు స్వతంత్రుడు కావడానికి అవుసరమైన సత్యమును తెలిసికొనుటయే ఆయన బోధలోని సారాంశము (యోహాను 8:32). గాని ఆయనకు సమీపంగా అనుసరిస్తే ఆయన ప్రసంగం ప్రజల నుద్దేశించిందని చూడగలం. అవికేవలం భక్తి పరమైనవి మాత్రమేకావు.

ప్రజలు ఎక్కడున్నా - దేవాలయాలలో (మత్తయి 21:23) సమాజమందిరాలలో (మత్తయి 4:23) అన్ని పట్టణాలు, పల్లెలగుండా (మత్తయి 11:1) గలిలయలో, యూదులు, అన్యజనుల భూభాగాలలో బోధించారు. ఆయన ఎక్కడ బోధించినా గాని ఆయన బోధలు, ఉపదేశాలు ఆయన మాటలు వినేవారి అవసరతలు, పరిస్థితులు సరిదిద్దేవిగా ఉన్నవి.

ప్రజలు ఎక్కడ ఉన్నారో యేసు అక్కడకు వెళ్ళారు. ఒక ఇంటిలో భోజనం జీవితంలోని గొప్ప సత్యాలు పంచుకోవడానకి అవకాశం కల్పించింది. కొందరు జన రద్దీ రహదారులపై నడిచారు, పల్లెబాటల వెంబడి వెళ్లారు. సమాజం మరచి పోవాలనుకునే వారి వద్దకు ఆయన వెళ్లారు. ఒక సభకు ప్రకటన చేయడంగాని, ఆహ్వానాలు పంపడం లాంటివి ఆయన చేయలేదు. ఆయన ప్రజల యొద్దకు వెళ్లారు. సామాన్య ప్రజలు ఆయనను ఆనందంతో ఆలకించారు. పని చేసే స్థలాలకు వెళ్లి తమ పని విడిచి పెట్టమని చెప్పారు. పేతురు, ఆంద్రేయ చేపలు పడుతున్నారు. మత్తయి సుంకం వసూలు చేస్తున్నాడు.

యేసు ప్రభువు ప్రజలతో మమేకమై పోయారు. ఆయన ఒక చిన్న పట్టణం నుండి వచ్చిన వడ్రంగి. గనుక సామాన్య ప్రజలు ఆయనతో కలిసిపోడానికి స్వేచ్ఛగా భావించేవారు. వారు అనుభవిస్తున్న గాయాలు ఆయన ఎరిగి అర్థం చేసికొన్నారు. వారి మధ్య అత్యాసక్తితో వినేచెవితో సంచరించాడు. వారి బాధ, భయం, కోరికలు విన్నారు. తండ్రులు, స్నేహితులు గోడు విన్నారు. మతాధికారులతో విభేదించారు, స్త్రీలతో సంభాషించారు. చివరకు పాపులతో కలసి భుజించారు.

యేసు ప్రభువు ప్రజల వ్యక్తి. మానవుని యెడల గౌరవం, దయ ఆయన బోధించారు. ఏ వ్యక్తిని అధిగమించడానికిగాని బంధించడానికి గాని ఆయన ఎపుడూ చూడలేదు.

ఆయనకు కొందరు ఇష్టపడే పరిస్థితులను ఆయన కొన్నిసార్లు సాహసించారు. ఇతరులకు బుద్ధిహీనునిగా, ఇంకా కొందరిని ధైర్యవంతుడైన ఉపాధ్యాయుడుగా కనిపించారు.

ఆయన బోధకేవలం ఉపదేశమేగాక సంబంధితమైంది. ఆయన మాదిరిని మనము అనుసరిస్తూ సత్యమునకు ప్రజలకు కట్టుబడి ఉందుముగాక.

- క్లేరెన్స్ డిలోచ్

## 10 WAYS TO FIND TIME TO READ YOUR BIBLE

1. Wake up 10 minutes early each morning and read.
2. Put a Bible portion under your pillow to read each night before sleep.
3. Talk less and you will have a few more minutes to read.
4. Keep a copy on hand at the telephone to read while you "hold".
5. Carry a copy of the Bible in your pocket or purse to read while waiting for doctors, non punctual people , etc.
6. Never go on a trip without your Bible.
7. Keep a copy in the glove compartment of your car.
8. Remember, a Bible in your hand is worth two on the table.
9. Turn the TV off and read to your children.
10. Read a verse or two at meal times when all the family is together.

**- Anonymous**

# క్రైస్తవ సంతోషమునకు పౌలు సూత్రాలు
# (Paul's Principles of Christian Happiness)

- ***William Woodson***

"ప్రభువైన యేసుక్రీస్తు కృప మీ ఆత్మతోనుండును గాక" (ఫిలిప్పీ 4:23).

ఇటీవల ఫిలిప్పీయులకు రాయబడిన పత్రిక చదవడం వల్ల సుందరమైన ఈ పుస్తకం జాగ్రత్తగా చదువుటకు సందర్భం వచ్చింది. దాని పుటలలో చాల గొప్ప విషయాలు చర్చించడం జరిగింది. పౌలు పుస్తకం ముగిస్తూ 4వ అధ్యాయంలో క్రైస్తవుల నిలకడకు, ఆనందమునకు సంబంధించి అనేక వచనాలు గుర్తుంచుకోడం లాభకరం. ఫిలిప్పీ 4వ అధ్యాయంలోని వచనాలలో వివరాలు గమనించవచ్చు. ఆ సూత్రాలు ఈ క్రింది విధంగా ఉన్నవి :

మృదుత్వము, సహనము నిర్ణయించుట - 5వ

కొంచెం స్వార్థమును అదుపులో ఉంచుకోవడం, ఇతరుల కోసం కొంచెం ఆలోచించడం "సహనము" అనుపదంలో ఇమిడి ఉన్నవి. ప్రభువుకు సమీపంగా ఉండుటే ఇట్టి క్రైస్తవ కృపకు ఆధారం.

అధికమైన చింతను మానుటకు ప్రార్థన అభ్యాసము అవుసరం (6వచ). 'జాగ్రత్తగా' అయినా 'ఆతురంగా' అయినా దేనిని గురించి అయినా అనే తలంపు ఆత్మయొక్క ఐక్యతను, ఏకత్వమును ముక్కలు చేస్తుంది. ప్రార్థన, విజ్ఞాపన, కృతజ్ఞత, విన్నపము అను ప్రార్థన యొక్క నాలుగు భావాలు మన అవసరతలు సమకూర్చే, సమకూర్చగల దేవుని చేరుటకు మార్గాలు.

దేవుని సమాధానము ఆయన ప్రజలకు కోరడం. (7వ వచ) "కాయు" లేదా 'సంరక్షించు' అనుపదము క్రైస్తవ హృదయానికి మనసుకు అందుబాటు చేయబడిన దేవుని శక్తిని సూచిస్తుంది. సమస్యలనెదుర్కొనుటలో దేవుని ప్రజలు ఒంటరిగను బలము లేకుండగను లేరు. వారిని కాపాడుటకు, సహాయ పడుటకు దేవుని బలము వారికి తప్పక ఉంది.

దేవుని చిత్తములో ఉండుట ఒకరి తలంపులకు నడిపింపు, అదుపు (8వ). ఈ వచనంలోని ప్రత్యేకతలు (సత్యము, మాన్యము, న్యాయము, పవిత్రత, రమ్యము, ఖ్యాతి, ధైర్యము, ఘనత) అనునవి మనసులోనికి హృదయంలోనికి ప్రవేశించి

వాటిని నింపే తలంపులకు ద్వారపాలకుల వంటివి. ఈ ద్వార పాలకులను కలిగి ఉండడంలో ఏమిటి అనేది ఆహ్వానించ దగినది. ఏమి కాదు అనేది తిరస్కరించ దగినది.

9వ వచనంలో సరియైన నడిపింపుతో కూడిన ప్రవర్తన, మాదిరి గురించి చెప్పబడింది. దేవుని నుండి వచ్చిన నడిపింపువల్ల, తమజీవితాలలో దేవుని చిత్తమునే మాదిరిగా చేసికొనిన వారి మంచి మాదిరి వల్ల ఒకడు ఏవిధంగా జీవించాలో నేర్చుకుంటాడు. ఒకని క్రైస్తవ జీవితంలో ఈ జీవిత స్వభావాలు నేర్చుకోవాలి అలవరుచుకోవాలి.


ఇతరులు పరిగణింపబడి సహాయ పడ్డారు. 10వ వచనం. ఒకరి స్వంత అవసరతలు తీర్చుకొనుట, లక్ష్యం చేయుట న్యాయసమ్మతమే, గాని తమను గురించే ఆలోచించుకొనే స్వార్థపరమైన ప్రమాదం ఉంది. తమను గురించి ఆలోచినస్తూ ఇతరులకు పరిచర్య చేసే విషయం కూడా ఆలోచించి సమతూకం కలిగి ఉంటే సంతోషం నిలుపుతుంది కొనసాగిస్తుంది.

11వ వచనం మనసు జీవితం సంతృప్తి కలిగి ఉండుటకు నేర్పుతుంది. ఒక జీవితం యొక్క ఆటుపోట్లకు తట్టుకోగలిగే అంతరంగిక బలం వృద్ధి చెందడం ప్రతిరోజు ఆనందమేకాదు, ప్రతిరోజూ దిగులేకాదు, జీవితాన్ని గూర్చిన అవగాహన బలమైనది, జీవితం ఆశావహమైందని, బలమైందని గత, వర్తమానాల దీవెనలు తెలసినది అని జీవితమును గురించిన దృక్పథం ఈ ఆంతరంగిక బలం కొనసాగునట్లు చేస్తూ జీవితాన్ని భవిష్యత్‌లోకి నడిపించును.

చివరగా ఒకడు దేవుని కృపపైన ఆధారపడునట్లు నేర్చుకోవాలి. 23వ వచనం. క్రైస్తవుని విషయంలో అవుసరమైన వరుస చర్యలు ఉన్నాయి. ప్రేమ, దయ, దేవుని కృప కూడా క్రైస్తవుని జీవితంలో, జీవితం కొరకు ఉన్నవనే జ్ఞానం కలిగి ఉన్నారు.

క్రైస్తవ స్థిరత్వం, జీవితంలో ధైర్యం అనే ఇతర సిద్ధాంతాలుకూడా ఈ ప్రాముఖ్యమైన అధ్యాయంలో ఉన్నవి. ఈ గ్రంథం రాసేటపటికి రోమాచెరసాలలో ఉన్న పౌలు యొక్క విశ్వాసము, అతని ఆత్మయొక్క బలమును గురించి ఈ పుస్తకమే ఒక సుందరమైన వివరణిచ్చింది. పౌలు యొక్క అట్టి జీవితము వంటి, ఈ పుస్తకం కలిగించినట్టి గొప్ప అంశాల వంటివి సంతోషమును, దేవుని సేవలో ప్రయోజనములనైన వాటిని పొందుటకు ఈ పుస్తకము ఆధారము.

**- విలియమ్ ఫ్రడ్మన్**



# తెరువబడిన లూదియ హృదయం

## (Lydia's open Heart)

*- Maxie B. Boren*

"విశ్రాంతి దినము గవిని దాటి నది తీరమున ప్రార్థన జరుగుననుకొని అక్కడికి వచ్చి కూర్చుండి, కూడివచ్చిన స్త్రీలతో మాటలాడు చుంటిమి. అప్పుడు లూదియ యను దైవభక్తిగల యొక స్త్రీ వినుచుండెను. ఆమె ఊదారంగు పొడిని అమ్ము తుయతైర పట్టణస్థురాలు. ప్రభువు ఆమె హృదయమును తెరచెను గనుక పౌలు చెప్పిన మాటలయందు లక్ష్యముంచెను" (అపొ॥ కా॥ 16:13-15).

అపొ॥ కా॥ 16:13-15లో లూదియ అనబడిన ఒక స్త్రీ మార్పు చెందిన విధం తెలుపబడింది. అపొస్తలుడైనపౌలు, (సీల, లూకా, తిమోతీలతో కలసి) తన రెండవ మిషనరీ ప్రయాణంలో క్రీస్తుసువార్తను బోధించే ఉద్దేశ్యంతో ఫిలిప్పయి పట్టణానికి వెళ్ళాడు. అక్కడ ఉండగ ఒక సబ్బాతు దినాన పౌలు అతని సహచరులు నదితీరమున ప్రార్థించుకొనుటకు వెళ్లారు. లూదియ అనబడిన ఒక స్త్రీతో పౌలు మరికొందరు స్త్రీలు కూడా అక్కడ సమావేశమయ్యారు. ఆమె తుయతైర పట్టణస్థురాలు, ఊదారంగు పొడిని అమ్మునది. గనుక ఆమె ఫిలిప్పయిలో తప్పనిసరిగా వ్యాపారం నిమిత్తమే ఉన్నది అనేది స్పష్టం. దేవుని యందలి ఒక విశ్వాసిగాతప్పని సరిగా ఆమె ఇతర విశ్వాసులతో పరిచయం కలిగి ఉంది. వారితో పాటే ఈ ప్రార్థనా స్థలానికి వెళ్ళింది. అక్కడ ఆమె, మరికొందరు పౌలును అతని సహాయకులను కలిసికొన్నారు. సువార్త ప్రకటింపబడగా విన్నారు. దేవుడు యేసుక్రీస్తు ద్వారా మహాకనికరముతో అందించిన రక్షణ సందేశమును వినిన తరువాత, లక్ష్యముంచుటకు దేవుడు ఆమె హృదయమును "తెరచెను" అని బైబిలు చెబుతుంది. దేవుని వాక్యమును నేర్చుకొనిన ఫలితంగా ఆమెయు ఆమె ఇంటివారును బాప్తిస్మము పొందిరి. కొందరు మత అధ్యయనం చేసేవారు లూదియ హృదయము తెరవబడుటను గురించి తప్పుగా భాష్యం చెప్పారు- ఎలాగంటే- "తిన్నగా అతిశక్తివంతమైన రీతిగా దేవుడే "తెరువబడుట" అనే కార్యాన్ని లూదియ ఇష్టానికి ప్రమేయం లేకుండా చేసాడు అని. ఇది తప్పుడు అభిప్రాయము.

దేవుని చిత్తమునకు లూదియ

తనంతట తానే పౌలు బోధించినపుడు బాధ్యత చూపింది అనేది సత్యము. 14వ వచనము దానిని స్పష్టంగా చెబుతుంది. లూదియ 'విన్నది' పౌలు, ఆతనితో నున్నవారు చెప్పినది. సువార్తను స్వీకరించే తత్వం వల్ల బైబిలు ప్రభువు ఆమె హృదయం తెరచినట్లు వ్యక్తీకరించింది. ఫరోహృదయం దేవుడు 'కఠిన' పరచెను అనే అంశం బైబిలు మనకు చెబుతున్నపుడు కూడా ఇదే భావముతో మనము అర్ధము చేసికొన వలెను. ఆతని ఇష్టానికి వ్యతిరేకంగా దేవుడు ఫరో హృదయాన్ని కఠినపరచలేదుగాని ఆతడు తన స్వంత హృదయాన్ని కఠిన పరచుకొనెను (నిర్గమ 7:3; 13, 14; 7:22, 8:15, 32, 9:34, I సమూయేలు 6:6). అసలు సిద్దాంతం ఇది: దేవునికి వ్యతిరేకంగా ఆమె/ ఆతను స్వంత హృదయాన్ని కఠిన పరచుకొన్నపుడు సర్వ శక్తుడైనవాడు ఆజ్ఞాపించునదేమంటే అట్టి వ్యక్తి హృదయం కఠిన పరచబడును; కాని మరోవైపు ఎవరైతే ఆమె/ఆతని హృదయం తెరువబడునట్లు దేవునిని ఆయన చిత్తమును స్వీకరించి విధేయులవుతారో అట్టి వ్యక్తుల హృదయం తెరువబడుతుంది. దేవుడు ఎపుడు కూడా ఆమె/ఆతని ఇష్టానికి విరుద్ధంగా arbit rarily లేదా తిన్నగా 'తెరవడం' గాని 'కఠినం' చేయడంగాని చేయరు.

లూదియ దేవుని ఇష్టాన్ని నెరవేర్చాలనే వ్యక్తి. పౌలు, ఆతని సహచరుల సువార్త ప్రకటన ద్వారా ఆయన చిత్తమేమిటో తెలిసికొన్నది. దానికి విధేయత చూపినది. బాప్తిస్మము పొందుట ద్వారా తన ప్రభువుకు విధేయురాలైంది. మత్తయి 28:18, 19, మార్కు 16:15, 16 లో యేసు ప్రభువు ఏమి బోధించారో చదువు. లూదియ సువార్త విని స్వీకరించిన భావమునే ప్రభువు ఆమె హృదయం "తెరచారు." ఇట్టి సిద్ధాంతమే మత్తయి 7:7, 8; అపొ౹౹కా 13:44-46, 17:11, 12; యాకోబు 4:6-8 మున్నగు వాటిలో ఉన్నది. మనము మన హృదయాలు దేవునికి తెరిస్తే మన హృదయాలు తెరువబడతాయి. మనము ఆయనకు సమీపంగా వెళ్తే ఆయన మనకు సమీపంగా వస్తారు. గాని మన హృదయాలు దేవుని వైపు కఠిన పరచుకుంటే మన హృదయాలు కఠిన పరచబడతాయి. మనము మన వీపు ఆయన వైపు తిప్పితే ఆయన నుండి నడిచిపోతే ఆయన అట్టి "చర్య క్రియ"కు మనలను విడిచిపెట్టేస్తారు. రోమా 1:20-28 చదువు.

-మేక్సీ బోరిన్



# మన ముఖ్యమైన పని
# (Our Chief Work)

***- David Pharr***

ప్రపంచమంతటికి సువార్తను ప్రకటించుట సంఘము యొక్క కర్తవ్యము. సంఘ సభ్యునిగా ఈ కర్తవ్యంలో నీకు కూడా భాగం ఉంది.

మత్తయి 28:18-20; మార్కు 16:15,16; లూకా 24:47 చదువు. ఈ వాక్యాలు సువార్తను ప్రజలందరికి తీసికొనిపోవలెననే యేసు క్రీస్తు ప్రభువు యొక్క ఆజ్ఞ ఈ భాగాలలో ఉన్నందు వల్ల ఈ భాగాలు తరచు "గొప్ప ఆజ్ఞ"గా పిలువబడుతున్నవి.

ఈ ఆధునిక కాలంలో సంఘము ఈ ఆజ్ఞను కొనసాగించుటలో విఫలమౌతున్న దనేది స్పష్టము. దీనికి మన సంజాయిషి ఏమైనప్పటికి చేయవలసినదంతా చేయబడుటలేదనేది స్పష్టము.

సంఘము మన దేశంలోను విదేశాల లోను సువార్తను ప్రకటించుటలో ముందుకు కొనసాగునట్లు ఇది మనలో గొప్ప ఉత్సాహం తేవాలి. ఇతరులకు బోధించుటలో విఫలత యొక్క విపత్కర పరిణామాన్ని అపోస్తలుడైన పౌలు గుర్తించి ఇలా అన్నాడు : "సువార్తను ప్రకటించని యెడల నాకు శ్రమ" (I కొరింధి 9 : 16). గాని అపోస్తలులు, బోధకులు మాత్రమే బోధించుటలో నిమగ్నమైన క్రైస్తవులు కాదు. అపొ॥ కా 8:1-4 లో సంఘములోని సభ్యులు హింస ద్వారా తమ గృహాల నుండి తరిమి వేయబడ్డారు. గాని 4వ వచనంలో "చెదరిపోయినవారు సువార్త వాక్యమును ప్రకటించుచు సంచారము చేసిరి" అని చెప్పబడింది. వారందరు ఇతరులకు క్రీస్తును గూర్చి చెప్పుటలో వారు మునిగి యున్నారని ఇది తెలియజేస్తుంది.

అపొ॥ కా॥ 20:20లో బోధ అనేది బహిరంగంగా, ఇంటింటికి జరిగినట్టు తెలుస్తుంది. తక్షణమే సువార్త చాలమందికి వ్యాప్తి చెందే మార్గాలు అనేకం ఉన్నాయి. (పత్రికలు, రేడియోలు, టెలివిజన్‌లు మున్నగునవి. అయినప్పటికి ఇతరులకు వ్యక్తిగతంగా బోధించుటకు వ్యక్తిగత క్రైస్తవుల అవసరతకూడా ఉన్నది.

సంఘము యొక్క వృద్ధిపై క్రొత్త నిబంధనలో గొప్ప ప్రాధాన్యత ఉంది. అపొ॥ కా 2:41, 47; అపొ:కా; 5:14). ఈ దినం సంఘముయొక్క అభివృద్ధికి మనందరం కలుగచేసికొని పనిచేయాలి. మనందరం

సంఘాభి వృద్ధికోసం ప్రార్థించాలి. క్రీస్తు శరీరమునకు ఒక విలువైన ఆత్మవచ్చి చేరిన ప్రతీసారి మనమందరం ఆనందించాలి.

అందరు ఒకే విధమైన శిక్షణ, ఒకే విధమైన తలాంతు కలిగి ఉండరు. ఇతరులకు కలిగియున్న సమర్థతలన్నీ నీకు లేవని నీవు నేరస్తునిగా బాధపడకూడదు. ఉదాహరణకు అందరూ మిషనరీలుగా విదేశాలకు వెళ్లలేరుగాని మిగిలినవారు ఇంటివద్ద ఉండి తగిన ఆర్థిక సహాయం అందించవచ్చు. అందరూ ప్రసంగ వేదిక నుండి బోధించలేరుగాని అలా ఎవరు చేస్తున్నారో వారిని సమర్థిస్తూ ప్రోత్సహించాలి. భర్త బోధించుటకు బయటకు వెళ్లినపుడు భార్య ఇంటివద్ద ఉండి బిడ్డలను సంరక్షించుకోవాలి. అతడు బోధించుటకు వెళ్లునట్లు సహకరించి ఆమె సువార్త ప్రకటించుటలో సహాయపడచాలి. ఒకరికొకరు సహకరించుకొనుటవల్ల అవసరమైన పని చేయబడుతుంది.

మనలో ప్రతి ఒక్కరుకూడా ఇతరులకు ఎలా బోధించాలో అనే విషయం నేర్చుకోవడం చాల ప్రాముఖ్యం. అపుడు అవకాశం వచ్చినపుడు సిద్ధపడి ఉండగలం.

సంఘము ఎల్లపుడు బోధించే సంఘముగా ఉండాలి అంటే సంఘ సభ్యులు బోధించుటకు ఆతురత కలిగి ఉండాలి. మనలో ప్రతిఒక్కరు క్రీస్తునందు రక్షణ ఆశీర్వాదమును అనుభవించుచున్నాము. మన జీవితాల యెడల దేవుని చిత్తమును నేర్చుకొనుటకు మనకు అవకాశం ఈయబడింది. సువార్తను బంధువులతో, స్నేహితులతో, పొరుగువారితో, సర్వ ప్రపంచంలోని ప్రతి వ్యక్తితో పంచుకొనుటకు మనము ఏమి చేయగలమో దానిని చేయుట ఇపుడు మన కర్తవ్యమై యున్నది.

ఆత్మల సంపాదన కోసం చేయు ప్రతి ప్రయత్నం కోసం ప్రార్థించుటకు జ్ఞాపకముంచుకో. మిషనరీల కొరకు ప్రార్థించు. గృహాలలో బోధించుటకు చేయు ప్రతిస్థానిక ఏర్పాటుకొరకు ప్రార్థించు. బహిరంగంగా సువార్తను ప్రకటించు బోధకుల కోసం ప్రార్థించు. నీవు చేరుకోవాలని చూస్తున్న తప్పిపోయిన ఆత్మలకోసం ప్రార్థించు. నీ ఆసక్తిని నీవు కోల్పోకుండునట్లు, ఇతరులను క్రీస్తునొద్దకు నడిపించుటలో నీవు సమర్థవంతుడవుగా నుండునట్లు నీకోసం ప్రార్థించు.

నీవు వారిని వ్యక్తిగతంగా ఎరిగినా ఎరుగకపోయినా ప్రపంచ మంతటిలో సమర్పణ కలిగి మిషనరీలుగా పనిచేస్తున్న స్త్రీ, పురుషుల కోసం ప్రార్థించు. సవాలును ఎక్కువమంది అంగీకరించులాగున సహోదరులువారిని సమర్థించి ప్రోత్సహించులాగున ప్రార్థించు.

**-డేవిడ్ ఫార్**

దేవుని వాక్యము

# కీర్తనల గ్రంథ అవలోకనము

## (Perspective From Psalms)

- Tom Holland

ప్రోత్సాహకరమైన ప్రాచీన కీర్తనలు తరచుగా క్రొత్త నిబంధన గ్రంథములో ఉదహరించడం యుక్తమైనది. ఈ విషయాన్ని ఎవరైన అనుమానిస్తే వారు కీర్తనల గ్రంథము చదవాలి.

కీర్తనలు రచించినపుడు ప్రజలు తీవ్రమైన బాధను అనుభవిస్తున్నారు. శ్రమ అనుభవించే వ్యక్తిని పరిశుద్ధాత్ముడు వాడుకొని ఆతని ద్వారా జీవితానికి అవుసరమైన కొన్ని గొప్ప పాఠాలు బయలుపరచారు. 20వ శతాబ్దమునందలి సాంకేతిక అభివృద్ధిగాని, సమాచార విప్లవముగాని ప్రజలు శారీరకంగా కలవరం, ఉద్వేగం, ఆత్మీయంగా బాధింపబడడం అనే సత్యాన్ని మార్చలేకపోయాయి. నీవుకూడా కొన్ని సందర్భాలలో "వృషభములు అనేకములు నన్ను చుట్టుకొని యున్నవి, భాషాను దేశపు బలమైన వృషభములు నన్ను ఆవరించి యున్నవి, చీల్చుచును గర్జించుచునుండు సింహము వలె వారునోళ్లు తెరచుచున్నారు" (కీర్తనలు 22:12-13) అని తలంచి ఉండి ఉండవచ్చు.



దుష్టులు ప్రబలుట మంచివారు బాధింపబడుట అనే స్థిరమైన కలవరపరచు సమస్య దావీదు కాలంలోను ఈనాటిలాగే ఉన్నది. అపుడే జీవితము ఎంత అసత్యము అని దావీదు తన నమ్మకాన్ని ఇంచుమించు కోల్పోయాడు (కీర్తన 73).

బాధగురించిన ఏహ్యమైన ఈ సమస్య దేవుని ఉనికిని తిరస్కరించే కొందరి బలమైన వాదన. దావీదువలె మనము కూడా జీవిత సమస్యను పరిష్కరించి నిత్యత్వము గురించిన దర్శనమునకు కీర్తన 73:17 చదువు.

భూమిపైన దుష్టుల జీవితము కొద్దిపాటిది అస్థిరమైనది.

ఎంత స్థిరుడైనను ప్రతివాడును కేవలము వట్టి ఊపిరివలెనున్నారు (కీర్తనలు

39: 5,11). దేవుని ప్రజలు యెహోవా కొఱకు కనిపెట్టుకొని యుండుటకు నేర్చుకొన వలెను. "యెహోవా కొఱకు కనిపెట్టుకొని యుండుము, ఆయన మార్గము ననుసరించుము, భూమిని స్వతంత్రించు కొనునట్లు ఆయన నిన్ను హెచ్చించును". (కీర్తనలు 37:34).

దేవుని యొక్క ప్రేమగల రక్షణ, కటాక్షములు గమ్యమును సంగ్రహిస్తుంది. మనసును సవాలు చేస్తుంది, కీర్తనల గ్రంథమును జాగ్రత్తగా చదువు. సహనముతో కూడిన దేవుని ప్రేమ కీర్తనల గ్రంథమునుండి దేవుని ప్రజల యొద్దకు ప్రవహిస్తుంది. (కీర్తనలు 136). నిశ్చయముగా "గుండె చెదరిన వారిని ఆయన బాగుచేయువాడు, వారిగాయములు కట్టువాడు'' (కీర్తనలు 147:3).

దేవుని మంచితనము, ఆయన మహోన్నతత్వము, ఆయన అధికారము, ఆయన మహిమ, ప్రజలతో ఆయన మమేకం, ఇవన్నీ మానవుని గుర్తింపునకు, గౌరవానికి కారణమై దేవుని యదార్థంగా స్తుతించునట్లు చేసినవి. ఈ 150 పద్యాలుద్వారా "సకల ప్రాణులు యెహోవాను స్తుతించునుగు గాక, యెహోవాను స్తుతించుడి" (కీర్తనలు 150:6) అని ముగింపబడ్డాయి.

**-టామ్ హాలెండ్**


## TODAY

Outside my window, a new day I see,
And only I can determine what kind it will be.
It can be busy and sunny, laughing and gay
Or borning and cold, unhappy and gray.
My own state of mind is the determining Key,
For I am only the person I let myself be.
I can be thoughtful and do all I can to help,
Or be selfish and think just of myself.
I can enjoy what I do and make it seem fun,
Or gripe and complain and make it hard on someone.
I can be patient with those who may not understand,
Or be little and hurt them as much as I can.
But I have faith in the Lord, and believe when I say;
I personally intend to make the best of each day.

**- Author Unknown**

# పరిశుద్ధ గ్రంథము
## (The Bible)

*- Dalton Key*



ప్రపంచమంతటిలో బైబిలు మాత్రమే చాల ఉత్తమమైన గ్రంథము. దానికి మన భక్తి, గౌరవము, ప్రేమ, విశ్వాసము, నమ్మకము, వినయము మన సంపూర్ణ విధేయత ఇవ్వదగినది. బైబిలు లేకుండా మనము నిస్సహాయులము. ఉద్దేశ్యం లేకుండా, పటము లేకుండా మార్గదర్శి లేకుండా నిత్యత్వపు బాటలో పయనిస్తున్న దేశదిమ్మరులము. దేవుని గ్రంథమైన బైబిలు లేకుండా మనకు దేవుని న్యాయము, చిత్తము, ప్రేమ నిత్యత్వపు ఉద్దేశ్యములనుగురించి ఏమియు తెలిసి ఉండేవి కాదు; క్రీస్తు యొక్క యాగము, రక్తము, విజ్ఞాపన, కాపుదలను గూర్చి అవివేకులముగా ఉండేవాళ్లం; మన పాపము, రక్షణ అవసరత, నిత్యత్వ స్వభావము, గమ్యములను గురించి ఏమీ తెలియని వారముగా ఉండేవాళ్లం.

దేవుడు మానవునికి బయలుపరచిన నిత్యత్వము యొక్క పేజీలలో 'బైబిలు' అనుపదము కనబడదు. దేవుని గ్రంథము ధర్మ శాస్త్రముగా (కీర్తన 119:97; యాకోబు 1:25 వాక్యముగా (119:11) సత్య వాక్యముగా (II తిమోతి 2:15, దేవోక్తులుగా (I పేతురు 4:11) లేఖనములుగా (2 తిమోతి 3:16) II పేతురు 3:16, అ॥పొ॥కా

17:11) బోధగా (II యోహాను 9, II తిమోతి 4:2,3;) మరియు సత్యముగా (యోహాను 8:32; 17:17) చెప్పుకుంటుంది. ఒక ఖడ్గముగా (ఎఫెసి 6:17) అగ్నిగా (యిర్మీయా 23:29) సుత్తిగా (యిర్మీయా 23:29) ఒక విత్తనముగా (లూకా 8:11) ఒక దీపముగా (కీర్తనలు 119:108) మరియు వెలుగుగా (కీర్తనలు 119:105) చెప్పుకుంటుంది.

బైబిలు "మృతమైన లేఖ" కాదు. హెబ్రీ గ్రంథ కర్తను బట్టి దేవుని వాక్యము చురుకైనది వాడియైనది (హెబ్రీ 4:12). ప్రపంచములు దేవుని వాక్యము వలన నిర్మాణమైనవి (హెబ్రీ 11:3) ఆకాశములు కలిగినవి (కీర్తనలు 33:6). బైబిలు నెమ్మది కలిగించును (కీర్తనలు 119:56) కనును (యాకోబు 1:18) కడుగును. (యోహాను 15:13) పవిత్ర పరుచును. ( I పేతురు 1:22) మార్చును (కీర్తనలు 19:7) రక్షించును. (అ॥పొ కా॥ 11:14; యాకోబు 1:21) గుచ్చును. (అ॥కా॥లు 2:36) కోయును (హెబ్రీ 4:12) తీర్పుదినమందు మనకు తీర్పు తీర్చును.

బైబిలు ఏదైనా ఒక మానవ నిర్మితమైన పుస్తకము సిద్ధాంతమువలె గాక అది యదార్థమైనది (కీర్తనలు 19:7). దేవుని నోటనుండి దైవావేశము వలన కలిగినది (II తిమోతి 3:16;17; I కొరింథీ 2:10-13). స్వభావములో నిత్యమైనది (మత్తయి 24:35; I పేతురు 1:24, 25). మనుష్యుల పుస్తకాలు ప్రజల ఇష్టాన్ని బట్టి వాటి పలుకుబడి పెరుగుతుంది, తరుగుతుందిగాని 'బైబిలు' మాత్రం సంవత్సరములన్నిటా 'అధికంగా అమ్ముడయిన' గ్రంథ స్థానము అలాగే నిలుపుకొనుచున్నది. మిగిలిన గ్రంథాలు తరుచుగా పునశ్చరణ జరుపుబడుతూ ఉంటాయి గాని బైబిలు ప్రతి అక్షరము యదార్థము, కాలానుగుణము. అనాది కాలములో దైవావేశముతో రచింపబడినట్టే ఈరోజు కూడా అలాగే ఉంది. దాని ఆవేశ రచనాకాలమునాడు ఉన్నట్టే ఈరోజుకూడా అలాగే ఉంది.

బైబిలును గూర్చి వివిధ అభిప్రాయాలు ఉన్నవి. కొందరు దానిని తిరస్కరించారు, కొందరు దానికి వ్యతిరేకంగా యుద్ధంచేసారు, కొందరు దానిని నిర్లక్ష్యం చేసారు, కొందరు దానిని ప్రేమిస్తారు, కొందరు జ్ఞప్తి ఉంచుకుంటారు, గౌరవిస్తారు. యెహోయాకీములాగ చాలమంది దానిని కాల్చివేయుటకు ఇష్టపడతారు, దావీదు వలె మరికొందరు దానిని దినమెల్ల ధ్యానించుటకు ఇష్టపడతారు. (యిర్మియా 36: 23; కీర్తనలు 119 : 97). అయితే బైబిలు పట్ల నీ దృక్పథమేమి?

-డాల్డన్ కీ

# బైబిలు దేవుని నుండి కలిగినది

## (The Bible is from God)


*- E. Claude Gardner*

దేవుడైన యెహోవా నిత్యమున్నవాడు, నిత్యము నిలచి ఉండే సజీవుడైన దేవుడు దేశాలను, కుటుంబాలను, వ్యక్తులను ప్రభావితం చేసి నడిపించుటకు ఇపుడు కూడా జీవిస్తున్నారు. దేవుడు మృతుడుకాడు గాని ఆయన ఎప్పటికి సజీవుడే. రెండు గ్రంథాల ద్వారా దేవుడు తనను తెలియజేసుకొన్నాడు- 'సృష్టి' అనే గ్రంథం, గ్రంథాలకు గ్రంథమైన బైబిలు గ్రంథం. విశ్వాన్ని అందలి సృష్టిని గమనించినపుడు మనము చూస్తున్నదంతా ఒక సృష్టికర్త ద్వారా కలిగినది అని మన పరిశీలన ద్వారా లేఖనాల ద్వారా గ్రహించగలం. అవన్నియు కూడా ఒక బలమైన దేవుని చేతిపనియై ఉన్నవి. దేవుని కుమారుడైన యేసు సృష్టికి కర్త. "సమస్తమును ఆయన మూలముగా కలిగెను" (యోహాను 1:3). అపొస్తలుడైన పౌలు సృష్టిని యేసుకు ఆపాదిస్తూ ఇలా రాస్తున్నాడుః "ఆకాశమందున్నవియు, భూమియందున్నవియు, దృశ్యమైనవిగాని, అదృశ్యమైనవిగాని అవి సింహాసనములైనను, ప్రభుత్వములైనను అధికారములైనను సర్వమును ఆయనయందు సృజింపబడెను, సర్వమును ఆయన ద్వారాను ఆయన కొఱకును సృజింపబడెను" (కొలస్స 1:16). ప్రకృతి దేవుని యొక్క సంపూర్ణ పటాన్ని బహిర్గతం చేయలేదు, గనుక ఆయన గుణగణాలు, మానవుని యెడల ఆయన లక్ష్యాలు బైబిలు గ్రంథం ద్వారా ఆవిష్కరింపబడ్డాయి. పాత, క్రొత్త నిబంధనలు రెండింటియందును దేవుడు మంచివాడుగా, దయగలవాడుగా, దీర్ఘశాంతుడుగా బయలు పరచబడ్డాడు. గాని మనలను లెక్క అప్పచెప్పునట్లు చేసి మన నుండి విధేయత కోరుతున్నారు. బైబిలులో దేవుడు చాలా స్థలాలలో ప్రత్యక్షమయ్యాడు, వాటిలో ఒకటి పాత నిబంధనలోని నహూము ద్వారా "యెహోవా దీర్ఘ శాంతుడు, మహాబలము గలవాడు, ఆయన దోషులను నిర్దోషులుగా ఎంచడు.... యెహోవా ఉత్తముడు, శ్రమదినమందు ఆయన ఆశ్రయదుర్గము, తనయందు నమ్మకముంచిన వారిని ఆయన ఎరుగును.... యెహోవా రోషముగలవాడై ప్రతికారము చేయువాడు" (నహూము 1:3, 7,2) అని బయలుపరచబడ్డాడు.

బైబిలులో చెప్పబడిన రీతిగానే దేవుడున్నాడు అని ఇపుడు ఒక నిర్ణయానికి

వచ్చినవారు దేవుడు తన చిత్తాన్ని తన వాక్యము ద్వారా బయలు పరచాడనే సత్యం అంగీకరించాలి. ఒకడు సర్వజ్ఞాని అయిన నిత్యుడైన దేవుని నమ్మిన యెడల ఆయన దైవ ప్రత్యక్షతను ఇచ్చునని ఇస్తారని కూడ నమ్మవలసి ఉంది. అది మానవులను సరియైన జీవితములో నడిపించుటయేగాక పాపములనుండి విమోచన ఎలా, మనకంటే ఘనుడైన ఒకనిని ఎలా ఆరాధించాలో తెలుపుతుంది. "దేవుడు తన కుమారుని ద్వారా మాటలాడెను" (హెబ్రీ 1:1,2) అనేది వాస్తవమే. యేసు అపొస్తులుల ద్వారా, సేవకుల ద్వారా మాట్లాడారు. ఆయన దైవత్వమునుగురించి, సంఘము గురించి రక్షణ ప్రణాళిక, శిలువ ద్వారా కృప, నిత్యత్వములను గురించి ఆయన సత్య సందేశమును బయలుపరచుటకై వారు పరిశుద్ధాత్మతో నింపబడినారు. ఆయన పరమునకు వెళ్లుటకు కొద్ది దినములు ముందుగా భూమిమీదనుండగానే' ఆదరణ కర్త అనగా పరిశుద్ధాత్మను తన అనుచరులకు వాగ్దానం చేసారు. పరిశుద్ధాత్మ "(ఆయన) సమస్తమును మీకు బోధించి నేను మీతో చెప్పిన సంగతులన్నిటిని మీకు జ్ఞాపకము చేయును'' (యోహాను 14:26) అని చెప్పారు. ఆయన ఇంకా ఇలా వాగ్దానం చేసారు, పరిశుద్ధాత్మ అనగా "సత్యస్వరూపియైన ఆత్మ" మిమ్మును "సర్వ సత్యములోనికి నడిపించును" (యోహాను 15:13). బైబిలు రచయితలు మానవులు రాసినట్టు రాయలేదుగాని పరిశుద్ధాత్మ ద్వారా నడపబడిన వారై రాసారు. వారు దైవావేశము వలన రాసారు. (దైవావేశములన కలిగిన సందేశము). అది వారి సహజ తలాంతువల్ల కాక దానికి అతీతమైన దానివల్ల రాసారు. "దైవావేశమువలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పుదిద్దుటకును, నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమై యున్నది "(II తిమోతి 3:16,17) అని చెప్పుటలో అపొస్తులుడైన పౌలు లేఖనాలు రాయుటలో దేవుని నడుపుదల ఉన్నది అని స్పష్టం చేస్తున్నాడు. బైబిలు దాని సిద్ధాంతాలన్నీటిలో, చరిత్రకు సంబంధించిన వాస్తవాలలో, భౌగోళిక, శాస్త్రీయ సత్యాలన్నీటిలో ఖచ్చితమైనది. II పేతురు 1:21, I పేతురు 4:11 చూడు).

బైబిలు యొక్క దైవ స్వభావాన్ని చాల సంఘటనలు బలపరిచాయి. వాటిలో ఒక ప్రధానమైనది ప్రవచనాలు అనేక సంవత్సరాల తరువాత వాటి నెరవేర్పు. ఒక ఉదాహరణ చాలు. కన్యక కుమారుని కనును ఆయన ఇమ్మానుయేలు అని పిలువబడును అని యెషయా ప్రవచించాడు. (యెషయా 7:14). 700 సంవత్సరముల తరువాత



నజరేయుడైన యేసు ఈ ప్రవచనాన్ని నెరవేర్చారు (మత్తయి 1:21-23 చూడు). అసంఖ్యాకమైన ప్రవచనాలు వాటి నెరవేర్పు వల్ల బైబిలు దేవుని నుండి కలిగిన ఒక ప్రత్యేకమైన దైవ గ్రంథము అని తెలుస్తుంది.

ఇతర భక్తుల ద్వారా అంగీకరింపబడిన ఇతర గ్రంథాలు బైబిలు యొక్క దైవత్వంతో తూగలేవు. బైబిలును విశ్వసించేవారు దానిని ఖురాన్‌తోనూ, మోర్‌మోన్ గ్రంథంతోను, వేదాలతోను, మరే ఇతరమైన పవిత్ర గ్రంథంతోనైనా పోల్చుటకు నిరాకరిస్తారు. బైబిలు క్షుణ్ణమైన పరిశోధనకు అందుబాటులో ఉంది.

బైబిలు దైవావేశమువలన కలిగినందువల్ల అది తప్పులు లేనిదైనందు వల్ల మన సిద్ధాంతాలన్నీటికి, మన పద్ధతులకు, మన జీవన విధానాలన్నిటికి, దాని అధికారాన్ని కలిగిఉండాలి. ఈ లోకంలో, ఆ తరువాత మన జీవన విధానానికి చెందిన ప్రశ్నలన్నీటికి ప్రత్యుత్తరమిచ్చిన అంతిమ అధికారిక దేవుని మాటగా మనము దానిని అంగీకరిస్తున్నాము. దేవుని మాటనే అనుసరించాలని నిర్ణయించుకొనినపుడు మానవ కల్పిత ఆచారాలను, పూర్వికులు బోధించిన సంస్కృతి, మత బోధలను, పోప్‌ల, బిషప్‌ల, మతాధికారుల, సెనోడ్‌ల, శాఖాగ్రంధాల అధికారాన్ని అవి ఆత్మ నడిపింపు ద్వారా కలిగినవనే దానిని తిరస్కరిస్తాము. అవి బైబిల్‌కు వేరైనవి.


తన వాక్యము ద్వారా మనతో మాట్లాడిన యేసుప్రభువు "పరలోకమందును, భూమి మీదను'' (మత్తయి 28:18) ఆయనకు సర్వాధికారము ఇయ్యబడినదని చెబుతున్నారు. బైబిలును మనము మన సర్వాధికారిగా అంగీకరిస్తే మనము యేసు క్రీస్తు అధికారాన్ని కూడా అంగీకరిస్తాము. (అపొ॥కా॥లు 2:36 చూడు).

యేసు ప్రభువు యొక్క అధికారము వల్ల ఒకడు ఆయన సువార్తకు విధేయుడై గతములో చేసిన పాపములన్నిటి నుండి విడిపించబడవచ్చు. "నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మని వానికి శిక్ష విధింపబడును" (మార్కు 16:16).

**-గ్లాడ్ గార్డనర్**

# సిలువను గూర్చిన బోధ
# (The Preaching of the Cross)

*- Avon Malone*



ఉపదేశించుటలో పౌలుయొక్క ఉద్దేశ్యము అతని ఉపదేశములోనే తెలుస్తుంది. క్రీస్తును గూర్చి ఆయన సిలువను గూర్చి తెలుపుటయే పౌలు యొక్క ఉద్దేశ్యం. "సిలువను గూర్చిన వార్త" రక్షిస్తుంది (I కొరింధీ 1:18). "సిలువ వ్యర్ధము కాకుండునట్లు, వాక్చాతుర్యము లేకుండా సువార్త ప్రకటించుటకే" తను పంపబడినట్లు పౌలు చూస్తున్నాడు. (I కొరిం 1:17). క్రీస్తు యొక్క సిలువ 'బోధ'- రక్షించే సందేశము (I కొరిం 1:18-25).

తమ మానవ సామర్ధ్యమును నెరవేర్చుకొనుటకుగాని, తమనుగురించి తామే మంచి అనుకోవడానికి గాని ప్రజలను సమకూర్చడం పౌలు ఉద్దేశ్యంకాదు. సువార్త మాత్రమే నిజముగా మానవ నేరమును నిర్ణయించగలదు. (I కొరిం 15:3). రోమా 4:18; 25; 5:9). తనను గురించి తాను అనుకుంటున్న దానిని అది ప్రభావితం చేయగలదు. అయినప్పటికి పౌలు యొక్క ఉపదేశాలు గొప్ప ఆత్మీయ సత్యాలను గురించి చెప్పబడినవి.


పాపియైన మానవుని రక్షించుట పౌలు బోధయొక్క ఉద్దేశ్యము, రోమా 1:15, 2 థెస్స 1:8,9; (I కొరిం 9:16, 22). ఆతడు సిలువను గూర్చి దహింపబడుతున్నాడు. ఆతనికి బోధించడం ఒక పద్ధతి కాదు. ఒక ఉపదేశము. "క్రీస్తు, తాను సిలువ వేయబడ్డారు". అట్టి గొప్ప విశ్వాస చర్య, బైబిలు బాప్తిస్మము క్లిష్టమైనవి. ఎందుకనగా అవి "ఆయన మరణము లోనికి" 'రోమా 6:3; అపొ॥ కా 2:38; 22:16). పాపులకు ప్రకటిస్తున్నా, పరిశుద్ధులకు బోధిస్తున్నా పౌలు సందేశముకు ఎల్లపుడు సిలువే కేంద్రం.

-ఏవన్ మలోన్

# నీవు నమ్మేది ప్రయోజనకరమైనదా?

## (Does it matter what you Believe?)

*- Bill Dillon*



'నీవు దేనిని నమ్మినా ఏమితేడా లేదు' అనే మాట మనము తరుచూ వింటాము. ఈ మాట దేవునియెుక్క చిత్తమునకు ఖచ్ఛితమైన ప్రతిబింబమా? లేక మానవుని కోరికతో కూడిన తలంపా? ఈ మాట దేవుని సంతోషపెట్టుటకు ఏర్పడిందా లేక మానవుని సంతోషపరచుటకా? బైబిలు, ఈ కాలములో మానవుని యెడల దేవుని చిత్తము ఏమి బోధిస్తున్నావంటే నీవు నమ్మేదానికి తేడా కలిగి ఉన్నది అని.

1. మనము దేవుని యందు నమ్మిక ఉంచితే అది ఏదొఅయిఉంది (హెబ్రీ 11:6) "దేవుని యొద్దకు వచ్చువాడు ఆయన ఉన్నాడని నమ్మవలెను."

2. మనము క్రీస్తునందు నమ్మిక ఉంచితే అది ఏదో అవుతుంది. యోహాను 8:24 లో "నేను ఆయనననని మీరు విశ్వసించని యెడల మీరు మీ పాపములోనే ఉండి చనిపోవుదురు.

3. మనము అబద్ధ ప్రవక్తలను, అబద్ధ బోధకులను నమ్మితే అది ఏవౌతుందంటే- ప్రేమ యెుక్క అపొస్తలుడైన యోహాను ఇలా అన్నాడు "ప్రతి ఆత్మను నమ్మక ఆయా ఆత్మలు దేవుని సంబంధమైనవో కావో పరీక్షించుడి" (I యోహా 4:1). "మీలోను అబద్ధ బోధకులుందురు. వీరు తమకు తామే శీఘ్రముగా నాశనము కలుగ జేసి

కొందురు"(II పేతురు 2:1)

4 2వ థెస్స 2:12లో ఏమి చెప్పబడింది అంటే సత్యమును నమ్మని వారందరు శిక్షావిధి పొందుదురు". దేవుని వాక్యమే సత్యము (యోహాను 17:17).

మనము ఏది నమ్మినా పరవాలేదు అనే వ్యతిరేక దృక్పథము పరిశోధనముపై ముద్రవేస్తుంది, జ్ఞానమును అణచి వేసి తెలియని తనముపై ముద్రవేస్తుంది, తప్పుకూడ సత్యము వలెనయితేనే పైన కూడా క్రిందలా అయితే, అవును కూడా కాదులా అయితే అపుడు మనము నమ్మేది ఏదో అవుతుంది. యేసు ప్రభువుకు పరలోకమందును భూమి మీదను సర్వాధికారము ఉన్నది (మత్తయి 28:18) అని బైబిలు చెబుతుంది. ఆకాశము క్రింద ప్రతి జీవికి ఆయన సువార్త ప్రకటించాలని యేసు ప్రభువు ఆజ్ఞాపించారు. "నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును. నమ్మని వానికి శిక్ష విధింపబడును" (మార్కు 16:15, 16). చదువరీ జాగ్రత్తగా ఆలోచించు, నీవు నమ్మినది ఏమికానిదయితే- నీవు నమ్మినా ఏమీకాదు.

-బిల్ డిల్లాన్

## WHO CREATED EVIL?

Some people say that if God created all things, He must have created evil. They say this proves that God has a good side and an evil side- a light side and a dark side.

Is this true? Di sin and evil and Satan come from the mind and hands of God?

In the Bible we read, "Then God saw everything that He had made, and indeed it was very good." (Genesis 1:31)

In James 1:17, 18, we are told, "Every good gift and every perfect gift is from above, and comes down from the Father of lights, with whom there is nol variation or shadow or turning.

1 John 1:5 says "God is light and in Him is no darkness at all."

The nature of God is holiness, righteosness and purity. To have brought Satan into existence would have been contrary to the very essence of God.

So, God is good, and everything he created was good. The evil that exists is in opposition to Him; it did not originate with Him. We must look further for the explanation for Satan and for evil.

**Next : who, then, made Satan?**

# కృపయేనా?
# (Grace only?)

*- Jimmy Jividen*





మానవునికి కృప అవసరము. దేవుని చిత్తమునకు వ్యతిరేకముగా తిరుగబడిన పాపినని అతడు తెలిసికొన్నాడు. అతడు తప్పిపోయిన నేరస్థుడు తనను తాను రక్షించుకొనుటకు ఏమియు చేయలేడు. ఎట్టి నిరీక్షణ లేకుండా నాశనమే ఆతని తీర్పు.

కృప దేవుడు అయోగ్యునికి చేస్తున్న మేలు. అది మంచి క్రియలవల్లగాని డబ్బుతో కొనబడేదిగాని కాదు. దేవుడు బేషరతుగా ఉచితంగా మానవునికి ఇచ్చాడు. అదియే కృప. పౌలు దానిని ఇలా వివరించాడు: "మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు, ఇది మీ వలన కలిగినది కాదు, దేవుని వరమే. (ఎఫెసి 2:8).

కృప మానవునికి ఉచితం, గాని దేవుడు దాని కొరకు తనకుమారుని చెల్లించాడు. మానవుడు అయోగ్యుడు, పాపాత్ముడు అయినప్పటికి దేవుడు మానవుని ప్రేమించాడు. ఆ ప్రేమను కనుపరచడానికి ఆయన కృపతో యేసు ప్రభుని మానవునిలా జీవింపచేసి మానవుని కొరకు చనిపోవులాగున లోకములోనికి పంపారు. కృప యేసుప్రభు నుండి ఆయన ప్రాణము కోరింది. తన పాపము వలన కలుగు శిక్షనుండి మానవుని రక్షించుటకుగాను ఆయన కృపతో సిలువపై మరణించారు. గనుక కృప ఉచితమే అయినా దేవునికి అది చాల ఖరీదయినది.

దేవుని కృప మానవులందరికి అందించబడింది. మనుషులందరు

రక్షింపబడతారని దీని అర్థమా? ఎంత మాత్రమూ కాదు. దేవుని కృప మానవు లందరికిని చాలును, ప్రతి స్థలములోను చాలును- గాని మానవులందరు ఆయన కృపను పొందలేరు. దాహములో మరణించు వ్యక్తికి నీరు బహుమతిగా ఇస్తే ఆతడు దానిని త్రాగితేనేగాని ప్రయోజనంలేదు. అదేవిధంగా దేవుని కృప అతడు స్వీకరిస్తే తప్ప మానవునికి దానివలన ప్రయోజనం లేదు. మానవుడు కృపద్వారా మాత్రమే రక్షింపబడలేడు. ఎందుకనగా దేవుడు తన కృపను ఎవరిపైన బలవంతముగా రుద్దడు.

ఒక వ్యక్తి దేవుని కృపకు రెండు విధాల స్పందించగలడు. అతడు విధేయత, విశ్వాసముల ద్వారా పొందవచ్చు లేదా తిరుగుబాటు, నిర్లక్ష్యముల వల్ల ఆతడుదానిని నిరాకరించవచ్చు. ఎట్టి లాభసాటి లేకుండా కృప ఒక వ్యక్తికి అందించవచ్చు. ఎందుకనగా అది 'నిరర్థకముగా' పొందబడింది (II కొరింథీ 6:1).

ఎవరైనా దేవుని కృపను పొందుటకు ఎందుకు నిరాకరిస్తారు? దానిని స్వీకరించు వారికందరికి అది ఉచితం. అయినప్పటికి పాపములో నిలిచి ఉండునట్లు ఒక మిషగా కృపను ఎప్పటికిని వాడకూడదు. (రోమా 6:1,2).

-జిమ్మీ జివిడెన్

**"ఏలయనగా మనమింక బల హీను లమై యుండగా, క్రీస్తు యుక్త కాలమున భక్తిహీనుల కొరకు చనిపోయెను.**

**నీతిమంతునికొరకు సహితము ఒకడు చనిపోవుట అరుదు; మంచివాని కొరకు ఎవడైన ఒకవేళ చనిపోవ తెగింప వచ్చును. అయితే దేవుడు మనయెడల తన ప్రేమను వెల్లడి పరచుచున్నాడు; ఎట్లనగా మనమింకను పాపులమై యుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను. కాబట్టి ఆయన రక్తమువలన ఇప్పుడు నీతిమంతుల ముగా తీర్చబడి, మరింత నిశ్చయముగా ఆయన ద్వారా ఉగ్రతనుండి రక్షింప బడుదుము. ఏలయనగా శత్రువులమై యుండగా, ఆయన కుమారుని మరణము ద్వారా మనము దేవునితో సమాధాన పరచబడిన యెడల సమాధాన పరచబడిన వారమై, ఆయన జీవించుటచేత మరి నిశ్చయముగా రక్షింపబడుదుము. అంతేకాదు; మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా మనము దేవునియందు అతిశయ పడుచున్నాము; ఆయన ద్వారానే మనము ఇప్పుడు సమాధానస్థితి పొంది యున్నాము" (రోమా 5 : 6-11).**

# 'ఆయన పునరుత్థాన బలము'

# (The Power of His Resurrection)

- W. Douglass Harris

"ఆయన పునరుత్థాన బలమును ఎరుగు నిమిత్తము" (ఫిలిప్పీ 3:10). పైన చెప్పబడిన భాగములో పౌలు ఆయన పునరుత్థాన బలమును గురించి మాట్లాడుతున్నాడు. మనము నివసించే ఈ కాలము బలాబలాలపై ఆధారపడినది. ఆవిరి, విద్యుతోచ్ఛక్తి, ప్రేలుడు, గాలి మొదలగు వాటిలో శక్తి ఉన్నట్లు మన మెరుగుదుము. ఈ ఆధునిక కాలంలో పరమాణు atomic శక్తిని గురించి విన్నాముగాని పౌలు ఇక్కడ ఒక విభిన్నమైన శక్తిని గురించి మాట్లాడాడు. క్రీస్తు పునరుత్థాన శక్తి. ఈ బలము ఈ క్రింది విధాలుగా బయలుపరచబడింది.

**1. సంస్థలు, శాసనాలలో అధిస్థాపింప బడింది :** వీటిలో ఒకటి సంఘము. ఆయన మరణిస్తున్నప్పటికీ క్రీస్తు తన సంఘాన్ని కడతానని వాగ్దానము చేసారు (మత్తయి 16:18). ఆయన పునరుత్థానము ద్వారా క్రీస్తు సంఘమునకు శిరస్సుగా నియమింప బడెను (ఎఫెసి 1:19-23). ఆయన మృతులలోనుండి లేచి యుండకపోయి ఉంటే ఆయన సంఘము ఎన్నటికిని స్థాపింపబడి ఉండేదికాదు. ఆయన సంఘములో ప్రవేశించుటకు గలషరతులకు ఆయన పునరుత్థానము ఒక అర్థమును, అధికారమును ఇచ్చుచున్నది. (అపొ॥కా 2:37,38). బాప్తిస్మము ఆయన భూస్థాపన, పునరుత్థానములకు సాదృశ్యముగా యున్నది (రోమా 6:3,4 కొలస్స 2:12). ఆయన పునరుత్థానము చెందకుండా ఆయన వాగ్దానము చేసినట్టు (మత్తయి 26:29) ప్రభురాత్రి భోజనంలో మనతో కలసి తిని త్రాగి ఉండేవారుకాదు. ఆయన పునరుత్థానము ప్రభువు దినమును వేరుపరచి ప్రత్యేకించింది. (యోహాను 20:1; మార్కు 16:9; ప్రకటన 1:10).

**2. అది కలిగించిన విశ్వాసంలో :**

ఆయన దైవస్వభావాన్ని క్రీస్తుయొక్క మెస్సీయ స్వరూపాన్ని అది ఏర్పరచింది. (అపొకా 2:36, రోమా 1:3,4). క్రీస్తు లేచి ఉండి ఉండకుంటే ఆయన దేవుని క్రీస్తు అని అంగీకరింపబడి ఉండేవారుకాదు. మన విశ్వాసానికి ఆధారముండేది కాదు. ఆయన పునరుత్థానము లేకుండా మన విశ్వాసము వ్యర్థమయ్యేది (Iకొరింథీ 15:12-27).

**3. అది ప్రోద్భలించే నిరీక్షణలో :**

యేసు క్రీస్తు సిలువ వేయబడి, పాతిపెట్టబడినపుడు ఆయన శిష్యులు నిరీక్షణను కోల్పోయారు (లూకా 24:13-21). ఈ నిరీక్షణ ఆయన పునరుత్థానము వలన ఉజ్జీవింపబడి, శక్తివంత మైంది. అక్షయమైన నిరీక్షణ ఆయన పునరుత్థానము మనకు ఇస్తుంది (Iపేతురు 1:3,4). పేతురుదానిని జీవముతో కూడిన నిరీక్షణ అని వాడబారని స్వాస్థ్యము అని వర్ణిస్తున్నాడు. ఆయన పునరుత్థానము మనలను లేపుటకు ఆయనకు శక్తినిచ్చింది. ఇది మనలో నిరీక్షణను కలిగిస్తుంది. (యోహాను 5:28,29; Iథెస్సలోని 4:13,14). ఎంతటి మహిమ నిరీక్షణ.

**4. అది మార్పుచెందిన జీవితంలో :**

పునరుత్థానమునకు ముందు ఆయన శిష్యులు భయముతోను కలవరముతోను నిండియుండిరి (మత్తయి 26:31-35, 56,58,69-75). పునరుత్థానము తరువాత వారు ధైర్యవంతులు, పైబడువారుగా మారారు. ప్రపంచమంతటిని క్రీస్తు శిష్యులుగా చేయుటకుగాను వారు ఒక మహా వ్యూహాన్ని ప్రారంభించారు (మత్తయి 28-18-20; మార్కు 16, 15-20; అపొ. కా 2:14; 4:18, 19, 5:29).

క్రీస్తునందు, ఆయనపునరుత్థానము నందు గల సరియైన విశ్వాసము ఒకరి జీవితాన్ని మారుస్తుంది (కొలస్స 3:1-4). పాపమును జయించుటకు మనకు శక్తినిస్తుంది (రోమా 6:1-14).

**5. మరణముపై అది ఇచ్చు విజయమునందు :**

వంద సంవత్సరాలలో ఈ మానవ ప్రపంచము షుమారు మూడు సార్లు మరణిస్తుంది. భూమిపైనున్న శక్తులన్నీ మరణమువలన కలిగే నష్టాన్ని ఆపలేవు. గాని ఆయన పునరుత్థానముద్వారా మనము మరణమును జయించగలము (II తిమోతి 1:10). మన పునరుత్థానమునకు ఆయన పునరుత్థానము ఒక ప్రమాణము (I కొరింథి 15:20-23, 51-57).

క్రీస్తుయొక్క పునరుత్థాన బలమును బట్టి దేవునికి వందనాలు. పౌలు తెలిసికొనినంతగా నీవుకూడా ఈ పునరుత్థాన బలమును గురించి తెలసి కొనగోరు చున్నావా? మొత్తం బైబిలు అంతయు దీనిని బలపరుస్తుంది - ధర్మశాస్త్రము, ప్రవక్తలు, సువార్త, ఆయన పునరుత్థాన సత్యము ఆయన వాగ్ధానములన్ని మంచిగా చేస్తున్నవి.

**- డగ్లస్ హేరిస్**




# విశ్వాసము యొక్క పరిమాణము
## (Degrees of Faith)
*- John Thiesen*

దేవుని వాక్యము మనరక్షణలో విశ్వాసము యొక్క ప్రాముఖ్యతను వక్కాణిస్తుంది. అనేకమంది ప్రజలు దేవుని యందు ఆయన కుమారుడైన యేసు క్రీస్తునందు విశ్వసించుట యొక్క ఆవశ్యకతను అర్థంచేసికొన్నారు. కొందరు దీనిని గ్రహించలేకపోతున్నారంటే విశ్వాస పరిమాణములున్నట్లు, కొంతమంచి, కొంత చెడుయున్నది.

### మృత విశ్వాసము

మృతమైన విశ్వాసము లాంటిది ఉంది.



"వ్యర్థుడా, క్రియలులేని విశ్వాసము నిష్ఫలమైనదని తెలిసికొనగోరుచున్నావా?" (యాకోబు 2:20). యాకోబు కొంచెం ముందుకు వెళ్లి వివరిస్తున్నాడు, మంచిచేయునట్లు దేవునికి విధేయులగునట్లు మన విశ్వాసము మనలను కదల్చకపోతే అది ఎటూకదలిక లేని మృతదేహములాంటిది. ఉదాహరణకు అవసరతలోనున్న వ్యక్తికి ఆహారముగాని వస్త్రముగాని ఇయ్యకపోతే అది మృతవిశ్వాసము (15-17 వచనాలు). దేవుడున్నాడని నమ్మితే దేవునికి సరిపోదు, గాని మన విశ్వాసాన్ని క్రియకు మార్చాలి. "ప్రేమవలన కార్యసాధకమగు విశ్వాసము" కావలెను (గలతీ 5:6).

### ముడుచుకు పోయి సాగే విశ్వాసము


ముడుచుకు పోయే విశ్వాసము కలదు. ఒక విశ్వాసి నిరుత్సాహ పడడం ఆరంభించి తన విశ్వాసాన్ని లేదా దేవుని యెడల తన నమ్మకాన్ని కోల్పోడానికి ప్రారంభించినపుడు ఇది జరుగును. "నా యెదుట నీతిమంతుడైన వాడు విశ్వాసమూలముగా జీవించును, గాని ఆతడు వెను తీసిన యెడల ఆతని యందు

నా ఆత్మకు సంతోషముండదు" (హెబ్రీ 10:38).

దీనికి విరుద్ధముగా కొనసాగే విశ్వాసమున్నది. ఇది వ్యక్తియొక్క జీవితమంతా సాగుతుంది. ఈ విశ్వాసము వానిని నిత్యజీవనమునకు కొనిపోతుంది. హెబ్రీపత్రిక రచయిత ఇలా అంటున్నాడు: "మనము నశించుటకు వెనుతీయువారము కాము గాని ఆత్మను రక్షించుకొనుటకు విశ్వాసము కలిగినవారమైయున్నాము" (హెబ్రీ 10:39).

**స్థిరమైన మరియు బలహీనమైన విశ్వాసం :**

స్థిరమైన విశ్వాసమునకు అబ్రహాము గొప్ప ఉదాహరణ. అబ్రహాము నూరేండ్ల వయసు గలవాడై యుండి దేవుడు తనకు కుమారుని ఇస్తానని చేసిన వాగ్ధానమును



విశ్వసించి "అతడు విశ్వాసమునందు బలహీనుడు కాక... దేవుని మహిమపరచి... విశ్వాసమువలన బలమునొందెను" (రోమా 4:19-21). దేవునియందు నమ్మికయుంచి తన వృద్ధాప్యములో తన స్వంతదేశమును విడిచి ఆతడు ఎన్నడు చూడని దూరదేశము నకు దేవుడు తనకు ఇస్తానని వాగ్దానము చేసిన దేశమునకు ప్రయాణమయ్యెను. బలహీన విశ్వాసము అనిశ్చయత, సందిగ్ధం, అనుమానం, నమ్ముతూ నమ్మకపోతూ ఉండేది.

## జయించే విశ్వాసం

మనలో అనేకమందికి అవుసరమైనది జీవితాంతం వరకు నిలిచియుండే జయించే విశ్వాసము. యోహాను అంటున్నాడు "లోకమును జయించిన విజయము మన విశ్వాసమే" అని (I యోహాను 5:4). ఇట్టి విశ్వాసముతో మనము క్రీస్తుకొరకు పాపమును జయించగలము. దానితోమనము వెనుదిరగముగాని క్రీస్తును నమ్మకముగా సేవిస్తూ ధైర్యముతో రానైయున్న బహు మానముకొరకు నిత్యజీవము కొరకు ఎదురుచూస్తాము. ఇట్టి జీవించే, స్థిరమైన, కొనసాగే జయించే విశ్వాసము కలిగి యుందము.

**- జాన్ థీసెన్**

# మూల్యము చెల్లించుట

## (Paying the Price)

- *Salvador B. Cariaga*



"మూల్యము చెల్లించుట" ఒకవారంలో వార్తా పత్రికలోని విదేశీ విభాగములో వచ్చిన ప్రధానవార్త. అందులోని విషయము కాలేజీ విద్యార్థిగా వియత్నాంను గూర్చిన వ్యతిరేక ఉద్యమంలో హింసానేరాన్ని ప్రోత్సహిస్తూ చాలదూరం పోయిన కేథరిన్ ఏన్ పవర్‌ను గురించి. 1970లో బ్యాంక్ దొంగతనం జరిగినపుడు ఏన్‌పవర్ కారును నడిపించింది. దానిలో ఒక పోలీస్ ఉన్నత ఉద్యోగి మరణించారు. గతనెలలో ఆమెతిరుగు వచ్చువరకు ఆమె 23 సం॥లు పారిపోయినది. రాబర్ట్‌బ్యాంక్ అనే న్యాయవాది ఆమెకు 8 నుండి 12 సం॥లు జైలు శిక్ష విధించి ఆమె తననేరమునకు సంబంధించి పుస్తకాలవల్లగాని సినిమాలవల్లగాని ఎలాంటి సంపాదన పొందకూడదు అన్నారు.

రెండు సంవత్సరముల క్రితం కాలిఫోర్నియాలోని ఒక వ్యక్తి 28 సం॥లు క్రితం ఆతడు చేసిన హత్యవల్ల బంధింపబడ్డాడు. హైటెక్ పోలీసులు అతని పట్టుకొనేంత వరకు అతడు స్వేచ్ఛగా తిరుగతూనే ఉన్నాడు. అతని వెంట్రుకలలోని డి.ఎన్.ఎ, అతని వేలిముద్రలు కావలసిన హంతకుని వాటితో సరిపోయినవి. అతనిని విచారించినపుడు వెంటనే నేరాన్ని అంగీకరించాడు.

పాపమునకు వెల చెల్లించాలని బైబిలు చెబుతుంది. అది ఉచితం కాదు. "పాపమువలన వచ్చు జీతము మరణము..." దానివలన వచ్చు పరిణామములను కాలము తుడిచిపెట్టదు. దానినుండి ఎవరు దాగుగొనగలరు? నీవు చేసిన పాపమునుండి దూరమై పోవాలని దూరప్రాంతాలకు

ప్రయాణమైపోయినను నీవు దానినుండి తప్పించుకొనలేవు. భూ దిగంతాలవరకు అది నిన్ను వెంబడిస్తూనే ఉంటుంది. చివరిగా నీ పాపముల కొరకు నీవు మూల్యము చెల్లించలేవు. నీవు సంఘములో ఇచ్చు చందా బోధకులను, పేదలను ఆదుకొనవచ్చు, లేదా సువార్త ప్రకటించవచ్చు గాని నీపాపముల విషయములో చెల్లించుటకు అది ఏమియు చేయలేదు. కొందరితో లేదా సంస్థలతో గత శ్రమలనుండి బయటపడడానికి నీవు లంచం ఈయగలిగి ఉండవచ్చు. గాని ఇది అలాకాదు.

గనుక "నేను దేవునికి నా ఋణమును ఎలా చెల్లించగలను?" అని నీవు అడగవచ్చు. నీవు చెల్లించలేవుగాని ఎవరో చెల్లించాలి. వాస్తవానికి ఆయన దానిని చేసివేసారు. అయినప్పటికి నీకు ఇంకా విముక్తిలేదు. మొదటిగా నీవు విశ్వసించాలి. ఎవరియందు విశ్వాసముంచాలి? నీవు రక్షింపబడునట్లు పాపమునుండి నిన్ను తప్పించుటకు, ఆయన దేవుని కుమారుడని, యేసుక్రీస్తునందు విశ్వాసముంచు. నీవు రక్షింపబడునట్లు పాపము నుండి నిన్ను తప్పించుటకు ఆయన వచ్చెనని విశ్వాసముంచు.

రెండవదిగా నీవు మారు మనస్సు పొందాలి. మారు మనస్సు పొందకపోతే యేసుప్రభువు నీవు నశిస్తావు అన్నారు. నీవు బాగుగా పశ్చాత్తాపపడి గతపాపముల నిమిత్తము పరితాపమొందు. నీవు ఒక పాపివి దాని కొరకు నీవు బాధపడాలి. "అందరును పాపము చేసి దేవుడను గ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారు" అని పౌలు ప్రకటిస్తున్నాడు. ఈ విషయమును నిరాకరిస్తే అది దేవుని క్షమాపణను దొంగిలిస్తుంది. మూడవదిగా బాప్తిస్మముద్వారా నీవు క్రీస్తును అంగీకరించాలి. పౌలు, పేతురు మిగిలిన క్రొత్త నిబంధన క్రైస్తవులందరు నీటి బాప్తీస్మమును ప్రకటించారు. పాటించారు. (మత్తయి 28:19, మార్కు 16:16; అపొ॥కా 2:38; I పేతురు 4:21; రోమా 6:4; అపొకా 8:38; ఇలా కొన్ని చూడు). వాటిని నీవుచేసిన తరువాత నీవు తిరిగి జన్మించినవాడవు. నీ జీవితములోని దేవుని కృపను నీవు అంగీకరించావు. నీవుదేవుని కుమారుడవు ఒక క్రైస్తవుడయ్యావు. ఇదే అంతము కాదు. దేవునితో అద్భుతమైన సహవాసమునకు ఇది ప్రారంభము. గొప్ప విషయాలు నీకోసం కనిపెడుతున్నాయి. దేవునితో నడువు. ఆయనను ప్రేమిస్తూ, సేవిస్తూ కొనసాగిపో. నీవు ఎదుగుతావు. దేవుడు నిన్ను దీవించుగాక.

- సేల్వడోర్ కలియాగ

# బాప్తిస్మము
# (Baptism)

**- Bobby Key**

ఒకడు తాను పాపములో తప్పిపోయానని గ్రహించినయెడల, ఆతనికి సువార్తబోధింపబడిన యెడల, యేసుక్రీస్తు దేవుని కుమారుడని, లోకరక్షకుడని నమ్మినయెడల, పశ్చాత్తాపడుటకు, దేవుని చిత్తమునను సరించుటకు సంపూర్ణముగా నిశ్చయించుకొనిన యెడల, ఆతడు బాప్తిస్మము పొందవలెననే ఆజ్ఞకు విధేయుడగుటకు సంకోచించనవుసరంలేదు.

బాప్తిస్మము ఆ గొప్ప ఆజ్ఞలో ఇమిడిఉన్నది. రక్షకుడు యిలా అన్నారు : ''నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును" (మార్కు 16:16).

ఒకడు రక్షింపబడిన తరువాత బాప్తిస్మము అనేయోచన పూర్తిగా తప్పు. ఒకడు బైబిలును చదివినతరువాత రక్షణకు ముందు బాప్తిస్మము వస్తుందని తెలిసి కొనగలడు.

"మీరు మారుమనస్సుపొంది, పాప క్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి" (అపొ॥కా 2:38) అనియే బైబిలు చెబుతుంది. ఒకడు బాప్తిస్మము పొందువరకు పాపియే. పౌలు ఒకపాపి, మూడు దివారాత్రులు ప్రార్థన చేస్తూన్నాడు. "లేచి ఆయన నామమును బట్టి ప్రార్థన చేసి బాప్తిస్మముపొంది నీ పాపములను కడిగివేసుకొనుము" (అపొ॥కా 22:16) అని పౌలు ఆజ్ఞాపింపబడ్డాడు. ఆతని పాపములు తుడిచిపెట్టబడాలి అంటే బాప్తిస్మమునకు విధేయత చూపాలి.

పేతురు ఆత్మద్వారా నడిపింపబడిన వాడై బాప్తిస్మము రక్షిస్తుందని ప్రకటించాడు. నోవహు ఆతని కుటుంబము కూడా నీటి ద్వారా రక్షింపబడిరి. ఇది మనలను రక్షించు బాప్తిస్మమునకు సూచనగా ఉన్నది (I పేతురు 3:20-22).


దేవుని రాజ్యములో ప్రవేశించుటకు బాప్తిస్మము అవుసరము (యోహాను 3:3-5). "క్రీస్తు మన రక్షకుడు, మనము క్రీస్తులోనికి బాప్తిస్మము పొందినవారము (రోమా 6:3). క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొనియున్నారు" (గలతీ 3:27). ఒకడు బాప్తిస్మము అవుసరము అని ఒప్పింపబడినయెడల ఆతడు సంతోషముతో నీటిలో ముంచబడి క్రొత్తజీవిత విధానమునకు తిరిగి లేచును (రోమా 6:4).

- బాబీ కీ

# అననీయ : ఒక భక్తిపరుడు

## (Ananias : A Devout Man)

- Bill Nicks



అననీయ, "ధర్మశాస్త్రము చొప్పున భక్తిపరుడు". దమస్కులోనున్న యూదు లందరిచేత మంచి పేరుపొందినవాడు" (అపొ॥కా 22:12). ఆతనికి ప్రభువు 'దర్శనమందు' కనబడి తార్సువాడైన 'సౌలు అను వాని కొరకు విచారించుము ఇదిగో అతడు ప్రార్థన చేయుచున్నాడు" (అపొ॥కా 9:11) అని చెప్పబడెనని ఎరుగుదుము. సౌలు "అననీయ అను నొక మనుష్యుడు లోపలికి వచ్చి తాను దృష్టి పొందునట్లు తలమీద చేతులుంచి యున్నాడని చెప్పెను" (12వ వచనం).

అననీయ అద్భుతశక్తిగల వాడనీ, దేవుడు దానిని అతనికిచ్చాడనిగాని, దర్శనము ద్వారా నేరుగాగాని లేదా అపొస్తులులు చేతులుంచడం వల్ల పరోక్షంగాగాని అననీయ అద్భుత శక్తిగల వాడనేది ప్రశ్నకాదు.

అపొకా 8:12-17 ద్వారా అపొస్తలులు మాత్రమే ఆత్మీయవరాలను

ఇతరులకు అందించగలరు. ఈ సందర్భంలో ఫిలిప్పు పరిశుద్ధాత్మతోను జ్ఞానముతోను నిండుకొని అపొస్తులులు చేతులుంచగా సమరయులమధ్యబలమైన అద్భుతాలు జరిగించి వెనువెంటనే జరుగుచు వచ్చిన సూచనక్రియల వలన వాక్యము స్థిరపరచబడెను (మార్కు 16:17-20). ఫిలిప్పుకూడా ఈ వరాలు ఇతరులకు ఈయలేక పోయాడు. అదేవిధంగా పేతురు, యోహానులు, ఆ ఇద్దరు ఆపొస్తలులు వారిచేతులు సమరయులపై ఉంచగా "వారు పరిశుద్ధాత్మను పొందారు". పరిశుద్ధాత్మను పొందవలెనని ప్రార్థించినపుడు పొందారు. (అపొకా॥లు 8:15-17)

అపొస్తులులు చేతులు ఉంచినా ఫిలిప్పు తన వరాలు ఇతరులకు ఈయలేక పోతే అననీయ కూడా సౌలుకు తన అద్భుత వరం ఈయలేదు. వాస్తవానికి అపొస్తలులు తప్ప మరెవరును చేతులుంచడం అద్భుతాలు జరిగే వరం కొరకు ఏర్పరచబడలేదు. క్రొత్త నిబంధన సంపూర్ణం కావడానికి ముందు కాలంలో ఆదిమ సంఘము యొక్క క్షేమాభివృద్ధికోసం ఈ వరాలు ప్రభువు వలన ఈయబడినవి. (I కొరింధి 13 :8-10, ఎఫెసి 4:7-16). సంఘము బాల్యదశలో ఉంది. అందువలన "పూర్ణమైనది వచ్చువరకు" ఆత్మీయవరాలు అవుసరం. అది క్రొత్తనిబంధన సంపూర్ణ బయలుపాటు. బయలుపాటు 'అసంపూర్ణ మైనపుడు' వరాలు అవసరం.

పౌలు తన దృష్టిని పొందు లాగున ప్రభువు తన కాజ్ఞాపించినరీతిగా అననీయ తన చేతులను సౌలుపైనుంచాడు (9:18). అననీయ అతనికి "లేచి ఆయన నామమును బట్టి ప్రార్థనచేసి బాప్తిస్మము పొంది నీ పాపములను కడిగి వేసి కొనుమని "చెప్పెను (22:16)

గాని అపొ॥కా 9:17 కూడా "పరిశుద్ధాత్మతో నింపబడు" అని చెప్పుటలేదో అవునుగాని మరొకసారి పరిశీలించు. పరిశుద్ధాత్మతో బాప్తిస్మమిచ్చుట ప్రభువు మాత్రమే చేయగలరు. గనుక అననీయ అతనికి పరిశుద్ధాత్మ బాప్తిస్మము ఇయ్యలేదు. ఆతని చేతులు సౌలుపై నుంచి అద్భుతవరమైన పరిశుద్ధాత్మను ఈయలేక పోయెను. ఇక్కడ రెండేరెండు సాధ్యాలున్నాయి-

1 ఈ ఆత్మ బాప్తిస్మము సౌలు ప్రభువునుండి పొందాలి లేదా

2. మరొక అపొస్తలుని ద్వారా ఈ అద్భుత వరము పొందాలి.

పౌలు పరిశుద్ధాత్మ బాప్తిస్మము ప్రభువు నుండే పొందాడని మనతలంపు, గాని దమస్కు

మార్గములో ప్రభువు ప్రత్యక్షమైనపుడుకాదు. అపుడు ఆతనికి ఈలాగు చెప్పబడింది: నీవు నన్ను చూచియున్న సంగతిని గూర్చియు నేను నీకు కనబడబోవు సంగతిని గూర్చియు నిన్ను పరిచారకునిగాను, సాక్షినిగాను నియమించుటకై కనబడియున్నాను. (అపో 26 : 16).

భవిష్యత్‌లోకూడా ప్రభువు పౌలునకు ఏదోఒక విధంగా కనబడుదునని వాగ్దానము చేసినది గమనించు. పౌలు యొక్క పనులు, తరువాత ఆతని మాటలు ద్వారా పౌలు ఆత్మ బాప్తిస్మము పొందినట్లు గమనించగలం. ఎందువలనంటే ఇతరులపై చేతులుంచి ఆత్మ వరాలనీయగల శక్తి పౌలుకు ఉన్నది గనుక.



(II తిమోతి 1:6; అపొకా 19:1-6; గలతీ 3:2). దమస్కులో ఆతని మార్పు తరువాత ఆరేబియాకు వెళ్ళి దమస్కు తిరిగివచ్చెను. 3 సం॥ల తరువాత పేతురును, ప్రభువు సోదరుడైన యాకోబును దర్శించుటకు యెరూషలేము వరకు వెళ్లాడు (గలతీ 1:16-19). ఆ అధ్యాయంలో తన ప్రత్యక్షతను మనుష్యులనుండికాక యేసుక్రీస్తు బయలు పరచుట వలన కలిగినది అని చెప్పెను (గలతి 1:11). ఆతని మార్పుకు యెరూషలేమువరకు వెళ్లు సమయమునకు మధ్యకాలంలో ఆయన వాగ్ధానమును బట్టి ప్రభువు యొక్క ప్రత్యక్షతను పొంది పరిశుద్ధాత్మతో బాప్తిస్మము పొందాడు లేదా పరిశుద్ధాత్మతో నింపబడ్డాడు. (అపొకా 9:17; 26:16; II కొరింది 12:12).

ఈ అద్భుత శక్తులు క్రొత్త నిబంధన బయలుపరచబడుచున్నమేరకు పరిమితం చేయబడ్డాయి, దాని సంపూర్తి తరువాత అవి తీసివేయబడ్డాయి. ప్రవచనాలు, భాషలు, అద్భుతాలను గూర్చిన జ్ఞానం, వాస్తవానికి అన్ని సూచనలు ఆశ్చర్యకార్యాలు 'స్వాతంత్ర్యమునిచ్చు సంపూర్ణమైన నియము' పూర్తయినందువల్ల తీసివేయబడ్డాయి. (యాకోబు 1:25, 2:12).

-బిల్ నిక్స్

# పరలోకము

## దానిని గురించి నీకేమి తెలియును?

## (Heaven, what do you know about it?)

*- Wayne Jackson*

ప్రజలు తరచుగా "పరలోకము"ను గురించి మాట్లాడుతూ ఉంటారు, పాడుతూ ఉంటారు, లౌకికమైన పాటలలో కూడా పాడుతారుగాని బైబిలుపై ఆధారపడి దానిని గురించి చర్చించరు.

విశ్వాస పాత్రుడైన దేవుని బిడ్డకు గల ఇట్టి కోరికతో కూడిన నిరీక్షణను గురించి లేఖనాలలోని కొన్ని సత్యాలు ఏమిటి?

"పరలోకము" లేక "ఆకాశములు" అనే పదం బైబిలునందు పలువిధాలుగా వాడబడింది. మొదటిగా భూమికి కొంచెంపైన పక్షులు ఎగురు పరిధి, మంచు బిందువులు, మేఘము, మంచుగడ్డలు, వర్షము ఉండుభాగము (ఆది 27:28, దానియేలు 7:13, యోబు 38:29, ఆది 8:2). రెండవది సూర్య, చంద్ర, నక్షత్రములుండు భాగము (ఆది 1:14-16; 22:17). మూడవది "ఆకాశము మహాకాశము" అనునది (ద్వితీయో 10:14). ఇదే మూడవ ఆకాశము అనికూడా చెప్పబడును. (II కొరింథీ 12:2). ఇది దేవుని నివాస స్థలము (కీర్త 33:13, 14 మత్తయి 6:9). చివరిగా మత్తయి 21:25లో పరలోకము స్వయంగా దేవునికే స్వారూప్యంగా వాడబడింది.

### పరలోకము యొక్క వాగ్దానము

యెహోవా నివాస స్థలమయిన పరలోకము విశ్వాసియైన దేవుని బిడ్డకు ఒక పవిత్ర వాగ్దానము. ఉదాహరణకు హింసలలో కూడా దేవునికి విధేయులుగా ఉన్న వారికి పరలోకమందు వారి 'ఫలము అధికమగును' (మత్తయి 5:12) అని తెలియ జేయబడింది. పరలోకమందు ఉంచబడిన రక్షణ అంటూ పౌలు (కొలస్స 1:13) పరలోకము మన నిరీక్షణ అని ప్రకటిస్తున్నాడు. అక్షయమైనది, నిర్మలమైనది, వాడబారనిదినైన స్వాస్థ్యము మనకొరకు పరలోకములో ఉంచబడినది అని (I పేతురు 1:4) పేతురు వక్కాణిస్తున్నాడు.

పరలోకములో ఎవరు ఉంటారు? లోకస్థులందరూ ఈ దీవెనకరమైన ఇంటిని చివరకు మానవులందరు చూస్తారు అని అంటారుగాని లేఖనాలు ఎక్కడా అట్టి నమ్మకాన్ని కలిగించలేదు. యేసు ప్రభువు స్పష్టంగా చెప్పారు, "ఇరుకు ద్వారమున

ప్రవేశించుడి నాశనమునకు పోవు ద్వారము వెడల్పును, ఆదారి విశాలమునై యున్నది. దాని ద్వారా ప్రవేశించువారు అనేకులు. జీవమునకు పోవు ద్వారము ఇరుకును ఆదారి సంకుచితమునై యున్నది. దానిని కనుగొను వారు కొందరే" (మత్తయి 7:13, 14). పరలోకము యొక్క ఒక అద్భుతమైన విషయ మేమంటే అక్కడ దేవుని సన్నిధి ఉంటాది. అక్కడ తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ దేవుడు ఉంటారు. (ప్రకటన 1:4,5 చూడు). ఇంకా దూతలు పరలోకపు పౌరులు (లూకా 15:7, 10 చూడు) పరిశుద్ధ గ్రంధములో మనము చదువుచున్న గొప్ప విశ్వాస స్త్రీలు, పురుషులు కూడా అదేవిధంగా పరలోక నివాసులుగా ఉంటారు. "అనేకులు తూర్పునుండియు పడమట నుండియు వచ్చి..... పరలోక రాజ్యమందు కూర్చుందురు (మత్తయి 8:11, హెబ్రీ 11:16)అని యేసు ప్రభువు వాగ్దానం చేసారు.

ఈ ప్రస్తుతకాలానికి సంబంధించి నంతవరకు "యేసుక్రీస్తునందున్న " వారికే పరలోకమును గురించిన నిరీక్షణ కలిగి యున్నది. "ప్రభునందు మృతినొందు మృతులు ధన్యులు" (ప్రకటన 14:13). క్రీస్తుకు వెలుపట అనగా ఆయన ఆత్మ శరీరమైన సంఘమునకు వెలుపట ఉండుటకు ఇష్టపడువారికి పరలోకమును గురించిన నిరీక్షణ లేదు (గలతి 3:27 ఎఫెసి 2:12, 13, 5:23). పరలోక నివాసులు "గొఱ్ఱెపిల్ల రక్తములో తమ వస్త్రములను ఉదుకుకొని వాటిని తెలుపు చేసికొనిన వారు" (ప్రకటన 7:14) అని వివరించబడినది. సువార్త యొక్క మొదటి సిద్ధాంతము (అ॥కా 2:38; 22:16)నకు లోబడుట ద్వారా ఆరంభమైన విధానం సత్యమునకు నమ్మకంగా కట్టుబడి ఉండడం ద్వారా కొనసాగుతుంది (I యోహాను 1:7). విధేయత అనే మార్గాన్ని అనుసరించిన వారికి ఏర్పరచబడిన స్థలము "పరలోకము" (హెబ్రీ 5:9).

అదే విధంగా అమాయకత్వంలో మరణించిన వారుకూడా పరలోకములో ప్రవేశించగలరు (మత్తయి 19:14 II సమూయేలు 12:23). 'బాప్తిస్మము పొందని చిన్న పిల్లలు పరలోకమునుండి తీసివేయ బడుదురు' అని కొన్ని మత శాఖలు చెబుతున్న సిద్ధాంత మును గురించి బైబిలులో చెప్పబడలేదు.

**పరలోకము యొక్క తీరు**

పరలోకం యొక్క తీరును గురించి చాలమంది సరిగా అర్థం చేసికోలేదు. అందువల్లే అక్కడకు వెళ్లాలనే కోరిక వారికి కలుగుటలేదు.

కొందరిని ఇలా అడిగితే....

నీవు మరణించినపుడు ఎక్కడకు వెళ్లాలని ఆశపడతావు? 1) పరలోకము 2) నరకము 3) వీటిలో ఏదీకాదు- వారు మూడవ అంశము గుర్తిస్తారు. వీరు ఏవిధమునైనగాని ఆత్మీయ, ఆకలి కలిగి లేరు. అందువల్లనే ఈ లోకానికే వేరుగా నిత్యత్వమును గురించిన ఆసక్తి వారికి పూర్తిగా శూన్యం. చాలమంది ఈ లోకానికే ముడిపడిపోయారు. అట్టి వారి పరలోకము భూసంబంధమైనదనే భావిస్తారు.

కొందరి ఉద్దేశాలకు విరుద్ధంగా పరలోకము భూమిపై ఉండదు. భూమిపైన ధనము కూర్చుకొనవద్దని, పరలోకమందు కూర్చుకొనమని (మత్తయి 6:19) యేసుక్రీస్తు స్పష్టముగా బోధించారు. అందువల్ల పరలోకము, భూలోకము ఒకటి కాదనేది స్పష్టము. హెబ్రీ పత్రిక రచయిత పితరులు "పరదేశులు యాత్రికులు"నై యున్నారని వారు ఒక శ్రేష్టమైన దేశమును అనగా పరలోక సంబంధమైన దేశమును (హెబ్రీ 11:13-16) కోరుకున్నారని స్పష్టం చేసాడు. భూమి, పరలోకము ఒకే విధమైనవి అనే దృష్టితో వారు లేరనేది స్పష్టం. ఈ భూమి గతించి పోతుందని మనకు తెలుపబడింది (మత్తయి 24:35; ప్రకటన 21:1). మరియు II పేతురు 3:1-13లో ఈ ప్రపంచము ఏవిధంగా గతించిపోనై యున్నదో దానిని గురించి విపులంగా వివరించబడింది.

పరలోకము ఎక్కడ ఉన్నప్పటికి అది మాత్రము గతించి పోయేస్థలము మాత్రము కాదు అనే విషయాన్ని గుర్తించాలి. ప్రకటన గ్రంథం 21,22 అధ్యాయములలో పరలోకమును గూర్చి అతి సౌందర్యవంతమైన వర్ణన ఈయబడింది. మొదటిగా అది "ఒక క్రొత్త ఆకాశము, క్రొత్త భూమిగా" (21:1) తెలుపబడింది. తరువాత ఒక "పరిశుద్ధ పట్టణము, నూతనమైన యెరూష లేము'' (21:2-4)గా తెలుపబడింది. విమోచింపబడినవారి యొక్క సంతోషకరమైన ఈ నివాసమును గురించి ఉత్తేజ పూరితమైన వర్ణన స్వారూప్యం ఈయబడింది. అది విలువైన రాళ్లతో, శుద్ధమైన సువర్ణముతో కూడినదని వివరించ బడింది (21:9-26). అది పాపము, రోగము, దుఃఖము, మరణము లేని నిత్య నివాసము (4:23-27 7:16-17; 22:3, 15). యోహాను యొక్క దర్శనాలు చాల సాదృశ్యముతో కూడినవని గుర్తుంచుకోవాలి. దాని ఉద్దేశ్యము పరలోకము యొక్క మహిమను సౌందర్యముగా తెలుపుటే. కొందరు చేస్తున్నట్లు ఈ దర్శనాలను అక్షరార్థంతో తీసుకోవడం ఖచ్చితంగా పొరపాటు.

భౌతిక ప్రపంచంలో శరీరంతో ఉన్నందువల్ల మన వ్యక్తిగత అనుభవం ద్వారా పొందిన జ్ఞానము కూడా స్వభావంలో భౌతికమైనవి. అందువలన ప్రస్తుత మన ఉనికిలో పరలోకము ఎలా ఉంటుందో అనే దానిని గురించి స్పష్టంగా అర్థం చేసికోవడానికి సిద్ధపడిలేము. ఈ సందర్భంగా విశ్వాసము ద్వారా నడుచుట ఒక సవాలుతో కూడినది. ఎందుకంటే మనం దృష్టితో నడవలేము గనుక ఆత్మ ఈవిధంగా అనేక విశేష పదాలను చాల విలువైన భౌతిక విషయాలను వినియోగించి పరలోక స్థితి యొక్క విలువను తెలియ పరిచారు.

పరలోకము భౌతిక స్థలము కాదు. "రక్త మాంసములు దేవుని రాజ్యమును స్వతంత్రించు కొననేరవు" (I కొరింధి 15:50) అని పౌలు చెబుతున్నాడు. ఉదాహరణకు దానికి వైరుధ్యంగా పరలోకమును గురించి ముస్లింల భావన పూర్తిగా భౌతికమైనది. పరలోకంలో వివాహ సంబంధాలు కొనసాగుతాయనే అభిప్రాయం కూడా అంతే తప్పు. పునరుత్థానమందు ఎవరునూ పెండ్లి చేసికొనరు, పెండ్లికియ్యబడరు (మత్తయి 22:30) అని యేసు ప్రభువు బాహాటంగా స్పష్టం చేసారు.

ఇటీవల ఒక బోధకుడు పరలోకమును గురించిన ఆతని ఇంద్రియ సంబంధమైన సిద్ధాంతాలను తనకూ ఒక్క ఆ దైవసంబంధమైన స్థానంలో ఉంటుంది అని అంటూ వివరించాడు. ఇటువంటి తప్పుడు అభిప్రాయాలకు బైబిలు సత్యాలలో ఆధారం లేదు.

భౌతికమైన సుఖాలు అసలు లేకుండా అక్కడ పరలోకమును మనం ఏవిధంగా ఆనందించగలమో అనేది అర్థం చేసికోడానికి కష్టంగా ఉండవచ్చు. కాలము గతించు కొద్ది భౌతిక ఆశలన్నీ తగ్గిపోతాయని మనం గుర్తుంచుకోవాలి.

పరలోకము నిత్యమైనది. అందువలన భవిష్యత్ ఉనికి యొక్క ధన్యత మనకు సంక్రమించినపుడు ఇపుడు మనమున్నట్టు అపుడు మనముండము. మనము నిత్యము ఆనందంగా ఉండాలి అంటే ఇది మన విషయములో తప్పని సరిగా జరగాలి.

**-వేయిన్ జేక్సన్**



రక్షణ

# విధేయులైన వారే రక్షింపబడుదురు

## (Only The Obedient will be saved)

-Rick Cunningham

"ఒక సారి రక్షింపబడితే ఎల్లపుడు రక్షింప బడినట్టే" అనేది ఒక సామాన్యమైన నమ్మకం. దేవుని నిజమైన ఆత్మ కలిగి ఒక వ్యక్తి నిజంగా రక్షింపబడినట్లయితే అతడు పడిపోడు. పడిపోతాడు అనేది ఒకవాదన. అతడు పడిపోయినట్లయితే మొదటి స్థానంలో అతడు రక్షింపబడలేదు.

'నిలకడగా అనే సిద్ధాంతం' యదార్ధమైనది కాదు. నిజముగా రక్షింపబడిన, పోయిన, దొరికిన, తిరిగి పోగొట్టుకొనిన ప్రజలకు అది సాధ్యము, అది సహజము. వాస్తవానికి రక్షింపబడిన తరువాత వెనుదిరగవద్దు అని పరిశుద్ధాత్మ మనలను హెచ్చరిస్తున్నారు. పరిశుద్ధాత్మ యిట్లు చెప్పు చున్నాడు- "నేడు మీరాయన శబ్దము వినిన యెడల, అరణ్యములో శోధనదిన మందు కోపము పుట్టించినప్పటి వలె మీ హృదయములను కఠిన పరచుకొనకుడి. నలువది సంవత్సరములు నా కార్యములు చూచి మీ పితరులు నన్ను శోధించిరి. కావున నేను ఆ తరమువారి వలన విసిగి వీరెల్లప్పుడు తమ హృదయాలోచనలలో తప్పి పోవుచున్నారు. నా మార్గములను తెలిసికొనలేరు. గనుక నేను కోపముతో ప్రమాణము చేసినట్లు వారు నా విశ్రాంతిలో ప్రవేశింపలేరని చెప్పితిని. సహోదరులారా జీవముగల దేవుని విడిచి పోవునట్టి విశ్వాసము లేని దుష్ట హృదయము మీలో ఎవనియందైనను ఒక వేళ ఉండునేమో అని జాగ్రత్తగా చూచుకొనుడి" (హెబ్రీ 3:7-12).

మన మాటలు, క్రియలు దేవునితో మన అంగీకారమును నిర్ణయిస్తాయి. "ఒకడు నన్ను ప్రేమించినయెడల అతడు నామాటగైకొనును" మరియు "నన్ను ప్రేమింపనివాడు నామాట గైకొనడు" అని యేసుప్రభువు చెప్పారు (యోహాను 14:23,24). పరిశుద్ధాత్మ ఈ ఉపదేశమును అపొస్తులులకు జ్ఞాపకం చేసారు (యోహాను 14:26).

స్నేహితుడా! మన క్రియలతో నిమిత్తం లేకుండా రక్షణ అనేది ఖచ్చితం అనే తలంపు రానీయకు. మనం రక్షింపబడి నట్లయితే ప్రభువుకులోబడాలి. మరే ఇతరమైన సిద్ధాంతము ప్రభువు సిద్ధాంతము కాదు

-రిక్ కన్నింగమ్

# యేసు ప్రభువు నన్నేమి చేయమన్నారు?

## (What would Jesus have me do?)

**- John Gipson**

ఒకడు దేవుని స్వరమును వినుటకు ఇష్టపడితే ఆతడు యేసు ప్రభువు మాటలు వినును. పేతురు, యాకోబు, యోహాను మొదటిగా దీనిని నేర్చుకున్నారు. ఒక ఎత్తైన పర్వతంపై వారు యేసు ప్రభుని ముఖము సూర్యునివలె ప్రకాశిస్తున్నపుడు ఆయన వస్త్రములు కాంతివలె ప్రకాశిస్తున్నపుడు ఆయునను గమనించారు. ఎంతటి ఉన్నతమైన సందర్భం ! గాని రావలసింది ఇంకా ఉంది. ఒక ప్రకాశవంతమైన మేఘము వారిని కమ్మెను మేఘమునుండి ఒక స్వరము ఇట్లుపలికెను "ఈయన నా ప్రియకుమారుడు, ఈయన యందు నేను ఆనందించుచున్నాను; ఈయన మాట వినుడి" (మత్తయి 17:5). దేవుని స్వరమును గౌరవిస్తే నీవు ఆయన కుమారుని వింటావు.

హెబ్రీ గ్రంథకర్త దీనినంతటిని స్థిరపరస్తూ పూర్వకాలమందు దేవుడు నానాకాలములయందు, నానా విధములుగా మాట్లాడారుగాని, "ఈ దినముల అంతమందు కుమారుని ద్వారా మనతో మాటలాడెను. ఆయున ఆకుమారుని సమస్తమునకును వారసునిగా నియమించెను. ఆయన ద్వారా ప్రపంచములను నిర్మించెను" (హెబ్రీ 1:2) అని పలికెను.

ఈ రోజుల్లో ప్రపంచంలో అనేక స్వరాలు వినబడుచున్నవి. అన్ని స్వరాలకంటే నేను వినవలసినది దేవుని కుమారుని సహవాసమునకు మనలను పిలుస్తున్నారు. "ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా, నా యొద్దకు రండి; నేను మీకు విశ్రాంతి కలుగజేతును. నేను సాత్వికుడను, దీనమనస్సు గలవాడను గనుక మీ మీద నాకాడి ఎత్తుకొని నా యొద్ద నేర్చుకొనుడి (మత్తయి 11:28, 29). అదే యేసు ప్రభువు నిన్ను చేయమనేది నీవు చేసావా? కొరింధు పట్టణములోని విశ్వాసులు దానిని చేసారు, వారు దేవుని కుమారుడైన యేసుక్రీస్తు సహవాసములోనికి ఏవిధంగా పిలువబడ్డారో పౌలు చెబుతున్నాడు. (I కొరింధి 1:9). కొరింధీయులు వినినట్లు నీవు కూడా యేసు ప్రభుని స్వరమును విన్నావా?

ఆయన యందు నమ్మిక యుంచమని యేసు ప్రభువు మనలను పిలుస్తున్నారు. యేసు ప్రభువును బట్టి ఇదే నిత్యజీవము.


కుమారుని యందు విశ్వాసముంచు వాడే నిత్యజీవము గలవాడు. కుమారునికి విధేయుడు కానివాడు జీవము చూడడు (యోహాను 3:36). "ఆయన యందు విశ్వాసముంచు వాడెవడో వాడు ఆయన నామము మూలముగా పాప క్షమాపణ పొందును" అని పేతురు చెబుతున్నాడు (అపో కా॥లు 10:43). యేసు ప్రభువు నన్ను చేయుమనినది చేసినట్లయితే, నీవు ఆయన యందు విశ్వాసముంచుతావు.

పాపముల నిమిత్తము పశ్చాత్తాప పడమని యేసు ప్రభువు అన్నారు. "కాలము సంపూర్ణమైనది, దేవుని రాజ్యము సమీపించి యున్నది, మారు మనస్సు పొంది, సువార్తను నమ్ముడి" అని ఆయన బోధించారు (మార్కు 1:15). మారు మనస్సు నొందుటకు తిరస్కరించిన వారిని యేసు ప్రభువు గద్దించి తీర్పుదినమందు వారికి ఏమి జరుగుతుందో దానిని గురించి హెచ్చరించారు (మత్తయి 11:20-24). యేసు ప్రభువు నన్నేమి చేయమని కోరినా దానిని నేను చేస్తే, నేను పశ్చాత్తాప పడలేను.

క్రీస్తును ఒప్పుకొని, ఆయునను మనుష్యులందరియెదుట అంగీకరించుమని యేసు ప్రభువు నన్ను కోరారు. ఆయన ఇట్లు అన్నారు "మనష్యులయెదుట నన్ను ఒప్పుకొను వాడెవడో పరలోకమందున్న నా తండ్రి యెదుట నేనును వానిని ఒప్పుకొందును. మనుష్యుల యెదుట ఎవడు నన్ను ఎరుగననునో వానిని పరలోక మందున్న నా తండ్రి యెదుట నేనును ఎరుగనందును" (మత్తయి 10:32, 33). అది స్పష్టము. అవునా!

నేను బాప్తిస్మము పొందవలెనని యేసు ప్రభువు కోరుతున్నారు, "నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును, నమ్మని వానికి శిక్ష విధింపబడును" (మార్కు 16:16) అని ఆయన అన్నారు. యేసు ప్రభువు బాప్తిస్మము పొందారు. నన్ను కూడా బాప్తిస్మము తీసుకోవాలన్నారు. దేవుని రాజ్యములో ప్రవేశించుటకు నేను నీటిద్వారా ఆత్మ ద్వారా జన్మించాలి అని ఆయన అన్నారు (యోహాను 3:1-5). యేసు ప్రభువు నన్ను ఏమి చేయుమన్నారో అది నేను చేస్తాను. ఎందుకంటే జీవితము ప్రమాదపుటంచులో ఉన్నది. "కుమారునికి విధేయుడు కానివాడు జీవము చూడడు" (యోహాను 3:36).

-జాన్ గిప్సన్



# రెండంచుల సిలువ
## (The two sided Cross)

*- Olden Cook*

సిలువ రెండు ప్రక్కలు గలది. అది అసహ్యంగా అందంగా కూడ ఉంటుంది. యేసు ప్రభువు అను వ్యక్తి ద్వారా మన పాపములు అక్కడ వ్రేలాడుతున్నాయి గనుక అసహ్యంగా ఉంది. మన రక్షకుడు వ్రేలాడుతూ, మన పాపముల నిమిత్తము చనిపోతున్నారు గనుక అది అందమైనది.

"దేవుడు మన యెడల తన ప్రేమను వెల్లడి పరచుచున్నాడు. ఎట్లనగా మనమింకనూ పాపులమై యుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను" (రోమా 5:4). అసహ్యము దాని అర్ధము దేవుని కుమారునికి భయంకరమైన శ్రమ, మన క్రూరమైన ఊహకు అతీతమైన శ్రమ... సుందరమైనది ఎందుకనగా మనకు విస్తరించిన దేవుని కృప, ఆయన ప్రేమలు దానిపై మలచబడినవి. "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్య జీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను. లోకము తన కుమారుని ద్వారా రక్షణ పొందుటకేగాని లోకమునకు తీర్పు తీర్చుటకు దేవుడాయనను లోకములోనికి పంపలేదు (యోహాను 3:16,17).

కల్వరి కొండపై సిలువపై యేసు ప్రభువు ఎత్తబడినపుడు మన నిస్సహాయ లోయ యొక్క దిగువకు దేవుడు చేరుకుంటున్నాడు. అక్కడ సంభవించిన సంఘటన ఒకేసారి అసహ్యము, సుందరములుగా చేయబడింది. అది పాపము గనుక అసహ్యము. అసహ్యము ఎందుకనగా అందులో పాపముంది, భౌతికంగా ఎవరు పాపము చేసారో వారిపాపములు, నీ పాపాలు, నాపాపాలు... అవి ఆయనకు మేకులు కొట్టారు. మన కొఱకు అది చేయబడినది కాబట్టి అది సుందరంగా ఉంది.


"దూరంలో కొండపై ఒక పాత గరుకు సిలువ ఉంది. అది శ్రమకు అవమానమునకు చిహ్నము. ఎక్కడయితే ప్రియాతి ప్రియమైన, ఉత్తమమైనవాడు తప్పిపోయిన పాపుల ప్రపంచంకోసం వధింపబడ్డాడో ఆ సిలువను నేను ప్రేమిస్తాను, గనుక ఆ పాత గరుకు సిలువను జ్ఞాపకముంచుకుంటాను. చివరకు నా బహుమతులు క్రింద ఉంచేంతవరకు నేను పాత గరుకు సిలువను హత్తుకొని ఒకరోజు దానిని జీవకిరీటంతో మార్చుకుంటాను-" (జార్జి బెన్నార్డ్)

- ఓల్డెన్ కుక్

# రక్షణను గురించి నీవు తెలిసికొనవలసిన మూడు విషయాలు

## (Three Things You should know about Salvation)

**- Jack Harriman**



నీవు రక్షింపబడగలవని మొదటిగా నీవు తెలిసి కొనవలెను. నీవు రక్షింపబడవలెనని దేవుని కోరిక. (II పేతురు 3:9). ప్రతీ మానవుని కోసం క్రీస్తు మరణించాడు. (హెబ్రీ 2:9) ప్రతీ వ్యక్తికి సువార్త ప్రకటించవలసిఉంది. (మార్కు 16:15) ఎందుకు? ఎందుకనగా ప్రతి వ్యక్తి రక్షింపబడగలుగునట్లు సువార్త సందేశమును నీవు అర్థం చేసికొని నమ్మాలి. నీ గత పాపముల నిమిత్తం పశ్చాత్తాప పడాలి. యేసుక్రీస్తునందు నీ విశ్వాసం ఒప్పుకొని బాప్తిస్మము పొందాలి. (అపొ॥కా 2:38). సువార్తకు విధేయత చూపించకుండా ఎవరూ నిన్ను ఆటంక పరచలేరు, సాతానుడు కూడా. నీవు రక్షింప బడతావు.

రెండవదిగా నీ రక్షణను నీవు పోగొట్టు కొంటావని తెలిసికోవాలి. "ఎవడైనను నాయందు నిలిచియుండని యెడలవాడు తీగెవలె బయట పారవేయబడి యెండిపోవును; మనుష్యులు అట్టివాటిని పోగుచేసి అగ్నిలో పారవేతురు, అవి కాలిపోవును (యోహాను 15:6) అని యేసు ప్రభు చెప్పారు. "కడవరి దినములలో కొందరు విశ్వాస భ్రష్టుల గుదురు" అని పౌలు చెప్పుచున్నాడు. (I తిమోతి 4:1) "జయించువాడు ఆలాగున తెల్లని వస్త్రములను ధరించుకొనును; జీవ గ్రంథములోనుండి అతని పేరెంత మాత్రమును తుడుపుపెట్ట బడదు" (ప్రకటన 3:5) అని యేసు ప్రభువు చెప్పినట్లు యోహాను రాసాడు. నీవు అలా


జీవించనట్లయితే నీ రక్షణను పోగొట్టుకొంటావు.

మూడవదిగా నీ రక్షణను నీవు భీమా చేయవచ్చని తెలిసికోవాలి. నీవు దానిని పోగొట్టు కొన నవసరం లేదు, నీవు దానిని పోగొట్టుకొనకుండా దానిని భీమా చేయుటకు చర్య తీసికొనవచ్చు. అది ఎలాగో పేతురు మనకు చెబుతున్నాడు. "మీ విశ్వాసమునందు సద్గుణమును సద్గుణమునందు, జ్ఞానమును జ్ఞానము నందు, ఆశా నిగ్రహమును ఆశా నిగ్రహము నందు, సహనమును సహనము నందు భక్తిని, భక్తి యందు, సహోదర ప్రేమను, సహోదర ప్రేమ యందు దయను అమర్చుకొనుడి. ఇవి మీకు కలిగి విస్తరించిన యెడల అవి... మిమ్మును సోమరులైనను, నిష్ఫలులైనను కాకుండా చేయును.. సహోదరులారా! మీ పిలుపును ఏర్పాటును నిశ్చయము చేసికొనుటకు మరి జాగ్రత్త పడుడి. మీరిట్టి క్రియలు చేయువారైతే ఎప్పుడును తొట్రిల్లరు'' (II పేతురు 1:5-10). నీవు రక్షింపబడగలవు, అపుడు నీ రక్షణతో రెండింటిలో ఒకటి చేయగలవు. దానిని పోగొట్టు కొనగలవు లేదా భీమా చేసికొనగలవు. దేవుడు నీవు రక్షింపబడాలని కోరుతున్నారు. నేను కూడా అదే కోరుతున్నా.

-జేక్ హేరిమన్


**"కావున మనము వినిన సంగతులను విడిచిపెట్టి కొట్టుకొని పోకుండునట్లు వాటియందు మరి విశేష జాగ్రత్త కలిగి యుండవలెను. ఎందుకనగా దేవదూతల ద్వారా పలుకబడిన వాక్యము స్థిరపరచ బడినందున, ప్రతి అతిక్రమమును అవిధేయతయు న్యాయమైన ప్రతి ఫలము పొందియుండగా ఇంత గొప్ప రక్షణను మనము నిర్లక్ష్యము చేసినయెడల ఏలాగు తప్పించు కొందుము? అట్టి రక్షణ ప్రభువు బోధించుటచేత ఆరంభమై, దేవుడు తన చిత్తానుసారముగా సూచక క్రియలచేతను, మహత్కార్యముల చేతను, నానా విధములైన అద్భుత ములచేతను, వివిధము లైన పరిశుద్ధాత్మ వరములను అను గ్రహించుట చేతను, వారితో కూడ సాక్ష్య మిచ్చు చుండగా వినినవారి చేత మనకు దృఢ పరచబడెను"**

**(హెబ్రీ 2:1-4).**



# కుమారత్వము యొక్క భావము
## (The Meaning of Sonship)

*Gordon Hogan*




కుటుంబము కలిగిన తండ్రి ఉండడము ఎంత అద్భుతమైన విషయము! మనము ఒక ప్రేమగల, బాధ్యతగల తండ్రిని, కుటుంబమును కలిగిఉంటే జీవితము సంపూర్ణమైనది ధన్యవంతమైనది. మనము దేవుని పిల్లలమయినపుడు ఆయన కుటుంబము అనబడు యేసు క్రీస్తు సంఘములో భాగమయినపుడు ఇది ఇంకా ఎక్కువయిన సత్యము.

నీటిద్వారా, ఆత్మద్వారా జన్మించినపుడు (యోహాను 3:3-5; అపొ॥కా 2:38) మనం నూతన స్వభావం ధరించుకుంటాము. అపుడు కుమారత్వము యొక్క నిదర్శనము మనలో కనబడుతుంది. ఈ నూతన స్వభావం గూర్చి అపొస్తలుడైన యోహాను మనకు ఇలా చెబుతున్నాడు: మనము దేవుని పిల్లలమని పిలువ బడునట్లు తండ్రి మనకెట్టి ప్రేమనను గ్రహించెనో చూడుడి; మనము దేవుని పిల్లలమే, ఈ హేతువు చేత లోకము మనలను ఎరుగదు; ఏలయనగా అది ఆయనను ఎరుగలేదు. ప్రియులారా, ఇపుడు మనము దేవుని పిల్లలమై యున్నాము. మనవేమవుదుమో అది ఇంక ప్రత్యక్ష

పరచబడలేదుగాని ఆయన ప్రత్యక్షమైనపుడు ఆయన యున్నట్లుగానే ఆయనను చూతుము. గనుక ఆయనను పోలియుందుమని యెరుగుదుము. ఆయన యందు ఈ నిరీక్షణ పెట్టుకొనిన ప్రతివాడును ఆయన పవిత్రుడై యున్నట్టుగా తన్ను పవిత్రునిగా చేసికొనును. పాపము చేయు ప్రతీవాడును ఆజ్ఞను అతిక్రమించును; ఆజ్ఞాతిక్రమమే పాపము. పాపములను తీసివేయుటకై ఆయన ప్రత్యక్షమాయెనని మీకు తెలియును. ఆయన యందు పాపమేమియులేదు. ఆయనయందు నిలిచి యుండువాడెవడును పాపము చేయుడు; పాపము చేయువాడెవడును ఆయనను చూడను లేదు ఎరుగను లేదు.

చిన్న పిల్లలారా, యెవనిని మిమ్మును మోసపరచనీయకుడి. ఆయన నీతిమంతుడై యున్నట్టు నీతిని జరిగించు ప్రతివాడును నీతిమంతుడు. అపవాది మొదటి నుండి పాపము చేయుచున్నాడు గనుక పాపము చేయువాడు అపవాది సంబంధి; అపవాది యొక్క క్రియలను లయపరచుటకే దేవుని కుమారుడు ప్రత్యక్షమాయెను. దేవుని మూలముగా పుట్టిన ప్రతివానిలో ఆయన బీజము నిలుచును గనుకవాడు పాపము చేయుడు; వాడు దేవుని మూలముగా పుట్టినవాడు గనుక పాపము చేయజాలడు." (I యోహాను 3:1-9).

మనము ఆత్మ ద్వారా నడిపింపబడుట కుమారత్వము యొక్క ఋజువు. అనగా దేవుని వాక్యము ద్వారా ఆత్మ బోధించుట అని అపొస్తులుడైన పౌలు చెబుతున్నాడు. పాపపు బంధకాలనుండి విడిపింపబడిన మనము స్వతంత్రులము. మన పరలోకపు తండ్రితో ప్రత్యేకమైన సన్నిహిత సంబంధం కలిగి ఉంటాము. పౌలు ఏమి వ్రాస్తున్నాడో గమనించు : "కాబట్టి సహోదరులారా, శరీరానుసారముగా ప్రవర్తించుటకు మనము శరీరమునకు ఋణస్థులము కాము. మీరు శరీరానుసారముగా ప్రవర్తించినయెడల చావవలసినవారై యుందురుగాని ఆత్మచేత శరీర క్రియలను చంపిన యెడల జీవించెదరు. దేవుని ఆత్మచేత ఎందరు నడిపింపబడుదురో వారందరు దేవుని కుమారులై యుందురు. ఏలయనగా మరల భయపడుటకు మీరు దాస్యపు ఆత్మను పొందలేదుగాని దత్తపుత్రాత్మను పొందితిరి. ఆ ఆత్మను కలిగినవారమై మనము- అబ్బా తండ్రీ అని మొఱ్ఱపెట్టుచున్నాము. మనము దేవుని పిల్లలమని ఆత్మతానే మన ఆత్మతో కూడా సాక్ష్యమిచ్చుచున్నాడు. మనము పిల్లలమైతే వారసులము, అనగా దేవుని వారసులము; క్రీస్తుతోకూడా మహిమ పొందుటకు ఆయనతో శ్రమపడినయెడల క్రీస్తుతోడి వారసులము'' (రోమా 8:12-17).



కుమారత్వము యొక్క మరొక ఋజువు క్రమశిక్షణతో దేవుని జ్ఞానము పొందుటకు మన అంగీకారము. హెబ్రీ గ్రంథకర్త ఇలా వివరిస్తున్నాడు:


"మీరు పాపముతో పోరాడుటలో రక్తము కారునంతగా ఇంక దానిని ఎదిరింపలేదు. మరియు నా కుమారుడా, ప్రభువు చేయు శిక్షను తృణీకరించకుము, ఆయన నిన్ను గద్దించినపుడు విసుగకుము. ప్రభువు తాను ప్రేమించువానిని శిక్షించి తాను స్వీకరించు ప్రతి కుమారుని దండించును అని కుమారులతో సంభాషించినట్లు మీతో సంభాషించు ఆయన హెచ్చరికను మరచితిరి. శిక్షాఫలము పొందుటకై మీరు సహించుచున్నారు. దేవుడు కుమారులునుగా మిమ్మును చూచుచున్నాడు. తండ్రి శిక్షింపని కుమారుడెవడు? కుమాళ్లయిన వారందరు శిక్షలో పాలు పొందుచున్నారు, మీరు పొందని యెడల దుర్బీజులేగాని కుమారులు కారు. మరియు శరీర సంబంధమైన తండ్రులు మనకు శిక్షకులైయుండిరి. వారియందు భయభక్తులు కలిగి యుంటిమి; అట్లయితే ఆత్మలకు తండ్రియైన వానికి మరి యెక్కువగా లోబడి బ్రతుకవలెను గదా! వారు కొన్ని దినముల మట్టుకు తమ కిష్టము వచ్చినట్టు మనలను శిక్షించిరి గాని మనము తన పరిశుద్ధతలో పాలుపొందవలెనని మన మేలుకొరకే ఆయన శిక్షించుచున్నాడు. మరియు ప్రస్తుతమందు సమస్త శిక్షయు దుఃఖకరముగా కనబడునేగాని సంతోషకరముగా కనబడదు. అయినను దానియందు అభ్యాసము కలిగినవారికి అది నీతియను సమాధానకరమైన ఫలమిచ్చును. (హెబ్రీ 12 : 4-11). మనము ఆయన చిత్తమును జరిగించిన యెడల ఆయనకు ఒక్కడై జన్మించిన కుమారుడైన యేసుక్రీస్తు, మన అన్నతో పరలోకము యొక్క సంపదలు పంచుకుంటామని వాగ్దానంచేసిన మన తండ్రియైన దేవుడు స్తుతింపబడుగాక.

-గోర్డన్ హోగన్

# దేవుని సర్వాంగ కవచము

## (The Whole Armour of God)

**- *Wayne Barrier***



బైబిలు సాతానును వేూనకారి (ప్రకటన 12:9) అబద్ధికుడు తంత్రగాడు (II కొరింథి 2:11) కుయుక్తుడు (II కొరింథి 11:3) దుష్టుడు (I యోహాను 2:13) గర్వాంధుడు (I తిమోతి 3:6) లోకాధికారి (ఎఫెసి2:2) భయంకరుడు (లూకా8:29) దేవునికి విరోధి (I పేతురు 5:8) అని వివరించింది. వాడు చెడుకు జనకుడు దేవునికి మానవునికి నిత్యమైన శత్రువు.

సాతానుయొక్క శక్తినిగురించి ప్రభావాన్ని గురించి మనం పదేపదే హెచ్చరించబడ్డాము. వాని చిత్తమునకు విధేయులమైతే మనం నిత్య నాశనమై నిత్యనరక పాత్రులం. వాడు 'రక్త మాంసములకంటే' బలవంతుడైనప్పటికి సాతానుతో పోరాటములో మనం దేవుని నడిపింపును అనుసరిస్తే జయించగలం. ఇట్టి పోరాటంలో సహాయపడుటకు సూచనలు

విపులంగా ఎఫెసి 6:10-18లో ఈయబడింది. "తుదకు ప్రభువు యొక్క మహాశక్తిని బట్టి ఆయనయందు బలవంతులైయుండుడి. మీరు అపవాది తంత్రములను ఎదిరించుటకు శక్తిమంతులగునట్లు దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుకొనుడి. ఏలయనగా మనము పోరాడునది శరీరులతోకాదు, గాని ప్రధానులతోను, అధికారులతోను, ప్రస్తుత అంధకార సంబంధులగు లోకనాధులతోను, ఆకాశ మండలమందున్న దురాత్మల సమూహములతోను పోరాడుచున్నాము. అందుచేతను మీరు ఆపద్దినమందు వారిని ఎదిరించుటకును, సమస్తమును నెరవేర్చినవారై నిలువబడుటకును శక్తిమంతులగునట్లు దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుకొనుడి. ఏలాగనగా మీ నడుమునకు సత్యమను దట్టి కట్టుకొని నీతియను మైమరువు తొడుగుకొని నిలువబడుడి. ఇవన్నియుగాక విశ్వాస మనుడాలు పట్టుకొనుడి, దానితో మీరు దుష్టుని అగ్నిబాణములన్నిటిని ఆర్పుటకు శక్తి మంతులవుదురు. మరియు రక్షణయను శిరస్త్రాణమును, దేవుని వాక్యమను ఆత్మ ఖడ్గమును ధరించుకొనుడి. ఆత్మవలన ప్రతి సమయమందును ప్రతీ విధమైన ప్రార్ధనను విజ్ఞాపనను చేయుచు ఆ విషయమై సమస్త పరిశుద్ధుల నిమిత్తమును పూర్ణమైన పట్టుదలతో విజ్ఞాపన చేయుచు మెలకువగా ఉండుడి (ఎఫెసి 6:10-18). సాతానుని చేతి పనిని ప్రతిస్థలంలో ప్రతిరోజు చూడవచ్చు. హత్య, వ్యభిచారం,(Child abuse) లంచగొండితనం; యుద్ధం (human starvation) తిరస్కారము, విగ్రహారాధన, త్రాగుడు, మాదక ద్రవ్యాలు, మరియు కరవు. ఈ సమస్యలను నివారించుటకు మానవ జ్ఞానముపై అధికారముపై ఆధారపడి మానవుడు ప్రయత్నిస్తున్నాడుగాని విజయం సాధించలేకపోతున్నాడు. వాటిని జయించుటకున్న శక్తివంతమైన ఆయుధాలు చాల తేలికగా కనబడుతావిగాని అవి శక్తివంతమైనవి. లోతైనవి. ఎందుకనగా అవి మనకు దేవుని నుండి వచ్చినవి. సత్యము, నీతి, శాంతి సువార్తను తయారు చేయడం, విశ్వాసం, రక్షణ, దేవుని వాక్యము, ప్రార్థన, పట్టుదల, మెళకువ అనునవి.


ప్రభువుపైన ఆయన బలము యొక్క శక్తిపైన మనం ఆనుకొంటే మన జీవితాలలో సాతానుడు ఓడింపబడతాడు. కేవలం ఈ నమ్మకంపైనే విజయం యొక్క నిశ్చయము మనకున్నదా?

-వేయిన్ బేరియర్

# నిమ్మళించి దేవుని మాట విను

## (Be Quiet and Listen to God)

*- Bill Keele*



కీర్తనాకారుడు ఇట్లు చెబుతున్నాడు "ఊరకుండుడి నేనే దేవుడనని తెలిసికొనుడి; అన్యజనులలో నేను మహోన్నతుడనగుదును, భూమి మీదనేను మహోన్నతుడనగుదును". (కీర్తనలు 46:10). ఇంకా హబక్కుకు ఇలా అంటున్నాడు-" యెహోవా తన పరిశుద్ధాలయములో ఉన్నాడు, ఆయన సన్నిధిని లోకమంతయు మౌనముగా నుండునుగాక" (హబక్కుకు 2:20). మౌనముగా ఉండడమంటే నీవు మానవ చర్యల వల్ల అధిగమించబడకుండులాగున నెమ్మది అయిపోడం. కొందరు నెమ్మదిగా ఉండలేరు, ఎందుకనగా రోజులో ఉన్న ఇరవైనాలుగు గంటలలో వారు ముప్పైఆరు గంటలపనిని చొప్పించారు గనుక. వారి సమయాన్ని ఇహపరమైన కార్య కలాపాలతో నింపుకున్నారు గనుక ఇక ఏరకమైన సందేశము తీసికోలేరు.

మౌనంగా ఉండడమంటే నీ స్వంత భావాలు, నీ స్వంత దృక్పధాలు నీ జీవితాన్ని అధిగమించకుండా చేసుకోవడం. ఈవిధమైన వ్యక్తి ఏ ఇతర విషయాలు తన జీవితంలో ప్రభావితంకాకుండా తనను తాను మలచుకున్నాడు, దేవుడు కూడా! ఇట్టి వ్యక్తికి తన స్వంత భావాల వల్ల మలచబడడం అనేది స్వార్థం అనే పల్చటి ముసుగు.

మౌనంగా ఉండుట అంటే నీవు

చేస్తున్నదానిని సమర్థించుకొనకుండ ఆగుట. ఎందుకనగా నీ స్వాధీనంలో లేని పరిస్థితులవల్ల నీవు పట్టపడినందువల్ల ఇతరులను నిందించడం, పరిస్థితులను నిందించడం, దేవుని నిందించడం- ఇట్టి పరిస్థితులన్ని ఒక వ్యక్తిని దేవునిముందు మౌనంగా ఉండునట్లు చేస్తాయి.

దేవునిమాట వినడం అంటే వాక్యములోనికి పోవడమే (II తిమొతీ 3:16,17). అనగా ఒక్కసారే పరిశుద్ధులందరికి అప్పగించబడిన సత్యమునకు ప్రాధాన్యత నీయడం (యూదా 3). అనగా మనుష్యుల యొక్క మత ఆచారాలు, సిద్ధాంతాలు తిరస్కరించుట. అనగా ఆయన గ్రంథమును తెలిసికొనుట.

దేవునిమాట వినడం అంటే లేఖనములు ఉద్దేశించిన ప్రకారము నీ అనుదిన జీవితంలో ఆ దేవునిని ఆచరణలో కలిగి యుండులాగున ఆయన ధర్మశాస్త్రమును ధ్యానించడం.

దేవుని మాట వినడం అంటే భావాలు, అంతరాత్మ, చెప్పనాతీతమైన సంఘటనలు వ్రాయబడిన వాక్యమును నిరర్థకము చేయుటకు తిరస్కరించడంకాదు, కలలు, శకునాలు, మబ్బులేర్పాటు, వింత స్వరాలు వ్రాయబడిన వాక్యాన్ని మార్చలేవు. ఒక మంచి మనసాక్షికూడా దేవుని వాక్యమును మార్చలేదు.

దేవుని మాటను వినుట అనేది ఒకరి స్వంత జీవితంలోకి వ్రాయబడిన దేవుని చిత్తాన్ని అనుసరించుటకుగల విశాలతతో కూడినది. ఒకరు వాదిస్తారు, ఒకరు అర్థంచేసికోడానికి చూస్తారు. ఒకరు తప్పించు కుంటాడు, మరొకడు ఆపాదించుటకు చూస్తాడు. ఒకడు తాత్పారం చేస్తాడు మరొకడు ఆచరణలో పెట్టుటకు చూస్తాడు.

మౌనముగా ఉండి దేవుని మాటను వినుట అంటే దేవుని వాక్యమైన బైబిలులోనికి పోయి, దానికి విధేయత చూపుటే!


-బిల్ కీల్



# సిలువనెత్తికొని

## (Take up the Cross)

*- T. Pierce Brown*



మార్కు 8:34 చదువుతున్నపుడు, ఈ వచనంలో యేసు ప్రభువుని వెంబడించుటకు ఒకడు "తన్నుతాను ఉపేక్షించుకొని", "తన సిలువనెత్తుకొని" అనే రెండు అంశాలకు ప్రాధాన్యతనిస్తూ చేయబడిన ప్రసంగం నేనెపుడూ వినినట్టు లేదు అనే తలంపు వచ్చింది. నేను విన్నాను చాల మందికి బోధించాను. ఒకడు పాపక్షమాపణ, పరిశుద్ధాత్మవరం, నిత్యజీవం, సంతోషం, శాంతి అనే ఆశీర్వాదాలను పొందగలడు అని తెలియజేస్తుంది అని విన్నాను గాని తన్నుతాను ఉపేక్షించుకోవడం, తన సిలువనెత్తుకోవడం వంటివాటి యొక్క సంపూర్ణ ఆవశ్యకతను గురించి ఎపుడు వినినట్టు గుర్తులేదు. "నేను బాగున్నాను", నీవు బాగున్నావు" "జీవితం ఇంకా ఎక్కువ ఎట్లు అనుభవించగలం"; లేదా కొన్ని సందార్భాలలో ఒక పాతకాలపు బోధకుని ద్వారా, రక్షింపబడుటకు నేనేమి చేయవలెను" వంటివే నేను విన్నాను. వీటితో పాటు విశ్వాసము, మారు మనస్సు, ఒప్పుకోలు, మరియు బాప్తిస్మము గురించి బోధించబడిందిగాని క్రీస్తును వెంబడించుటలో ఏమి ఇమిడి ఉంది అనే దానిపై ఎవరినుండి ఎక్కువ వినలేదు.

మనలో అనేకమంది 'తన్నుతాను ఉపేక్షించుకోవడం' అంటే ఏమిటి అని ఆలోచించి ఉండరని నా అభిప్రాయం. అది స్వయంను ఉపేక్షించడం. ఉండకూడని వాటిని కలిగి ఉండాలనుకోవడం అనే తలంపులో నేను ఎదిగానని నా తలంపు. నేను ఒక మంచి వేసవిరోజు నా పొరుగువాని పుచ్చకాయల పొలముదాటి వెళ్తూ అతడు నన్ను ఒక పుచ్చకాయ తీసికోనీయడు అని తెలిసి నాకు కావలసినా దానిని నేను తీసికోను. తన్ను తాను ఉపేక్షించుకోవడం

అంటే ఇదే అయ్యుండవచ్చు.

స్వయంను త్యజించడమంటే స్వయం కొన్ని విషయాలను త్యజించడం కాదుగాని ఉపేక్షించేది తనను తానే అనేది నేను అనేక సంవత్సరాలు బోధించిన తరువాత నాకు స్ఫురించింది. పాపము (SIN) మధ్యలో ఉండే అక్షరము 'I' మాట సూచించినట్టు మనము "అంతా స్వయం నీవేమి కాదు" అని గాని మనము "స్వయం ఏమీకాదు అంతా నీవే" అనే దానికి రావాలి. క్రైస్తవుడుగా నుండుటకు మనం స్వయంను త్యజించాలి. పౌలు గలతీ 2:20లో ఇలా అన్నాడు: ''ఇకను జీవించువాడను నేను కాను, క్రీస్తే నా యందు జీవించు చున్నాడు".

ఈ వ్యాసంలో ముఖ్యంగా నేను "తన సిలువనెత్తుకొని'' అనే అంశాన్ని ముఖ్యమైనదిగా భావిస్తున్నాను. బహుశః అది తప్పుగా వాడిన భావన అయి ఉండవచ్చు. ఒకడు తన కాలు విరిగి నట్లయితే "అది ఒక సిలువ దానిని నేను భరించాలి" అని చెప్పవచ్చు. ఆతని భార్య ఆతనిని సాధిస్తూ ఉంటే "నేను ఆ సిలువను భరించాలి" అని ఆతడు తలంచవచ్చు. ఏదుఃఖమయినా, నష్టమైన, లేదా కష్టమైన గాని నా 'సిలువ'గా చెప్పబడుతుంది. కొన్ని సార్లు ప్రజలు తమలోటుపాట్లు, తమ పాపాలు సిలువగా చెబుతారు. "నాకు కోపస్వభావం ఉంది అది నేను భరించవలసిన ఒక సిలువ."

తరచు జీవితంలో సంభవించే మార్పులను నెమ్మదిగా భరించడం ఒక సుగుణం. అది మనలో చాల మందికి లేదు. క్రైస్తవ్యము stoicism యొక్క ఒక రూపం కాదు. సిలువ మనపైన పడినది ఏమికాదు. సిలువ మనం ఎత్తుకోవలసినది. అది మనం తప్పించుకొనని ఒక బహిరంగ ఎంపిక, మనం క్రీస్తును సేవించుటకు ధైర్యంగా ఎంచుకొంటే దాని ఫలితంగా కొన్ని కష్టాలను శ్రమలను, హింసలను, అనుభవించాలి. మన క్రైస్తవ సహవాసము వల్ల, నీవు నేను మన భారములను ఒకరికొకరు వహించునపుడు "అది సిలువనెత్తుకొనుట" అని చెప్పవచ్చు. విశ్వాసము యొక్క మంచి పోరాటమును పోరాడుతున్నపుడు మనం అపహసించబడి, హేళన చేయబడి, హింసింపబడి లేదా ద్వేషింపబడినపుడు అది సిలువనెత్తుకొనుట అనబడుతుంది. మనం హేళన చేయబడురీతిలో ప్రవర్తించుట వల్ల హేళన చేయబడితే మనం వింతగా ఉన్నాము. గనుక అపహసించబడితే, మనం మొండిగా లేదా అనహ్యంగా ఉన్నందువల్ల తిరస్కరించబడితే, అపుడు మనం "నా సిలువనెత్తుకొని యేసును వెంబడించాను" అనడానికి ఏవిధమైన హక్కులేదు.

-టి. పియర్స్ బ్రౌన్

# లోన కొద్దిపాటి తీపి (పంచదార)
## (A Little Bit of Sugar Inside)

**- Betty Tucker**

ఒకతల్లి తన ఆరు సంవత్సరాల కుమార్తెను హత్తుకుంది. అమ్మా "నిన్ను ఇంత తీపిగా చేసిందేమిటి"? అని ఆమె అడిగింది. దానికి ఆ చిన్న బాలిక ఇలా అంది, "బహుశః దేవుడు నన్ను చేసినపుడు లోన కొంచెం పంచదార వేసాడనుకుంటాను". యేసుప్రభువు యొక్క సలహా వినండి: ఇయ్యుడి, అప్పుడు మీకు ఇయ్యబడును, అణచి, కుదిలించి, దిగజారునట్లు నిండు కొలతను మనుష్యులు మీ ఒడిలో కొలుతురు. మీరు ఏ కొలతతో కొలుతురో ఆ కొలతతోనే మీకు మరల కొలువబడును" (లూకా 6:38).

మంచితనము గొప్ప లాభములను తెస్తుంది. సామెతలు 21:21 లో ఆయన తలంపు ప్రతిధ్వనించింది. " నీతిని కృపను అనుసరించువాడు, జీవమును నీతిని, ఘనతను పొందును" (సామెతలు 21:21).

**కొన్ని గుణాలు**

**మర్యాద :** మర్యాద అనేది ప్రపంచమంతటికి తెలిసినదే. పేతురు మొదటి పత్రిక మూడవ అధ్యాయంలో ఇలా అంటున్నాడు "తుదకు మీరందరు ఏక మనస్కులై యొకరి సుఖ దుఃఖములయందు ఒకరు పాలుపడి సహోదర ప్రేమగల వారును, కరుణాచిత్తులును, వినయ మనస్కులునై యుండుడి" (I పేతురు 3:8).

రూతు తన ప్రియమైన అత్త నయోమితో తాను ఎరుగని దేశానికి వచ్చింది. ఎండలో పొలం కోయువారి వెనుక పరిగెఏరుతూ పొలంలో పనిచేసింది. ఆమె మంచి మర్యాదలు, చిరునవ్వు బోయజు హృదయాన్ని గెలిచాయి (రూతు 2:11). చివరకు ఇద్దరు వివాహం చేసికొన్నారు. రూతు గనుక మంచిగా మర్యాదగా ప్రవర్తించి ఉండకపోతే ఈ సంతోషకరమైన కథ మరొక రకంగా మలుపు తిరిగి ఉండేది.

**నేర్పరితనం :** ఈ గుణం గలవారు కొన్ని సున్నితమైన స్థలాలలో వ్యతిరేకతను చవిచూస్తారు. సామెతలు 25:11లో జ్ఞాని ఇలా అంటున్నాడు, "సమయోచితముగా పలుకబడిన మాట చిత్రమైన వెండి పళ్లెములో నుంచబడిన బంగారు పండ్ల వంటిది". కొందరు సమయోచితమైనమాట సరియైన

సమయంలో చెప్పేవరము కలిగి ఉన్నారు. బైబిలులోని పుటలను మనం వెతికిన యెడల ఎస్తేరు గొప్ప లాభం పొందుటకు నేర్పరితనంను ఉపయోగించింది. రాజుకొరకు ఒక విందుచేసి హామానును దానికి ఆహ్వానించింది. హామాను యూదులకు రూఢియైన శత్రువు. పర్షియాలో నివసిస్తున్న ప్రతి ఇశ్రాయేలీయుని చంపుటకు అతడు పథకం వేసాడు. రాణియైన ఎస్తేరు గొప్ప గుణ లక్షణాలను చూపుతూ తన కోరిక ఏమిటో రాజుకు తెలియచేయుటకు బహు తెలివిగా కనిపెట్టింది. గర్విష్టియైన హామానును మరొక విందుకు ఆహ్వానించింది. సరియైన సమయం ఆసన్నమైనపుడు నేరము చూపుతూ... "మా విరోధియగు ఆ పగవాడు దుష్టుడైన యీ హామానే" (ఎస్తేరు 7:6) అని అన్నది.

**ఓర్పు :** దేవుని ఓర్పును గురించి చూచుటకు అమాలేకీయులకు ఆయన చేసిన వాగ్దానం చూద్దాం. నిర్గమ కాండం 17:14లో "నేను అమాలేకీయుల పేరు ఆకాశము క్రింద నుండకుండ బొత్తిగా తుడిచి వేయుదును" (నిర్గమ 17:14).

వందసంవత్సరాలు, 200 వందల సంవత్సరాలు, 300వందలు - ఇంకా అమాలేకీయులు వారి యుద్ధాలను జరుపుతూనే ఉన్నారు. వాగ్దానం నెరవేర్చుటకు పూర్వం నాలుగువందల మూడు సంవత్సరాలు గతించాయి. I సమూయేలు 15:2లో "సైన్యముల కధిపతియగు యెహోవా సెలవిచ్చునదేమనగా- అమాలేకీయులు ఇశ్రాయేలీయులకు చేసినది నాకు జ్ఞాపకమే" అంటున్నారు. అపుడు వారి నందరిని సంపూర్తిగా నాశనం చేయమని సౌలు రాజుకు చెప్పారు.

యాకోబు క్రైస్తవులను "సహోదరులారా, ప్రభువురాకడ వరకు ఓపిక కలిగి యుండుడి" అని (యాకోబు 5:7) అంటున్నాడు. ఇంతకు పూర్వమునకు ఇలా చెప్పాడు. "మీ విశ్వాసమునకు కలుగు పరీక్ష ఓర్పును పుట్టించును" (యాకోబు 1:3).

బిడ్డలు మంచివారుగా కావాలి అంటే మనం వారితో ఓర్పుగా పని చేయాలని ఎరుగుదుము. సుందరమైన పుష్పాలు, శ్రావ్యమైన సంగీతంనకు కూడా ఓర్పు, సహనంతో కూడిన పని అవసరం.

"లోపల కొద్దిపాటి పంచదార" అను అంశాన్ని మనకు పరిచయం చేసిన చిన్న బాలికవలె మనము కూడ చెప్పులాగున జీవించుదాం.

-బెట్టీటకర్



# ప్రభువా సహాయం చేయి
## (Help Lord)

**- Demar Elam**

"ప్రభువా సహాయం చేయి" అని అరచే పరిస్థితిలో నీ జీవితంలో ఎపుడయినా ఉన్నదా? కీర్తనాకారుడైన దావీదు అలా చేసాడు. "యెహోవా నన్ను రక్షింపుము, భక్తి గలవారు లేకపోయిరి, విశ్వాసులు నరులలో నుండకుండ గతించిపోయిరి" (కీర్తనలు 12:1). ఈ దినాలలో మానవుని యొక్క పాపస్థితి ఒకనిని అదే మాటలు అరుచులాగున చేయుచున్నది. మనుష్యులలో దుష్టత్వము ప్రబలుతున్నపుడు నీతిమంతులు కొన్ని సందర్భాలలో నిరుత్సాహపడుతున్నారు. ఆత్మీయ స్థితిగల మనుష్యులు దుష్ట సమాజ యొక్క ప్రవాహములో కొట్టుకు పోయి నీతిగా నడవలేకపోయినపుడు బాధ కలుగుతుంది. వెలుగు యొక్క బిడ్డలు ఆ వెలుగులో నడచుటకు విఫలమైనపుడు మానవుని భవిష్యత్ చీకటిగా భయంపెట్టేదిగా కనబడుతుంది.

'ప్రభువా సహాయపడు' అని అరచే దావీదులు మన దినాలలో ఏరి? మానవుని పొరపాటు ఈరోజుల్లో భూమిలో చాలగొప్పది, వాటిలో నిమగ్నమైనవారు గద్దింపబడుదురు. జ్ఞాని వ్రాస్తున్నాడు "తన మూఢత్వమును మరల కనుపరచు మూర్ఖుడు కక్కినదానికి తిరుగు కుక్కతో సమానుడు" (సామెతలు 26:11). కొందరు వ్యక్తులు జీవితాలలో ఈ కారణము వలననే బుద్ధిహీనమైన, దుష్టక్రియలను పదే పదే చేయడం మనం చూస్తూంటాము.

గనుక నీతిమంతుడు 'ప్రభువా సహాయంచేయి' అని అరుస్తాడు. అపుడు దేవుడు నీతిమంతులను ఎన్నడు విడవడు అని అభయమిచ్చే యెషయ 41:10-14 లాంటి బైబిలు వచనాలు చాల గుర్తుచేసుకుంటాడు.

దేవుడు యాకోబును, ఇశ్రాయేలు ప్రజలను విని సహాయపడినట్టు మనము ధైర్యము వహించి ఈ రోజు నీతిమంతుడు గనుక "ప్రభువా సహాయంచేయి" అని కేకపెడితే దేవుడు అదే నీతియను దక్షిణహస్తముతో వారిని లేవనెత్తును. మనము ఆత్మీయంగా ఎదిగి వృద్ధి చెందాలి. ప్రతిక్రైస్తవుడు క్రీస్తులో పరిపూర్ణత చెందుటకు వ్యక్తిగతంగా బాధ్యుడు. "ప్రభువా సహాయంచేయి' అని అరిచి వారిని విడిపించే దేవుని బలమైన హస్తంకోసం కనిపెట్టే దేవుని గొప్పవ్యక్తులు ఈ రోజులో ఏరి?

**-డేమర్ ఈలమ్**

# 'రెక్వీమ్' - మనరాజుకు తగినది
# (A Requiem worthy of our King)

*- Mark Hall*

బ్రాహం యొక్క సంగీతము నేను వినిన వాటన్నిటిలో చాల శ్రావ్యమైంది. 'రెక్వీమ్' అనేది ఒక వ్యక్తి మరణించిన తరువాత ఆ వ్యక్తి యొక్క జీవిత విధానాన్ని గురించి జ్ఞాపకం చేసికొంటూ అతని శాంతిని కోరుతూ అంకితం చేయబడిన కూర్పు. ఈ కూర్పుచేసిన వ్యక్తి అంటున్నాడు: బ్రాహం రచించిన రెక్వీమ్ మానవులందరికొరకు కూర్చబడింది. ఇందలి పదాలు యెషయా 40:6-8 నుండి గ్రహింపబడినవి : "ఆలకించుడి, ప్రకటించుమని ఒకడు ఆజ్ఞ ఇచ్చుచున్నాడు, నేనేమి ప్రకటింతునని మరియొకడడుగుచున్నాడు. సర్వశరీరులు గడ్డియైయున్నారు. వారి అందమంతయు అడవి పువ్వువలెనున్నది, యెహోవా తనశ్వాసము దానిమీద ఊదగా గడ్డియెండును పువ్వువాడును, నిశ్చయముగా జనులు గడ్డివంటివారే, గడ్డియెండిపోవును దాని పువ్వువాడిపోవును, మనదేవుని వాక్యము నిత్యము నిలుచును" (యెషయా 40:6-8). బ్రాహం రచించిన సంగీతము ఒక ప్రవాహం. నేను దానిని వినినపుడు "ఇంచుమించు నేను ఈ భూమిపై వినినవాటికంటే పరలోకమందలి గానంకు ఇది సమీపంగా ఉండవచ్చు అని తలంచాను".

రెక్వీమ్ సంగీత కూర్పుగా గతానికి చెందినది, ఎందుకనగా అది సాధారణంగా రాజవర్గంకోసం రాయబడింది. రాజయిన యేసు ప్రభుని గురించి నేను తలపోస్తుండగా మనం పాడేపాటలన్ని ఆయనకోసం ఆయనను గురించే, అయినపుడు ఆ గొప్ప యజమానికి సరిపడిన ఓ రెక్వీమ్‌ని ఒకడు రాయుటకు ఎలా ప్రారంభించగలడు? అని నేను ఆశ్చర్యపడసాగాను. ప్రపంచంలోని కూర్పుగాళ్లనందరిని సమావేశపరచి ఎన్నడు రాయబడని ఒక గొప్ప గీతం రాయమని అడిగితే అది సరియైనదా? ఒకడు ప్రపంచంలోని ప్రతి వాయిద్యబృందాన్ని అద్దెకు తెచ్చుకొని సంగీతం ఆలపిస్తే అది ఆయనకు న్యాయం చేకూరుస్తుందా? భూమిపైనున్న ప్రతివ్యక్తి ఈ అద్భుతగానం చేయుటకు కూడినట్లయితే వారి స్వరాలన్నీ, సౌందర్యవంతంగా, వారి సమైక్యత ఖచ్చితంగా ఉండి రాజును గౌరవించేటంతగా ఉండగలవా?


బ్రాహం యొక్క రెక్వీమ్ జర్మనీ భాషలో రాయబడింది. మన గౌరవ వందనం ఏ

భాషలో రాయగలం? మన కీర్తన పుస్తకాలనుండి మనం ఒకపాటపాడుతాం, అది ఇలా ఉంది – "ప్రియమైన స్నేహితుడా నీకు కృతజ్ఞతకు నేను ఏ భాషను అరువు తెచ్చుకోను?'' ఈ మాటలలోని సందేశమేమంటే మన హృదయంలోని కృతజ్ఞతను యేసు క్రీస్తుకు సరియైన రీతిలో చెప్పగలుగుటకు తగిన భాష ఏదియు లేదు. మన తలంపులలోని భావమును చక్కగా తెలియచెప్పగల పదాలు ప్రపంచంలోని ఏ భాషలోను లేవు. యేసుక్రీస్తు ప్రభువు మనకు చేసినదానికి మన కృతజ్ఞతను తెలుపుకొనుటకు రెక్విమ్ రచించుట సరియైన మార్గము కాదని స్పష్టమయింది. ఆయన చూపించిన ఈ ప్రేమకు మనం ఏ విధంగా బదులు ఇయ్యగలం? ఏమి తీసికొనివచ్చి మహోన్నతుడైన దేవుని సన్నిధిని నమస్కారము చేతును? దహనబలులను ఏడాది దూడలను అర్పించి దర్శింతునా? వేలకొలది పొట్టేళ్లను వేలాది నదులంత విస్తారమైన తైలమును ఆయనకు సంతోషము కలుగజేయునా? నా అతిక్రమమునకై నా జ్యేష్ఠపుత్రుని నేనిత్తునా? నా పాపపరిహారమునకై నాగర్భఫలమును నేనిత్తునా? మనుష్యుడా ఏది ఉత్తమమో అదినీకు తెలియజేయబడియున్నది; న్యాయముగా నడచుకొనుటయు, కనికరమును ప్రేమించుటయు దీనమనస్సు కలిగి నీదేవుని యెదుట ప్రవర్తించుటయు, ఇంతేగదా యెహోవా నిన్నడగుచున్నాడు. (మీకా 6:6-8). మరియు యోహాను 14:15లో "మీరు నన్ను ప్రేమించినయెడల నా ఆజ్ఞలననుసరించుదురు'' అని వివరిస్తున్నారు.

ఈ వచనాలు ఏమి తెలియజేస్తున్నాయి అంటే దేవునికి కావలసింది మన హృదయం మన ఆంతరంగిక విధేయత. అంతేగాని ఏవిధమైన అర్థములేని శూన్యమైన బాహ్యమైన భావాలుకాదు. ఇది నిజమైన విధేయత. మన సృష్టికర్తకు ఉన్నతమైన స్తుతిని మనం సమర్పించగలగుతున్నాము.

ప్రియాతి ప్రియమైన స్నేహితుడా! నీకు కృతజ్ఞత తెలుపుకోడానికి ఏ భాషను నేను అరువు తెచ్చుకోను? విధేయత అనేభాష.

-మార్క్‌హాల్



# క్రైస్తవ గృహము
# (The Christian Home)

**- Harry Porter**

గృహాన్ని గూర్చి బైబిలులో చాల విషయాలు కలిగి ఉండడం ఆసక్తికరం. భార్య భర్తలు పిల్లలను సాకడం, ఒకరినొకరు ప్రేమించుకోవడం ఒకమంచి జీవితం కలిగి ఉండడం. సమస్య ఏమంటే ఎక్కువమంది ప్రబోదాన్ని తీసుకోరు. అది ఏమి చెబుతుందో తెలిసిన చాల మంది స్వార్థం వల్ల, దేవుని అధికారంపట్ల నిర్లక్ష్యం వల్ల దానిని అనుసరించరు.

ఒకచక్కని క్రైస్తవ ఉపదేశకుడు, బోధకుడునైన వానినుండి ఇటీవల నేను ఈ క్రింది మాటలు చదివాను: ‘‘క్రైస్తవుల వివాహం సౌందర్య మయింది. ఇద్దరూ కోరికలో ఒకరు, వారు అనుసరించే జీవిత విధానంలో ఒకరు, అనుసరించే మతం ఒకటి వారిద్దరు ఒకే యజమానుని దాసులు. శరీరంలోగాని ఆత్మలోగాని ఏది వారిని వేరేచేయదు. వారికి ఒకే ఆత్మఉంటుంది. వారు కలిసి ప్రార్థిస్తారు, కలసి ఆరాధిస్తారు, ఒకరినొకరు హెచ్చరించుకుంటారు, ఒకరినొకరు బలపరచుకొంటారు. దానితో పాటు వారు దేవుని సంఘాన్ని దర్శిస్తారు. దానితో పాటు కష్టాలు హింసలు ఎదుర్కొంటారు. వారి సానుభూతులుని పంచుకొంటారు’’. క్రీస్తు తరువాత 3వ శతాబ్దంలో అది టెర్టుల్లియన్‌చే రచించబడింది.

దేవుని వాక్యాన్నిగురించి ఆశ్చర్యమైన సంగతి ఏమంటే అది కాలంలేనిది. అది ఎప్పటికి పాతపడిపోదు. మొదటి శతాబ్ద గృహానికి అవసరమైనవే ఇప్పటికి ఇరవైఒకటవ శతాబ్ధంలో అవుసరం అని బైబిలు మనకు బోధిస్తుంది. ఇది ఆయన పథకం. యేసు ప్రభువు ఏ ప్రేమతో ఆయన సంఘానికి శిరస్సుగా ఉన్నారో అదే విధంగా పురుషుడు తన ఇంటికి శిరస్సయి ఉన్నాడు. సంఘము క్రీస్తుకు లోబడినట్లే భార్య భర్తకు లోబడి ఉంటుంది (ఎఫెసి 5:21-32). పాత నిబంధన కాలంలో వలెనే క్రొత్తనిబంధన కాలంలో కూడ పిల్లలు ప్రభువునందు తమ తల్లిదండ్రులకు విధేయులైఉండాలి (ఎఫెసి 6:1-3). తల్లిదండ్రులు తమపిల్లలను పెంచుటలో ప్రేమకలిగి ఉదారంగా ఉండాలి (ఎఫెసి 6:4).

దేవుడు గృహాన్ని మన మంచికోసం మననెరవేర్పుకోసం ఏర్పరిచారు. కారణేతరమైన విషయాలేమిలేవు. ప్రేమే


గృహంలో కేంద్రీకృతమైంది. ఏ సంబంధముకైనా అధికారమే ఆధారం. ప్రతిఒక్కరు వారి వారి విషయాలు చేసికోలేరు. అందరు ఒకరినొకరిని ప్రేమించాలి, మన్నించాలి, గౌరవించాలి. ఒకరినొకరు తెలియజేసుకుంటారు, అప్పగించుకుంటారు, సమాధానపరచు కుంటారు, శాంతిపరచుకుంటారు. వారు దేవుని అధికారాన్ని తల్లిదండ్రుల అధికారాన్ని తండ్రి అధికారాన్ని గౌరవిస్తారు.

సమస్యలవల్ల వేరుపడిన సంబంధం ఉండదు. మనుష్యుల్లాగా మనకు సమస్యలు ఉంటవి. మానవుల్లాగా దేవునితో మనకు సమస్యలు ఉంటవి. గాని దేవుడు ఎపుడూ ఒప్పే అని మనం గుర్తుంచుకోవాలి. ఆయన మనయెడల ఓరిమి కలిగి కనికరం చూపుతున్నపుడు మనం మన చిత్తమును ఎపుడూ ఆయన చిత్తమునకు లోబరచాలి. వారి వివాహం వల్ల, పిల్లలవల్ల శ్రమలో ఉన్న ప్రతిగృహం దేవుని చిత్తమును ప్రేమించేవారిని నొప్పించడం లాంటివేమి ఉండవు. వివాహ సమస్యలు సర్దుబాటు కావడానికి సమయం పడుతుంది. శ్రమ అవుతుంది గాన మనం వాటిని అనుసరించుటకు ఇష్టపడినట్లయితే దేవుని యొద్ద పరిష్కారాలున్నవి. బైబిలు పరిష్కారం కాకపోతే మనము పనిచేయగలిగింది మరేమి ఉంది? దేవుడు చెప్పేదానిని అనుసరించని వారిని నేనెరుగుదును. వారి కుటుంబాలను విడగొట్టుకున్నారు. వారు వేరువేరు మార్గాలలో వెళ్లారు. వారు డబ్బు, వారిపిల్లలకోసం చేసిన ఆరోగ్యభీమా పోగొట్టుకున్నారు. రెండు గృహాలు నిర్వర్తించడానికి రెండింతలు డబ్బు అవసరమైంది. వారిరువురిని ప్రేమించే వారి పిల్లల హృదయాలు, వారి కుటుంబ సభ్యుల హృదయాలు పగులగొట్టారు. సంఘటనలో వారు వ్యక్తిగతంగా కృంగిపోయారు. కొందరు ఉద్రేకానికి గురైనారు. రెండవ పర్యాయం, మూడవ పర్యాయం వివాహం చేసికొనిన తరువాత "నేను మొదటి వివాహాన్ని చక్కదిద్దుకొని ఉంటే బాగుండు ననుకుంటున్నాను" అని చాలమంది చెప్పుట నేను విన్నాను.

"ప్రక్కప్రక్కన వారు దేవుని సంఘాన్ని దర్శించారు. ప్రక్కన ప్రక్కన వారు కష్టాలు, శ్రమలు ఎదుర్కొన్నారు, వారి సానుభూతులను పంచుకున్నారు" అని టెర్‌టులిన్ రాయడం చాల సమంజసము.

మనంమందరము దానిని ప్రయత్నించుదాము.

-హార్వే పోర్టర్



# క్రైస్తవురాలైన భార్య
# (The Christian Wife)

*- Jennie Cariaga*

దేవుడు తన అనంతమైన జ్ఞానముతో మానవుని భూమిపై తన సృష్టికర్తను మాత్రమే గాక ఒక సహచరి ఆత్మీయభాగ స్వామి అవసరత కలిగి ఉండేలా సృజించాడు. ఆవిధంగా స్త్రీ పురుషునికోసం ఏర్పరచబడింది. "కాబట్టి పురుషుడు తన తండ్రిని తల్లిని విడిచి తనభార్యను హత్తుకొనును, వారు ఏక శరీరమైయుందురు (ఆదికాం 2:24). స్త్రీ, పురుషులు భార్యభర్తలుగా కలసి జీవించవలెనని దేవుని అనాది సంకల్పమైయున్నది.

వేలకొలది సంవత్సరాల తరువాత కూడా ఇంకా స్త్రీ పురుషులు వివాహం చేసికొని క్రొత్త కుటుంబాలను ప్రారంభించాలని దేవుని సంకల్పమైఉంది. ఆ సంకల్పంలో ప్రతీ కుటుంబ సభ్యునిపట్ల దేవునికి ఒక ప్రత్యేక పథకం ఉంది. క్రైస్తవురాలైన భార్యగా కుటుంబంలో మన పాత్రను గురించి బాధ్యత కలిగి ఉండాలి. దేవుడు క్రైస్తవురాలైన స్త్రీ ఎలా ప్రవర్తించాలి అని ఆశిస్తాడు? క్రైస్తవురాలైన భార్యకు దేవుని సందేశమేమిటి?

**క్రైస్తవురాలైన భార్య తనభర్తకు చెందుతుంది :**

I కొరింధీ 7వ అధ్యాయంలో అపొస్తలుడైన పౌలు "ప్రతివానికి సొంత భార్య యుండవలెను, ప్రతిస్త్రీకి సొంత భర్త యుండవలెను" అని చెప్పెను. ఒకరి హక్కులు, కోరికలు మరొకరు గౌరవించాలి. తరువాత ఇంకా ఇలా అన్నాడు. "భర్తకేగాని భార్యకు తనదేహముపైని అధికారములేదు. ఆలాగున భార్యకేగాని భర్తకు తనదేహముపైని అధికారము లేదు" (7:5). మరొక మాటలో వీరిద్దరు అక్షరాల ఒకరికొకరు చెందుతారు. నీవు నీ భర్తకు, నీభర్త నీకు చెందుతారు.

**క్రైస్తవురాలైన స్త్రీ తన వివాహమును విలువైనదిగా ఎంచును :**

I కొరింధి 7:10లో పౌలు ఇంకా ఇలా రాస్తున్నాడు. "భార్య భర్తను ఎడబాయ కూడదు." వారు సృష్టించుకున్న కుటుంబాన్ని భార్యభర్తలు విభాగించాలని గాని లేదా విడగొట్టాలని గాని ఎప్పటికి దేవునికి ఇష్టముకాదు. యేసుప్రభువే మనలను హెచ్చరిస్తూ "గనుక దేవుడు జతపరచిన

వారిని మనుష్యుడు వేరు పరచకూడదు" అని చెప్పెను (మత్తయి 19:6). క్రైస్తవ భార్యలుగా దేవుడు మన వివాహాన్ని పవిత్ర పరిచాడని గమనించాలి. అది పరిశుద్ధమైన కలయిక గనుక దానిని మనం తేలికగా భావించకూడదు. అది అతివిలువైనదిగా ఎంచదగినది అలవరచదగినది గాని కూల్చదగినది ఇటు అటు మరల్చదగినది కాదు.

క్రైస్తవ భార్య ఒక అవిశ్వాసితో ఉంటుంది. గాని తన విశ్వాసాన్ని ఏమాత్రము పంచుకొనని పురుషునికి లొంగిపోయి ఉండే స్త్రీల విషయంవేమిటి? క్రైస్తవుని వివాహమాడిన స్త్రీలు చేసినట్లే వారు చేయుచున్నారా? I కొరింథీ 7:13లో పౌలు ఈ సమస్యను తెలిపాడు. "ఏ స్త్రీకైనను అవిశ్వాసియైన భర్తఉండి, ఆమెతో కాపురము చేయనిష్టపడిన యెడల, ఆమె అతని పరిత్యజింపకూడదు." విశ్వాసియైన సహచరి వల్ల కలయిక కూడా దేవునివలన పవిత్రపరచబడింది గనుక విడిపోవుటకు వీలులేదు. అయినను పౌలును బట్టి "అవిశ్వాసి యైనవాడు ఎడబాసిన ఎడబాయవచ్చు" (15వ).

**క్రైస్తవ భార్య తన చర్యల ద్వారా బోధిస్తుంది :**

అలా వివాహాన్ని దేవుడు కొనసాగించుటకు చాలకారణాలున్నవి. ఒకటి పౌలు 7:16లో "ఓ స్త్రీ నీ భర్తను రక్షించేదవో లేదో నీకేమి తెలియును?" అంటున్నాడు. విశ్వాసికాని భర్త మారుటకు చాలవరకు సాధ్యము. ఒత్తిడి వల్ల, సాధింపు వల్ల కాదుగాని తన భార్యయొక్క క్రైస్తవ ప్రవర్తన వల్ల. పేతురు కూడా I పేతురు 3:1,2లో ఈ విషయం నొక్కిచెబుతున్నారు. "అటువలె స్త్రీలారా, మీరు మీ స్వపురుషులకు లోబడి యుండుడి, అందువలన వారిలో ఎవరైనను వాక్యమునకు అవిధేయులైతే వారు భయముతో కూడిన మీ పవిత్ర ప్రవర్తన చూచి వాక్యము లేకుండనే తమ భార్యలనడవడి వలన రాబట్టవచ్చును". I పేతురు 3:1,2.

**క్రైస్తవురాలైన భార్య తన భర్తకు విధేయురాలు :**

ఇట్టి గౌరవప్రథమైన, పవిత్రమైన ప్రవర్తన, భర్తయొక్క నమ్మకంతో సంబంధం లేకుండా అధిగమించాలి. ఎఫెసీ 5:21-22లో పౌలు ఇట్లు చెబుతున్నాడు : "క్రీస్తునందలి భయముతో ఒకనినొకడు లోబడి యుండుడి. స్త్రీలారా ప్రభువునకువలె మీ సొంత పురుషులకులోబడి యుండుడి" అని మరల 24వ వచనంలో – "సంఘము క్రీస్తునకు లోబడినట్టుగా భార్యలుకూడా ప్రతీ విషయములోను తమ పురుషులకు

లోబడవలెను.'' యేసుక్రీస్తు యెడల మనకున్నా ప్రేమ గౌరవాలు మనభర్తలకు విధేయులముగా గౌరవ ప్రథమైన సంబంధం కలిగిన వారుగా ఉండుటకు నడిపించాలి. వారికంటే మనం తక్కువైన వారమనిగాని తక్కువ విలువగలవారమని గాని కాదు గాని క్రీస్తు సంఘమునకు శిరస్సయిన రీతినే వారు కూడా కుటుంబమునకు శిరస్సు గనుక. భర్త దేవుడిచ్చిన అధికారం కలిగి ఉన్నాడు దానిని దురాక్రమించుకోడానికి ప్రయత్నించడం భార్యకు తప్పు. క్రైస్తవురాలైన భార్య తన భర్తకు నమ్మకస్తురాలు.

మన భాగస్వామిని గౌరవించడమేగాక మర్యాదగా కూడ ప్రవర్తించాలి. హెబ్రీ 13:4లో ఇట్లున్నది : "వివాహము అన్ని విషయములలో ఘనమైనదిగాను, పానుపు నిష్కల్మషమైనది గాను ఉండవలెను, వేశ్యాసంగులకును వ్యభిచారులకును దేవుడు తీర్పుతీర్చును." దేవుడు కోరుతున్నట్టు మన భర్తయెడల మనకు నిజమైన గౌరవం ఉంటే మనం తిరుగుబోతులముగా లేదా అపనమ్మకస్తులముగా ఉండము. అది భర్తకు వ్యతిరేకంగా పాపము దేవునికి వ్యతిరేకంగా పాపము. ఖచ్చితంగా క్రైస్తవురాలైన భార్య అట్టి ప్రవర్తన విడిచిపెట్టాలి, ప్రత్యేకించి ఆమె అవిశ్వాసియైన భర్తను సంపాదించుకోవాలి అనుకొంటే.

ముగింపు : **మంచి భార్య ఏమిటి?**

సామెతలు ఆఖరి అధ్యాయంలో రాజైన సొలొమోను మంచి భార్యయొక్క లక్షణాలను వివరించాడు. ఆతని ముగింపు మాటలు నా ముగింపుమాటలుగా చెబుతాను. "బలమును ఘనతయు ఆమెకు వస్త్రములు, ఆమెరాబోవు కాలము విషయమై నిర్భయముగా నుండును, జ్ఞానము కలిగి తననోరు తెరచును. కృపగల ఉపదేశము ఆమె బోధించును. ఆమె తన యింటివారి నడతలను బాగుగా కనిపెట్టును. పనిచేయకుండ ఆమె భోజనము చేయదు. ఆమె కుమారులు లేచి ఆమెను ధన్యురాలందరు. చాలమంది కుమార్తెలు పతివ్రతా ధర్మము ననుసరించియున్నారు గాని వారందరిని నీవు మించిన దానవు అని ఆమె పెనిమిటి ఆమెను పొగడును. అందము మోసకరము, సౌందర్యము వ్యర్థము యెహోవా యందు భయభక్తులు కలిగిన స్త్రీ కొనియాడబడును'' (సామెతలు 31:25-30). ఒక క్రైస్తవురాలైన భార్యను దేవుడు ఇదే కోరుతున్నాడు, తన భర్త యెడల దేవునియెడల కూడా మర్యాద, విధేయత, నమ్మకత్వము కలిగి ఉండాలి.

**-జెన్నీ కరియాగ**

# వివాహము జీవితము
## (Marriage Life)

*- Hans Dederscheck*




బైబిలు ప్రారంభములోనే మనం ఇలా చదువుతాము "దేవుడు మన స్వరూప మందు మన పోలికచొప్పున నరులను చేయుదము" (ఆదికాం 1:26). ''దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను; దేవుని స్వరూపమందు వాని సృజించెను; స్త్రీనిగాను పురుషునిగాను వారిని సృజించెను" (ఆదికాం 1:27). దేవుడు స్త్రీని పురుషుని సృజించి వారిని ఆశీర్వదించెను, ఎట్లనగా - మీరు ఫలించి అభివృద్ధిపొంది విస్తరించి భూమిని నిండించి దానిని లోపరుచుకొనుడి; (ఆదికాం 2:18). యేసు ప్రభువు వివాహములోని ఏకత్వమును వక్కాణించారు. ''ఇందు నిమిత్తము పురుషుడు తల్లిదండ్రులను విడచి తన భార్యను హత్తుకొనును, వారిద్దరు ఏకశరీరముగా ఉందురు.... గనుక దేవుడు జతపరచినవారిని మనుష్యుడు వేరుపరచకూడదు" (మత్తయి 19:4-6). వివాహము దేవుని సృష్టిలో ఒక తప్పనిసరియైన అంశము.

బైబిలులో వివాహము చాల మంచివిధముగా చూపబడింది. "యోగ్యురాలు తన పెనిమిటికి కిరీటము" (సామెతలు 12:4). వివాహము ఒక సంతోషకరమైన జీవితమునియ్యగలదు (సామెత 31:10-31). పరమగీతముల గ్రంథము వివాహములోని సౌందర్యముతో ఒక వ్యక్తి ఆతని భార్య మధ్యగల ప్రేమతోను నిండిఉంది. సామెతలు 5:18 "నీ యవ్వన కాలపు భార్యయందు సంతోషించుము'' అంటుంది. వివాహము యేసుక్రీస్తుకు ఆయన సంఘమునకు (ఎఫెసి 5:22, 23)

మధ్య కలయికను ప్రతిబింబింపచేయాలి. అందు వలన అది ఒక గొప్ప మర్మము. యేసుక్రీస్తు ఒకే ఒక పెండ్లి కుమార్తెను కలిగిఉన్నారు, కలిగి ఉంటారు గనుక బైబిలు ఒకే సహచరిని కలిగి ఉండాలి అని ఖచ్చితంగా చెబుతుంది. మొదటి సహచరి మరణిస్తేనే రెండవ వివాహము సాధ్యము (రోమా 7:2,3, I కొరింధి 7:39). అదికూడా "ప్రభువు నందు మాత్రమే". వ్యభిచారము విషయములో కూడా రెండవ వివాహము సాధ్యము. వివాహ బంధము అలాగే కొనసాగాలని దేవుని ఉద్ధేశ్యము. "దేవుడు జతపరచిన వారిని మనుష్యుడు వేరుపరచకూడదు" (మత్తయి 18:6).


వివాహమైన జంట ఏకత్వముగా ఏర్పడతారు, ఇది క్రైస్తవునితో క్రీస్తు యొక్క ఐక్యతకు ప్రతిబింబము. క్రీస్తు తన శరీరమునకు శిరస్సు, అదే సంఘము. (ఎఫెసి 5:22-23). పురుషుడు స్త్రీకి శిరస్సు (I కొరింధి 11:3; I తిమొతి 2:9-15). ఏమైనప్పటికి, భర్త నిరంకుశుడుగా కాక తన భార్యను ప్రేమించువాడుగా తన పాత్రను పోషించును (ఎఫెసి 5:33, కొలస3:19).

**-హేన్స్ డెడర్షెక్**



# మన హృదయములను కఠినపరచు కొనకుందుము గాక

## (Let us not harden our Hearts) - Max Patterson



నిర్గమకాండము 7 వ అధ్యాయంలో ఫరో ఏ విధంగా తన హృదయాన్ని కఠిన పరచుకున్నాడో చెప్పబడింది. ఫరో హృదయం కఠినం కావడంలో మూడు ముఖ్య విషయాలు ఉన్నవి. మొదటిగా దేవుని చర్యలు, నిర్గమ 7:2. ఇశ్రాయేలీయులు ఐగుప్తు విడిచి వెళ్లుటకు ఫరో విధించిన షరతులను దేవుడు ఐగుప్తు రాజకీయ., ఆర్థిక పరిస్థితులకు వ్యతిరేకం అగునట్లు ఇంకా ఫరో గర్వానికి వ్యతిరేకమగునట్లు చేసాడు.

ఫరో హృదయం కఠినమగుటలో మరొక అంశం మంత్రగాళ్లు. కొన్ని తెగుళ్ల అనుకరణలో ఫరో ప్రజలను పోనిచ్చుటకు దేవుని ప్రయత్నాల బలాన్ని విచ్ఛిన్నం చేయుటకు వారు ప్రయత్నించారు.

మూడవ అంశము ఫరోయే. న్యాయము, కర్తవ్యము, దేవునికి విధేయత చూపుటలో ఆసక్తి కంటె అతడు తన కోరికల విషయంలో తనంతట తన విషయంలోనే ఆసక్తి కలిగి ఉన్నాడు.

వేటికి వ్యతిరేకంగా ఈ దినాలలో అనేకులు తమ హృదయాలను కఠిన పరచుకున్నారో సువార్తలోని అట్టి కొన్ని ఆజ్ఞలను గమనించు.

**1. దేవుని వాక్యమును వినుట :**

అట్టిది మన శరీర ఆశలకు విరుద్ధంగా ఉన్నపుడు మన హృదయాలు కఠినపరచుకొనే తత్వం గలవారము. మనము మన ఇష్టాలయిన - డబ్బు, సంతోషం, అధికారం, కీర్తి, మున్నగు వాటిని మనం చదివితే - దాని ఫలితము ఫరో విషయంలో వలెనె ఉంటుంది.

**2. క్షమాపణ కొరకు బాప్తిస్మము :**

లేఖనములు బోధిస్తున్నవి : నమ్మి బాప్తిస్మము పొందువాడు రక్షింపబడును (మార్కు 16:16). దేవుని వాక్యము కాకుండా మనము బోధకుని, తల్లిదండ్రుల, పెద్దల, మాటలు వింటే కఠినపరచుకోవడం తేలిక.

**3. లేఖనములను చదువు :**

చాలా పని ఒత్తిడి, లేదా సమస్యలు లేదా ఇంకేమైనాలాంటి మిషతో కొన్నిసార్లు మనము వాక్యము చదవము. అయినప్పటికి మనం స్థిరంగా నిలబడలేము, అభివృద్ధిపొందలేము. (2పేతురు 3:18) లేదా మన స్వంత మార్గంలో ఉంటాము (కఠినపరచుకొని).

**4. తప్పిపోయిన వారికి సువార్తను ప్రకటించుట :**

ఈ దినాలలో చాలమంది తప్పిపోయిన వారి యొద్దకు సువార్తను కొనిపోవుటలో తమను తామే మన్నించుకొంటున్నారు. మనం చేయనక్కర లేదు, చేయనవసరం లేదు అనే తలంపులలో కొట్టుకుపోతున్నారు.

మనం ఫరోయొక్క మార్గములను అనుసరించువారమా? లేక అతని మాదిరినుండి బోధను పొందుదామా? (రోమా 15:4).

- మేక్స్ పేటర్సన్

# A DAILY PRAYER

Dear God, I ask forgiveness
For all the wrong I do.
I know I am not worthy
Of love bestowed by you.

You strengthen and sustain me
In time of my despair.
You give me hope and courage
In answer to my prayer.

I know I am not perfect
And cannot hope to be,
But with your great compassion
I know that you love me.

I thank you God with humble heart
For all you give and do.
There is no day that e'er goes by
I do not kneel to you.

**- Harold F. Mohan**



# యేసు క్రీస్తు మనకొరకు విజ్ఞాపనము చేయును
## (Jesus Christ intercedes for us)

David W. Chadwell

"దేవుని చేత ఏర్పరచబడిన వారి మీద నేరము మోపు వాడెవడు? నీతిమంతులుగా తీర్చువాడు దేవుడే; శిక్షవిధించు వాడెవడు? చనిపోయిన క్రీస్తు యేసే. అంతేకాదు మృతులలో నుండి లేచినవాడును దేవుని కుడి పార్శ్వమున ఉన్నవాడును మనకొరకు విజ్ఞాపనము కూడా చేయువాడును ఆయనే" (రోమా 8:33,34).

పైన చెప్పిన పౌలు యొక్క వివరణ క్రైస్తవులకీయబడిన ఒక శక్తివంతమైన హామీ. ఆ రెండు ప్రశ్నలు ఒక అంశం రూపంలో పునఃశ్చరణ చేసినట్లయితే - ఏ ఒక్కరు - సాతాను అధికారంలో గాని, భూమి మీద గాని - క్రీస్తునందు జీవించుచున్న వ్యక్తికి విరుద్ధంగా నేరస్థాపన చేయలేరు. క్రీస్తునందు జీవించుచున్న వ్యక్తిని ఎవరూ కూడా నరకమునకు పంపలేరు.

క్రీస్తు ప్రభునందున్న వ్యక్తిని పాపము నిమిత్తము లేదా చెడు నిమిత్తము నేరస్థునిగా చేయుట ఎందుకు అసాధ్యము? క్రీస్తు నందు నివసిస్తున్న ప్రజలందరు పాపమునకు దూరలస్థులయినందువల్లా? కాదు! ఆతడు ఎన్నడు పాపము చేయనందు వల్ల. ఏ క్రైస్తవుడూ పాపము లేనివాడు కాడు. ఎంతో సమర్పణ కలిగిన, పరిపూర్ణులైన క్రైస్తవులు కూడా ఎన్నడూ పాపమునకు దూరంగా లేరు. మనం ఎన్ని మంచి ప్రయత్నాలు చేసినా మనందరము పాపము చేస్తూనే ఉంటాము.

ఈ రెండు సత్యాలు ఒక అసాధ్యమైన పరిస్థితిని కల్పిస్తున్నవి. మనందరము పాపము చేస్తూనే ఉంటాము. మనందరము "నేరస్థాపన చేయబడే" ఆత్మీయ విఫలత కలిగిన నేరస్థులము. మనలో ఒక్కొక్కరు దైవ న్యాయమునకు గురి అయినట్లయితే న్యాయపరంగా మనందరము నరకమునకు పంపబడవలసిన వారము.

దేవుని ముందుకు నేరస్థాపనతో తీసుకురాబడడానికి తగిన వారమైనప్పటికి శిక్షింపబడడం మనకు న్యాయమే. అయినప్పటికి మనకు వ్యతిరేకంగా తేబడిన ఏ నేరాలను దేవుడు వినడు. ఆయన చేత ఏర్పరచబడిన వారంగా మనం క్రీస్తులో నివసిస్తున్నంతకాలము ఆయన అట్టివాటిని సంభవింపనీయరు.

అది ఎలా సాధ్యము? అది సాధ్యము ఎందుకనగా దేవుడు మనలను సమర్థిస్తు

న్నాడు. మనము క్రీస్తులో దీన హృదయంతో ఉన్నంతకాలము దేవుడు మనలను శుద్ధిచేస్తూనే ఉంటారు (1యోహాను 1:7,9). దేవుని శుద్ధీకరణ మన పాపములను సమూలంగా నాశనం చేస్తుంది. దేవుడు క్షమింప బడిన మన పాపములను అవి ఎప్పుడు సంభవించనట్టే చూస్తాడు.

యేసుక్రీస్తు ప్రభు మనకొరకు విజ్ఞాపన చేస్తున్నందుం వల్ల అది సాధ్యమవుతుంది. శిలువ వేయబడి, పునరుత్థానుడైన యేసు ప్రభువు మనకొరకు ఏకధాటిగా విజ్ఞాపన చేస్తున్నందువల్ల దేవుడు మనలను ఎడతెరపి లేకుండా క్షమిస్తూనే ఉన్నాడు. మనము ఆయనలో నివసిస్తున్నందు వల్ల ఆయన మన ప్రతినిధిగా దేవుని ప్రక్కన నిలబడుతూనే ఉన్నారు. ప్రతిపాపము, అవినీతితో కూడిన ప్రతిచర్య, ప్రతి ఆత్మీయ విఫలత పవిత్రుడు, పరిశుద్ధుడునైన మన దేవుని తీవ్రంగా గాయపరుస్తవి. అవి ఎడతెరపి లేకుండా మనకొరకు విజ్ఞాపన చేస్తున్న యేసుప్రభుని గాయపరచవా?


మన విజ్ఞాపనకర్తగా యేసు ప్రభువు యొక్క నిరంతర పనే గనుక లేకుంటే ఏ క్రైస్తవుడు కూడా పవిత్రుడు, నీతి మంతుడునైన మన దేవుని ముందు నిలువ లేడు. అజ్ఞానంతో చేసిన ప్రతి పాపము ఆయనను తీవ్రంగా గాయపరుస్తుంది. ప్రతీ తిరుగుబాటు చర్య, ప్రతి తప్పిదము ఆయనను అవమానపరుస్తుంది. దైవత్వము, త్యాగము, దీనత్వపు పరిచర్యలకు బదులు ఉల్లాసము, సంకుచితత్వము, స్వార్థము అనువాటిని మనము ఎన్నుకున్న ప్రతీసారి ఆయన ప్రేమను, కృపను తిరస్కరించిన వారమౌతున్నాము.

క్రీస్తులోనికి బాప్తిస్మము పొందుట ద్వారా మనము క్రీస్తును ధరించుకొనినందు వల్ల, కేవలం మనము క్రీస్తులో జీవిస్తున్నందు వల్ల మాత్రమే క్రీస్తు ప్రభువు మనకొరకు విజ్ఞాపన చేస్తారు. కేవలం యేసుక్రీస్తు ప్రభువు మనకొరకు విజ్ఞాపన చేస్తున్నందువల్ల మాత్రమే మనము దేవుని వల్ల క్షమింపబడ్డామా? కేవలం దేవుడు మనలను క్షమిస్తున్నందువల్ల మనం ఎన్నడు పాపం చేయలేదనినట్లు ఆయన మనలను చూస్తున్నారా? మన పాపములను సిలువపైన భరించిన యేసు ప్రభువు అనుదినము మనలను తప్పిస్తున్నారు.

"కాబట్టి యిప్పుడు క్రీస్తు యేసు నందున్న వారికి ఏ శిక్షా విధియు లేదు" (రోమా 8:1).

**- డేవిడ్ చాడ్విల్**





# పేద విధవరాలి కాసులు
# (The Poor Widow's mites)

**- Dick Sztanyo**

పరిచయము : మార్కు 12:41-44

"ఆయన కానుక పెట్టె యెదుట కూర్చుండి, జన సమూహము ఆ కానుక పెట్టెలో డబ్బులు వేయుట చూచుచుండెను. ధనవంతులైన వారనేకులు, అందులో విశేషముగా సొమ్ము వేయుచుండిరి. ఒక బీద విధవరాలు వచ్చి రెండు కాసులు వేయగా ఆయన తన శిష్యులను పిలిచి - కానుక పెట్టెలో డబ్బులు వేసిన వారందరి కంటె ఈ బీద విధవరాలు ఎక్కువ వేసెనని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. వారందరు తమకు కలిగిన సమృద్ధిలో నుండి వేసిరి గాని, యీమె తన లేమిలో తనకు కలిగినదంతయు అనగా తన జీవనమంతయు వేసెనని చెప్పెను".

1. బైబిలు నందలి వివిధ విధవరాండ్రు ఆసక్తికరమైన ప్రోత్సాహకరమైన విషయాలు అందించారు. తన కుమారుని ఎలీషా బ్రతికించిన సారెపతు విధవరాలు (1రాజులు 17:8-24); తన కుమారుని ప్రభువు లేపిన నాయీను విధవరాలు (లూకా 7:11-15) తరువాత యెరూషలేము సంఘములో అనుదిన పరిచర్యలో చిన్నచూపు చూడబడిన గ్రీకువిధవరాండ్రుం (అపొ॥కా 6 :1-6) విసుగక అడిగే విధవరాలు, ప్రార్థనలోని ఆమె పట్టుదల మనకు అతి విలువైన పాఠమును నేర్పుతుంది (లూకా 18:1-8). నిజముగా విధవరాండ్రుం అనబడినవారు వీరు మందకు పేరు పెట్టబడని ప్రత్యేకమైన సేవకులు (1తిమోతి 5:5,9-11).

2. ఈ అద్భుతమైన పుటలో మరొక అనామికురాలైన విధవరాలు పరిచయ మవుతుంది. ఆమె మాదిరి అన్ని తరాలకు తెలియబడునట్లు ఆమెచేసిన చర్య గ్రంథస్తం చేయబడింది.

**1. ఆమె ప్రశంస (Her commendation)**

ఎ) ఆమె ఇతరులకంటె ఎక్కువ ఇవ్వలేనిది అయినప్పటికి రోజు రోజుకు దేవునిపై ఆధారపడడమంటే ఏమిటో నేర్చుకొనిన అనేకమంది దీనుల వలెనే ఆమె ఉంది. తమ అనుదిన ఆహారం కోసం దేవునికి వందనాలు చెల్లించడం ధనవంతులకు చాల కష్టంగా ఉండవచ్చు.

బి) ఆమె ఇతరుల కంటె తక్కువ ఇచ్చింది. ఆమె రెండు కాసులు ఒక సెంట్‌లో 2/5 వంతు అవుతుంది. అంటే పాత పాలస్తీనాలో రోజు కూలి 1/40 అంత అయిందనమాట. మన హృదయములు నెరిగిన ప్రభువు (1 యోహాను 3:20) మన చర్యలను సంఖ్యను బట్టి కాక దృక్పదాన్ని బట్టి చూస్తారనే సత్యమును ఆమె మాదిరి ఎప్పటికి ఋజువు చేస్తుంది.

**2. కొన్ని తలంపులు (Implications)**


ఎ) మనము ఏమి ఇస్తున్నామో దానిని ప్రభువు ఎరుగును.

బి) ఎల్లప్పుడు దేవుని చేత ప్రశంసింప బడేటట్లు చేయడం మనం చేయగలిగింది.

సి) తనను గురించి జాగ్రత్త వహించే సామర్థ్యమందు ఆమె నమ్మిక ఉంచింది గనుక తనకు కలిగినదంతా ఇచ్చివేసింది.

డి) క్రీస్తు ప్రభువు విశ్వాసురాలైన విధవరాలిని ప్రశంసించారు గాని విశ్వాసం లేని ధనికులను ఖండించారు.

**- డిక్ స్టేన్సో**



# మన ప్రధాన యాజకుని సమీపించుట
## (Approaching Our High Priest)
### (హెబ్రీ 4:15-16)

**- Cliff Stewart**

పరిచయము :

**1. చారిత్రక దృక్పథము :**

ఎ) హెబ్రీ పత్రిక రాయబడుతున్నపుడు సంఘము గొప్ప హింస అనుభవిస్తుంది.

బి) సంఘములో యూదులు అనబడే బలమైన అంశము హెబ్రీ సోదరులను తప్పుడు సిద్ధాంతాలవైపు నడుపుతుంది. (హెబ్రీ 6:4-6; 10:23-29).

సి) తమకు విశ్వాసం ఎంతో అవుసరమైన సమయంలో కొందరు తమ విశ్వాసమును వెనుక తీసివేసుకుంటున్నారు (హెబ్రీ 10:35-39).

**2. అంశ పరిశీలన (హెబ్రీ 4:15-16) :**

ఎ) మనకు ఒక ప్రధాన యాజకుడున్నాడు

బి) ఈ ప్రధాన యాజకుని గుణ లక్షణాలు గుర్తించబడినవి.

సి) ఈ సత్యాలపైన ఆధారపడి మనము :

1. మన వృత్తిని గట్టిగా పట్టుకొందుము.

2. మన ప్రధాన యాజకునికి సమీపముగా చేరుదుము.

I యేసు ప్రభువు మన ప్రధాన యాజకుడు

ఎ) ఆయన సంఘములో అనేక పాత్రలు నెరవేరుస్తారు : శరీరమునకు శిరస్సు; రాజ్యమునకు రాజు; దేవాలయమునకు ప్రధాన యాజకుడు.

బి) నిరంతరము ఒకే ఒకడు (హెబ్రీ 7:22-25) మెల్కీసెదెకు క్రమము చొప్పున, ఆయన :

1. ఆయనలాంటి ఒకే ఒకడు (ముందువారు, తరువాతి వారు లేరు)

2. ఒకేసారి రాజు, యాజకుడు కూడా (జకర్యా 6:13; హెబ్రీ 7:1)

సి) లేవీయులవలె, ఆధునిక నటన కారులవలె భూమిపై కాక పరలోకములో సింహాసనాసీనుడైనాడు (హెబ్రీ 8:1-2). హస్తకృతమైన దేవాలయాల్లో సేవచేయడు (హెబ్రీ 9:11,12)

**II మన ప్రధాన యాజకుని గుణ లక్షణాలు:**

ఎ) కనికరపడును. (మనసమస్యల పట్ల సానుభూతి)

1. మత్తయి 14:14లో గొప్ప సమూహమును చూచి

2. లూకా 7:13లో నాయీను విధవరాలి పట్ల

3. లూకా 19:43 యెరుషలేము పట్టణమును గూర్చి

4. యోహాను 11:33లో లాజరు సమాధివద్ద

బి) మనము శోధింపబడినట్లే "అన్ని విషయములలో" శోధింపబడెను.

1. మనము నేత్రాశ, శరీరాశ, జీవపు డంబము ద్వారా శోధింపబడుతున్నాము (1యోహాను 2:15-17).

2. మత్తయి 4:1-11లో సాతానుడు ఈ మూడింటిని యేసు ప్రభువుపై ఉపయోగించాడు.

3. శోధింపబడియు మనలను విడిపించ గలిగాడు. (హెబ్రీ 2:14-18)

సి) అయినప్పటికి ఆయన పాపము లేనివాడు (1పేతురు 2:22;23; హెబ్రీ 7:26-28)

**III మనము సమీపమునకు చేరునట్లు కోరబడుతున్నాము :**

ఎ) "ధైర్యముగా" (కౄరముగా, కఠినముగా కాక ధైర్యముతో సంపూర్ణ నిశ్చయతతో) హెబ్రీ 10:22 గమనించు

1. భయపడు దాసులముగా ఆయనను చేరకూడదు (రోమా 8:15)

2. గౌరవం గల పిల్లల వలె ధైర్యముగా సమీపించాలి.

బి) మనము "దయను" సంపాదించి "కృప"పొందునట్లు

1. 'కృప' అంటే మనకు యోగ్యత లేకపోయినా దానిని పొందడం.

2. మనము పొందవలసిన దానిని పొందక పోవడం 'దయ'

3. రక్షణకు మనకున్న ఏకైక నిరీక్షణ ఇది. (ఎఫెసి 2:8,9; తీతు 3:5)

సి) అవసరతతో సహాయం పొందడం

1. అందరికి ఏదోరకమైన అవసరత ఉంటాది.

2. మనకు ఇచ్చుటకు ఆయన ఇష్టత (మత్తయి 7:7-11; రోమా 8:28)

ముగింపు : దేవునిని ప్రేమించు వారికి మేలు కలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవి.

1. దేవునిని ప్రేమించువారు ఆయనకు లోబడతారు (1యోహాను 2:4,5, యోహాను 14:15, 21, 23, 24).

2. మనలను దేవుడు పిలుచుటలోని ఉద్దేశ్యము మనము నిత్యమైన స్వాస్థ్యమును పొందుటకు

3. సువార్త వలన పిలువ బడ్డాము. (2 థెస్సలోని 2:13,14)

4. సువార్త యొక్క ఆజ్ఞలకు విధేయత చూపినవారమై మన ప్రధాన యాజకుని వద్దకు సమీపించుదము.

**- క్లిఫ్ స్టూవర్ట్**

# Step by Step

He does not lead me year by year,
Nor even day by day;
But step by step my path unfolds,
My lord directs my way.

Tomorrow's plans I do not know;
I only know this minute.
But he will say, "This is the way,
By faith now walk ye in it."

And I am glad that it is so,
To day's enough to bear,
And when tomorrow comes, his grace
Shall far exceed its care.

What need to worry then, or fret?
The God who gave his son
Holds all my moments in his hand
and gives them one by one.

- Author unknown

# GRANDMA'S GLASSES

Two small boys were discussing eye glasses.

"Wouldn't you hate to wear glasses?" one asked.

"No," answered the other, "not if I could have the kind my grandma wears! My mother says she can always see when folks are tired or discouraged or sad. She sees whenever somebody is in need and she can always recognize when you have something on your mind that you need to talk over. But best of all can always see something good in everybody!"

The little fellow continued: "I asked my grandma one day how it was that she could see that way. She said it was because of the way she's learned to look at things since she's gotten older. So I'm sure it must be those glasses of hers!"


Wouldn't it be wonderful if all of us could see others through Grandma's glasses?

# Broken Dreams

As children bring their broken toys
With tears for us to mend,
I brought my broken dreams to
God
Because He was my
friend.

But then instead of
Leaving Him
In peace to work
alone
I hung around and
tried to help
With ways that
were my own.


At last I snatched
Them back
And cried, "How can
You be so slow?"
"My Child, "He said,
"What could I do?
You never did let go."



**- Anonymous**

# బైబిలు ప్రశ్నలు

- Ken Taylor



బాప్తిస్మమును గురించి ముఖ్యమైన ప్రశ్నలు:

**1. బాప్తిస్మము పాతిపెట్టబడడమా? చిలకరింపా లేక కుమ్మరింపా?**

బాప్తిస్మము పాతిపెట్టబడడము అని పౌలు రెండు వివిధ పుటలలో స్పష్టము చేసాడు. పౌలు రోమీయులను అడుగుతున్నాడు - "క్రీస్తు యేసు లోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా? కాబట్టి తండ్రి మహిమవలన క్రీస్తు మృతులలో నుండి ఏలాగు లేపబడెనో ఆలాగే మనమును నూతన జీవము పొందినవారమై నడుచుకొనునట్లు మనము బాప్తిస్మము వలన మరణములో పాలు పొందుటకై ఆయనతో కూడా పాతిపెట్టబడితిమి". కొలస్స 2:12లో పౌలు ఇంకా ఇలా చెబుతున్నాడు "మీరు బాప్తిస్మమందు ఆయనతో కూడ పాతిపెట్టబడినవారై ఆయనను (క్రీస్తును) మృతులలో నుండి లేపిన దేవుని ప్రభావమందు విశ్వసించుట ద్వారా ఆయనతో కూడా లేచితిరి". బాప్తిస్మము పాతిపెట్టబడడము అని పౌలు చెబుతున్నాడు. చిలకరింపుఅని గాని కుమ్మరింపుఅనిగాని ఆతడు ఉద్దేశించలేదు.

**2. ఎవరు బాప్తిస్మము పొందవలెను?**

ఎవరు అర్థం చేసికోగలిగి విశ్వసిస్తారో వారు. ఫిలిప్పు, నపుంసకుని అడుగుతున్నాడు నీవు చదువునది గ్రహించుచున్నావా? అని (అపొకా 8:30). ఒకవ్యక్తి తాను విధేయత చూపేముందు అర్థం చేసుకొనవలెనని ఈ ప్రశ్న వేయడం ద్వారా ఫిలిప్పు స్పష్టం చేస్తున్నాడు. "నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును" అని (మార్కు 16:16) యేసు ప్రభువు చెప్పారు. మానసికంగా స్థిరత్వం లేని వ్యక్తిగాని లేదా ఒక పసిబిడ్డగాని అర్థం

చేసుకోలేరు నమ్మలేరు అనేది స్పష్టం. వారు అర్థం చేసికొని సువార్తను నమ్ములాగున వారి మనసులు వృద్ధి చెందలేదు గనుక వారు దేవునికి జవాబుదారులు కాదు.

**3. బాప్తిస్మము యొక్క ఉద్దేశ్యమేమిటి?**

సంఘము ప్రారంభమైన రోజున రక్షింపబడుటకు ఏమి చేయవలెనని తనను అడిగిన వారికి పేతురు చెబుతున్నాడు "... మారు మనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము... బాప్తిస్మము పొందుడి" అని (అపొకా 2:38). వ్యక్తులు "పాప క్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందిరి" అని మనం ముగించవచ్చు. ఒకవ్యక్తి బాప్తిస్మము లేకుండా రక్షింపబడతాడు, క్రైస్తవుడవుతాడు అని బోధించేది బైబిలు బాప్తిస్మమును తప్పుగా అర్థం చేసికొనడమే. "నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును" (మార్కు 16:16) అని యేసు ప్రభువు చెప్పిన దానిని జ్ఞాపకం చేసికో, మన రక్షకుడు బాప్తిస్మము నకు ముందు రక్షణను ఉంచలేదని గమనించు. 1 పేతురు 3:21లో పేతురు కూడా అంటున్నాడు "దానికి సాదృశ్యమైన బాప్తిస్మము ఇప్పుడు మిమ్మును రక్షించుచున్నది" రక్షణకు బాప్తిస్మము ఖచ్చితముగా అవసరములేదు అనినట్లయితే పేతురు యొక్క ఈ వివరణ ఎట్లు నిజమౌను? బాప్తిస్మము "పాప క్షమాపణ నిమిత్తము" అని క్రొత్త నిబంధన బోధిస్తుంది.

మనమేమి చెప్తాము? (1) బాప్తిస్మము పాతి పెట్టబడడం (2) ఎవరైతే అర్థం చేసికొని నమ్మగలరో వారే బాప్తిస్మము పొందవలెను. (3) బాప్తిస్మము పాప క్షమాపణ నిమిత్తము.

నీవు లేఖనములు ప్రకారం బాప్తిస్మము పొందితివా?

- కెన్ టేలర్

## వోయిస్ ఆఫ్ ట్రూత్ (సత్యవాణి) ఇంటర్నేషనల్

**వాల్యూమ్ 5**

**అనువాదం :**

**శ్రీమతి హెప్సీ కాంతికుమారి**

# HEAR THE VOICE OF TRUTH ON RADIO SRILANKA

**TELUGU** : Sunday, Monday, Wednesday & Thursday, **2:00 P.M. - 2:15 P.M.**

**T.V.** : Every Saturday 6:30 a.m. on Teja Channel.
Every Tuesday at 6:30 a.m. on MAA Channel
Speaker : **Joshua Gootam,**
P.O.Box 80, **Kakinada**-533001.

**HINDI** : Sunday 6:45 p.m. 7:00 p.m. and
Thursday, 6:45 p.m. 7:00 p.m.

**T.V.** : Every Sunday at 6:30 a.m. on ETC Channel
Speaker: **Sunny David,** P.O.Box 3815,
New Delhi-110049.

**TAMIL** : Monday, Tuesday, Wednesday, Thursday and Friday 5:30 p.m. to 5:45 p.m.
Speaker: **P.R. Swamy,**
P.O. Box 8405, Bangalore-560084.

**MALAYALAM** : Friday, 3:45 p.m.. - 4.00 p.m.
Speaker : **P.K. Varghese,** P.O.Box 5540
Thrivandrum-695043 (Kerala).

Please write to these addresses for Bible correspondence courses, Magazines, and other Christian literature in your language.

*ALL OF THESE PROGRAMMES ARE SPONSORED BY*
***CHURCHES OF CHRIST***

# Did Jesus Rise from the Dead?

Men have been arguing about the resurrection of Jesus through the centuries. Did He, or did He not, come forth from the grave? For those who question the reality of His resurrection, there are a number of considerations to face.

**1. The empty tomb.** Even the critics of Jesus took the fact of the empty tomb for granted (Matthew 28:13-15; John 20:15).



**2. The disciples' eyewitness experiences of the risen Christ.** They were not expecting it though Jesus had spoken of His resurrection. When He did appear to them, they became reluctant believers. It was too good to be true, but they had seen Him... (I Corinthians 15:17-19).

No time for legend to develop. And they did it in the very city where He had been crucified. Their testimony was that God had raised Him from the dead.

**4. The apostles were changed men.** At the death of Jesus they had proven themselves craven cowards and had fled. Peter even denied that he knew the Lord. But these men were changed into courageous confessors and bold witnesses. They now believed that Jesus had been raised from the dead and were willing to die for their convictions. It's not easy to explain away such a change.

**5. The resurrection of Christ became the heart and core of their preaching.** They freely admitted that if the resurrection was not true then everything else was worthless (I Corinthians 15:17-19).

**6. The failure of the Sanhedrin to silence the apostles.** The Jewish leaders could not disprove their message even though they had both the power and motivation to do so.

**7. The Lord's Day.** The church began to worship on Sunday even though the Sabbath (Saturday) had been kept for countless generations.

**8. Saul's conversion.** His ministry to the Gentiles can scarcely be explained apart from the resurrection of Jesus.

Considerations such as these cause me to have great confidence in the historicity of Jesus' resurrection.